PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER : DESODDHARAKA K. NAGESWARA RAO

ఆంధ్రపత్రిక — చందా రేట్లు

	విజయవాడ ద్వారా రు. పై.	హైద్రాబాద్ ద్వారా రు. పై.
ఒక నెలకు	15-40	—
మూడు నెలలకు	46-20	48-35
ఆరు నెలలకు	92-40	96-70
ఒక సంవత్సరానికి	184-80	193-40

ఆంధ్రసచిత్రవారపత్రిక — ప్రతి శుక్రవారం — కొత్త సంపత్తులతో వ్యంగ్య చిత్రాలతో తాజాసమాచారాలతో వెలువడుచున్నది. — తప్పక చదవండి

ANDHRA PATRIKA — Regd. No. B/HD 231—Licenced to Post Without Prepayment. — హైదరాబాదు — శనివారం — 20-3-1982 — సంపుటం : 65 — సంచిక : 343 — పుటలు : 8 — వెల : 50 పైసలు — ★ HYDERABAD EDITION

82-83లో కొత్తపన్నులు లేకుండా రు.29 కోట్లు లోటు

విద్యుత్‌కు 173 కోటు; ఇరిగేషన్‌కు 154 కోట్లు: బలహీనవర్గాలపట్ల ప్రత్యేక శ్రద్ధ

ప్రభాకరరావు వెల్లడి: ఓట్ ఆన్ అకౌంట్ ప్రతిపాదన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 19

1982-స్టెంబర్ వరకు వోట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌ను, రాష్ట్ర ఆర్థిక, ప్రణాళికాశాఖల మంత్రి శ్రీ కోన ప్రభాకర రావు శుక్రవారం ఉదయం శాసన సభలో ప్రవేశపెట్టారు.

1982-83సంవత్సరం రాష్ట్ర బడ్జెట్‌లో రూ 29.19 కోట్లు లోటు వుంటుందనీ, పన్నుల పెంచడం, ఖర్చులు తగ్గించడం ద్వారా లోటు భర్తీ చేయబడుతుందని ఆయన అన్నారు.

1982-83 బడ్జెట్ అంచనాల ప్రకారం రూ 110.63 లక్షలు, రెవిన్యూ మిగులు వుంటుందని. ఇది వర్తమాన సంవత్సరం కంటే రూ 29 39 కోటు ఎక్కువ అని శ్రీ ప్రభాకర రావు చెప్పారు.

1982-83 సంవత్సరం రాష్ట్ర ప్రణాళిక రు. 610 కోట్లలో. 25.33 శాతం సేద్యపు నీటికి. 28 45 శాతం విద్యుచ్ఛక్తి కేటాయింపబడుతుందని శ్రీ ప్రభాకర రావు వెల్లడించారు.

బలహీన వర్గాల సంక్షేమానికి అత్యధికంగా, రు 20.5 కోట్లు కేటాయింపబడిందని ఆయన అన్నారు. బలహీన వర్గాల సాంఘిక సంక్షేమం, నివేశన స్థలాల సంపిణీ, ఇళ్ల నిర్మాణానికి అప్పు పెట్టడం జరుగుతుందని ఆయన అన్నారు.

విద్యుదుత్పాదనంగా వచ్చే ఏడాది ఆదనంగా రు. 20కోటు కేటాయించారు. ఈ మొత్తం నాగార్జున సాగర్ పంపెడ్ స్కీంకు వినియోగిస్తారని ఆయన అన్నారు. ప్రణాళికా కేటాయింపులు గురించి ఆర్థిక మంత్రి క్లుప్తంగా ఇలా వివరించారు.

సేద్యపు నీరు

"82-83 ప్రణాళికలో సేద్యపు నీటి వసరులకు సుమారుగా 25 శాతం కేటాయించారు. మొత్తం రు. 154.5 కోట్లు ఇందుకు కేటాయించారు. నాగార్జున సాగర్ కింద 64.544 హెక్టార్లు, శ్రీరామ సాగర్ (పోచంపాడు) కింద 30 వేల హెక్టార్లకు అదనంగా నీటి వసతి కలుగుతుంది. శ్రీశైలం కుడి కాల్వ, ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు, ఏలేరు రిజర్వాయిర్లకు కేటాయింపులు చేయడం జరిగింది.

చిన్నతరహా నీటివనరుల రు, 7.4 కోట్లు కేటాయింపబడింది. ఎత్తిపోతి నీటి పథకాలు ఎక్కువగా చేపట్టాలని సంకల్పించబడింది.

విద్యుచ్ఛక్తి

"విద్యుచ్ఛక్తికి రు 173 53 కోట్లు కేటాయించబడింది. శ్రీశైలం జల విద్యుత్ ప్రాజెక్టుకు రూ. 26.34 కోట్లు కేటాయించబడింది. మరో 16 వందల గ్రామాలకు, 56వేల పంపుసెట్లకు వచ్చే ఏడాది విద్యుత్ సరఫరా జరుగుతుంది.

ఈ బలహీనవర్గాల గృహాలకు విద్యుత్ సరఫరాకు బృహత్ కార్యక్రమం చేపట్టడం జరిగిన్దది. దీని ప్రకారం రాష్ట్రంలో 1366కాలనీలలో 74,652 ఇళ్ళకు విద్యుత్ సరఫరా చేస్తారు. వచ్చేఏడాది రాష్ట్రంలో విద్యుదుత్పాదన 2913 మెగావాట్లకు పెరుగుతుంది.

"25 కి.మీ కంటే మించని దూరంలో వ్యవసాయ మార్కెట్ యార్డులు విరివిగా వుండాలని నిశ్చయించబడింది. ప్రస్తుతం 94 వేల టన్నుల వ్యవసాయోత్పత్తుల నిల్వకు వాటిలో వీలవుతుంది. త్వరలో మరో 66 వేల టన్నుల ఆహారోత్పత్తుల నిల్వ చేసే అవకాశం ఏర్పడుతుంది.

గ్రామీణాభివృద్ధికి వచ్చే ఏడాది రూ. 11.4 కోట్లు కేటాయించబడింది. గ్రామీణ ఉపాధికార్యక్రమాల అమలుకు రూ. 38 కోట్ల పెట్టుబడి అవసరం. ఉపాధి కల్పించని సందర్భాల్లో నిరుద్యోగ భృతి చెల్లించడానికి రూ. 110 లక్షలు కేటాయించబడింది.

(4 వ పేజీ చూడుడు

శాసన సభలో ఓట్ ఆన్ అకౌంట్ ప్రతిపాదిస్తున్న ఆర్థిక మంత్రి శ్రీ కోనప్రభాకరరావు.

ప్రతిపక్ష నాయకుల విమర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 19:

రాష్ట్ర బడ్జెట్ మేధావులుగా పైకి నున్నగా కన్పించినా. లోపల అంతా ఖుల్లే వుందని లోక్‌దళ్ నాయకుడు శ్రీ గొతు లచ్చన్న వ్యాఖ్యానించారు.

శ్రీశైలం ప్రాజెక్టు ఎడమకాలువ, విజయవాడ థర్మల్ స్టేషన్, పోచంపాడు ప్రాజెక్టులకు ఈ బడ్జెట్‌లో కేటాయింపులు లేవని మార్క్సిస్టు పార్టీ శాసనసభా నాయకుడు ఉపనాయకుడు శ్రీ ఎం. ఓంకార్ విమర్శించారు.

ఎన్నికలకు ముందు ఆకర్షణీయంగా కన్పించే, అనేక సంకుచిత వాగ్దానాలు ఈ బడ్జెట్ చేయడంవల్ల పన్నుల భారం పెరగగలదని, రు. 29 కోట్ల లోటు కొత్త పన్నులను మోపుతుందని జనతా పక్షం నాయకుడు శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి హెచ్చరించారు. రాష్ట్రంలో కరువు ప్రస్తావన బడ్జెట్‌లో లేదని అన్నారు.

బడ్జెట్ పారదర్శకమేనని, అది ఏస్వారంగా, స్ఫూర్తిహీనంగా వుందని భా. జ. పా. సభ్యుడు శ్రీ ఎస్. వెంకయ్య నాయుడు నిందించారు.

మూ సంస్కరణల ప్రస్తావనలేదని, ధరల పెరుగుదల విశ్వజనీనమని చెప్పి, ద్రవ్యోల్బణం లేని సోషలిస్టు ఆర్థిక విధానానికి సంబంధించిన అజ్ఞానాన్ని బడ్జెట్ వెలడి చేసుకున్నారని సి.పి.ఐ. పక్షం నాయకుడు శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు అన్నారు.

అస్సామ్‌లో రాష్ట్రపతి పాలన

(ప్రెస్)

న్యూఢిల్లీ, మార్చి 19

అస్సాంలో రాష్ట్రపతిపాలన విధింపబడింది.

రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డి ఇందుకు సంబంధించిన ప్రకటనపై ఈ రోజు ఉదయం సంతకం చేశారు.

కేంద్ర మంత్రిమండలి నిన్న సాయంత్రం సమావేశమై రాష్ట్రపతి పాలన విధించాలని సిఫార్సు చేసింది.

అస్సాంలో రాష్ట్రపతిపాలన విధించడం 4 ఏండ్లలో యిది మూడవసారి. అస్సాం అసెంబ్లీ రద్దు చేయబడింది. మూడూ కాంగ్రెస్ కాకపోతే వచ్చే మార్చిలో అసెంబ్లీ టరమ్ ముగియవలసింది.

రాష్ట్రపతి ప్రవ్యాపనాన్ని లోక్‌సభ ముందు వుంచినప్పుడు సి. పి. ఐ; సి. పి. ఎం; ఫార్వర్డ్‌బ్లాక్ సభ్యులు గంద్రగోళంగా తమ నిరసనను వెల్లడించారు.

రాజ్యసభముందు ఈ ప్రవ్యాపనాన్ని వుంచకముందే అధ్యక్ష కృపలాని వ్యక్తపట్ల గౌరవసూచకంగా సభ వాయిదా పడింది.

అస్సాం గవర్నరుకు సలహాదారుగా శ్రీ ఆర్. వి. సుబ్రహ్మణ్యం, శ్రీ శరణ్‌సింగ్, శ్రీ బి. నటరాజన్ నియమితులయ్యారు.

ప్రస్తుతం రాష్ట్రంలోని రాజకీయ పరిస్థితి దృష్ట్యా రాష్ట్రంలో స్థిరమైన ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే సావకాశములేదని గవర్నరు కేంద్రానికి పంపిన నివేదికలో తెలియజేశారు.

కౌన్సిల్‌లో ఉపాధ్యాయ ప్రతినిధుల ధరణా

హైద్రాబాదు, మార్చి 19 :

శాసనమండలిలో శుక్రవారం ఉపాధ్యాయ ప్రతినిధులు అధ్యక్షుని వేదిక దగ్గర ధరణా జరిపారు.

కొన్ని కేటగరీల టీచర్ల వేతనపు స్కేళ్లలోవున్న అసమానతలను కొన్ని అసంతృప్తులను పరిష్కరిస్తామని విద్యామంత్రి శ్రీ కేశవరావు హామీ యివ్వాలని వారు కోరారు.

మంత్రితో అయనగదిలో చర్చించవచ్చునని అధ్యక్షులు శ్రీ ముఖర్జీ సూచించినమీదట ఉపాధ్యాయ ప్రతినిధులు ధరణాను విరమించారు.

సావధాన తీర్మాన రూపేణా ఈ విషయం ప్రస్తావనకు వచ్చినప్పుడు వారి కోర్కెలను తాము పరిశీలిస్తున్నామని, వాస్తవాకారముతోవాటిని పరిష్కరించేందుకు ప్రయత్నిస్తామని, అయితే ఆందోళన, బహిష్కరణ బెదిరింపులకు లొంగదలచలేదని విద్యామంత్రి శ్రీ కేశవ రావు అన్నారు.

ప్రతిపక్షాల వాకౌట్

హైదరాబాదు, మార్చి 19

పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్తుల చట్ట సవరణబిల్లు నేడు శాసన మండలిలో ఆమోదం పొందింది. దీనికి ముందు ప్రతిపక్ష పార్టీల సభ్యులు బిల్లులకు నిరసనగా వాకవుట్ చేశారు.

అసెంబ్లీలోనూ, జిల్లా పరిషత్తులోనూ కూడా ఎదురులేనటువంటి మెజారిటీతో ఈ రెండింటిలో ఏదో ఒకదానిని ఎంపిక చేసుకోవలసిన ఇచ్చే గడువును ఒక ఏడాదికి పొడిగించాలన్న ఈ బిల్లు అమలులోకి, అర్హతాతము, రాజ్యాంగవిరుద్ధము, నడవ్యత లేకపోవు ప్రతిపక్ష సభ్యులు తీవ్రంగా ఏమర్శించారు.

ప్రతిపక్ష సభ్యులు ప్రవేశపెట్టిన బిల్లులు సంబంధించి క్లాజ్ రెండులో ఒక టి. పి. జి. నా అ గి లో రెండు సవరణలు జరిగాయి. ఆ తరువాత ఏగి బిల్లుపైన ఆమోదం పొందింది.

పంచాయతీరాజ్ సవరణ బిల్లు రాజ్యాంగ విరుద్ధం. దీని వల్ల వ్యక్తిగతంగా కాదని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖామంత్రి శ్రీ రాంచంద్రారెడ్డి అన్నారు.

కాలేజి విద్యార్థులచే తరగతుల బహిష్కరణ

హైదరాబాదు, మార్చి 19:

బేగంపేట్‌లోని న్యూగవర్నమెంట్ కాలేజీ కిచెందిన విద్యార్థులు నేడు తరగతులను బహిష్కరించారు.

ఏ. బి. ఎస్. యు కు చెందిన కొందరు గూండాలు విద్యార్థి పరిషత్ విద్యార్థులు శ్రీ సురేందర్, సంజీవ రెడ్డిలపై దౌర్జన్యం జరిపిన కారణంగా తరగతులను విద్యార్థులు బహిష్కరించారని విద్యార్థి పరిషత్ విడుదలచేసిన ఒక ప్రకటనలో తెలిపారు. దాడి చేసిన ఈ సంఘ విద్రోహకర శక్తులపై తక్షణమే చర్యతీసుకోవాలని ఎ.బి.వి.పి. ప్రభుత్వాన్ని కోరింది. (హి. స.)

కలైడోస్కోప్

సిమెంటు సంగతి లేని మంత్రి పదవి ఇవ్వండి — ఆరోపణ లేకుండా పోయిగా వుంటాను!

రాజ్యసభకు 13 మంది నామినేషన్లు దాఖలు

(ఆంధ్రప్రదేశ్ శాసన సభ సమీప [illegible]

న్యూఢిల్లీ, మార్చి 19:

రాజ్యసభ ప్రైవేటుకు ఎన్నికలకు బరిస్పర్థిస్తుంది నామినేషన్లు చేసిన ముగ్గురు ఇం. కాం. అభ్యర్థులు పోటీ లేకుండా ఎన్నికవుతారని తేలిపోయింది. ఇందుకు కారణము వారిపై పోటీగా ఎవరూ నామినేషన్లు వేయకపోవడమే.

పోటీలేకుండా ఎన్నికయ్యే ముగ్గురు వీరు: ప్రస్తుత సభ్యులు శ్రీ సంతోష్ కుమార్ సాహూ, శ్రీ జనార్దన్ దాదు, శ్రీ గలూబండ్ బ్రూయా.

మధ్యప్రదేశ్‌లో 6 సీట్లకు 12 మంది, రాజస్థాన్‌లో 3 సీట్లకు 17 మంది, యు. పి.లో 11 సీట్లకు 16 మంది, బిహార్‌లో 3 సీట్లకు 5 మంది, హర్యానాలో ఒకే సీటుకు ఇద్దరు నామినేషన్లు వేశారు.

నామినేషన్లను ఆమోదించే రోజు నేటి. ఉపసంహరణలకు ఆఖరు రోజు సోమవారం. పోలింగ్ ఈ నెల 29 న జరుగుతుంది.

సిమెంట్ కుంభకోణం పై శాసనసభ స్పీకరు, ప్రతిపక్ష నాయకులు చూడవచ్చు: ముఖ్యమంత్రి ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 19

సిమెంటు కుంభకోణానికి సంబంధించిన అన్ని ఫైళ్ళను శాసనసభ స్పీకరుకు, ప్రతిపక్ష నాయకులకు, అధికార పక్ష చీఫ్ విప్‌కు చూపించడానికి ముఖ్యమంత్రి శ్రీ భవనం వెంకట్రాం శుక్రవారం శాసనసభలో అంగీకరించారు.

ప్రభుత్వానికి ఏ విషయం దాచిపెట్టాలని లేదని, అన్ని విషయాలూ ప్రజా పరిశీలనకు నివేదించడానికి తాము సిద్ధమేనని సిమెంటు కుంభకోణంపై సభలో రెండు గంటల చర్చ తర్వాత ముఖ్యమంత్రి చెప్పారు.

కేవలం ప్రతిపక్షాల సభ్యులకే కాదని, తమ పార్టీ సభ్యులకు కూడా ఈ కుంభకోణం వార్తల వాస్తవాలు తెలుసుకోవాలనే ఆదుర పున్నదని ఆయన చెప్పారు. కుంభకోణంలో పరిశ్రమల మంత్రి శ్రీ బాగారెడ్డికి, ఇతర అధికారులకు ఏ మేరకు సంబంధం వుందో నిర్వివాదంగా నిర్ధారణ కావాలని, నేరం రుజువైతే తప్పని సరిగా చర్య తీసుకుంటామని శ్రీ వెంకట్రాం చెప్పారు. వాస్తవాలు దాచిపెట్టే అవసరం మాకు లేదు. లేదు. లేదు అని అన్నారు.

శ్రీ బాగారెడ్డిపై ఆరోపణలు వచ్చిన తర్వాత తనపైపు వివరణ ఇవ్వడానికి పత్రికా గోష్ఠి ఏర్పాటు చేయాలని శ్రీ రెడ్డికి సూచించానని, ఆ గోష్ఠిలో ఇంకా కొన్ని వివరాలు తెలిపితే సందేహాలకు తావుండేదికాదని ఆయన అభిప్రాయ పడ్డారు.

ఎవరికీ రాజీనామా చేస్తానని శ్రీ రెడ్డి తనతో అప్పుడు చెబితే తానే వారించానని, ఏదో నిర్ధారణ అయితేనే అలా చేయాలని సూచించానని శ్రీ వెంకటరాం తెలిపారు. నేడు తొలివారో అత్యంతంగా నిర్ధారణ చేయాలనికి అవినీతి నిరోధకశాఖ చేత మరోసారి దర్యాప్తు జరిపిస్తున్నానని అన్నారు. ఏదో ఒకటి త్వరితంగా తేలాలని, తమకు కూడా ఆందోళనగా వుందని చెప్పారు.

ఫైళ్ళను స్పీకర్‌కు, ప్రతిపక్ష నాయకులకు చూపించడానికి ముఖ్యమంత్రి సంసిద్ధత ప్రకటించిన తర్వాత కూడా ప్రతిపక్ష సభ్యులు సందేహాలు వ్యక్తం చేశారు. శాసనసభా సంప్రదాయే దర్యాప్తు మంత్రి శ్రీ బాగారెడ్డి, ముఖ్యమంత్రి అంగీకరించారని, ఫైళ్లుచూపిందానికి సిద్ధంగా వున్నారని. ఏ ప్రభుత్వమైనా ఇంతకు మించి ఏమీ చేయలేదని మార్క్సిస్టు నాయకుడు శ్రీ పి. సుందరయ్య గారు అనడంతో. ఫైళ్లు చూసే ప్రతిపాదనకు ప్రతిపక్ష సభ్యులు అంగీకరించారు.

సిమెంటు కుంభకోణంపై ప్రతిపక్ష సభ్యులు ప్రవేశపెట్టిన సావధాన తీర్మానంపై సుదీర్ఘ చర్చకు పరిశ్రమలమంత్రి శ్రీ బాగారెడ్డి అంతకుముందు సమాధానం చెబుతూ ఫైళ్ళు స్పీకర్‌కు ఇస్తా

(రిపోర్టు చూడుడు)

రాజ్యసభకు పోటీ లేకుండా ముగ్గురు ఇం.కాం. అభ్యర్థులు ఎన్నిక

న్యూఢిల్లీ, మార్చి 19:

రాజ్యసభ ప్రైవేటుకు ఎన్నికలకు బరిస్పర్థిస్తుంది నామినేషన్లు చేసిన ముగ్గురు ఇం. కాం. అభ్యర్థులు పోటీ లేకుండా ఎన్నికవుతారని తేలిపోయింది. ఇందుకు కారణము వారిపై పోటీగా ఎవరూ నామినేషన్లు వేయకపోవడమే.

పోటీలేకుండా ఎన్నికయ్యే ముగ్గురు వీరు: ప్రస్తుత సభ్యులు శ్రీ సంతోష్ కుమార్ సాహూ, శ్రీ జనార్దన్ దాదు, శ్రీ గలూబండ్ బ్రూయా.

మధ్యప్రదేశ్‌లో 6 సీట్లకు 12 మంది, రాజస్థాన్‌లో 3 సీట్లకు 17 మంది, యు. పి.లో 11 సీట్లకు 16 మంది, బిహార్‌లో 3 సీట్లకు 5 మంది, హర్యానాలో ఒకే సీటుకు ఇద్దరు నామినేషన్లు వేశారు.

నామినేషన్లను ఆమోదించే రోజు నేటి. ఉపసంహరణలకు ఆఖరు రోజు సోమవారం. పోలింగ్ ఈ నెల 29 న జరుగుతుంది.

నామినేషన్లు దాఖలు చేసిన వారిలో శ్రీ పి. రాజు [illegible] సభ్యుడేగాక, [illegible] (ఐ) కిసాన్ పార్టీ, ప్రస్తుత [illegible] ప్రధాన కార్యదర్శిగా [illegible] కాంగ్రెస్ (ఐ) పార్టీ డిమ్మీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారని అనుకుంటున్నారు.

మరో ఇండిపెండెంట్ అభ్యర్థి శ్రీ ఎస్. జార్జిఫెర్నాండీస్, ఇంటరా కాంగ్రెస్‌లో సీనియర్ శాసన సభ్యులు శ్రీ నిమ్మలరాయులు దాఖలు చేశారు.

భారత్—రష్యాల మధ్య సహకారం మరింత పటిష్ఠం

న్యూఢిల్లీ, మార్చి 19:

రక్షణ, అంతరిక్ష రంగాలలో భారత్, రష్యా మధ్య సహకారం మరింత పటిష్ఠం అవుతుంది.

రష్యా రక్షణ మంత్రి శ్రీ ఉస్తినోవ్ గారి నాయకత్వంలో సంప్రతింపులు [illegible] ఏర్పడినవి [illegible] సంతృప్తికరంగా తెలిపింది.

[illegible] మంత్రి శ్రీ [illegible] 3వ్యక్తి [illegible] సమావేశాలు జరిగాయి.

★ కాపురం నిలబెట్టిన జడ్జీ

లఖీంపూర్, మార్చి 19.

హైకోర్టు న్యాయమూర్తి ఒకరు తన ప. వి. యిం. అదనపు సెషన్సు భార్యను కలసి కడ సమాలాపం చేసి కేస్సు తగ్గించారు. ఆ అధికారి శ్రీ లక్ష్మీ నారాయణ పనిచేస్తున్నారు. భార్య శ్రీమతి రీటాపర్వ విద్యావంతురాలు. శ్రీమతి గౌరవ నీతురాలు. కుటుంబ కలహాలు చెందినది. ఆమెను అనే ఇష్టపడి వ్యతిరేకంగా [illegible] లఖీంపూర్ [illegible] నారాయణ పనిచేసే కోర్టు దాఖలు చేశారు. ఉభయులు గతస్థ కుటుంబాలకు చెందినవారు గనుక, తమ గౌరవాన్ని అక్కడ పాడవలదని వింటామని పిలిచారు న్యాయమూర్తి. దంపతులిద్దరు కలవడానికి తాత్కాలికంగా కక్షి చేశారు. చివరకు శ్రీలక్ష్మీ నారాయణ తన భార్యను తీసుకు వెళ్లడానికి బస్సుకున్నారు. దబ్బారు లేదా ఫీ, వస్తువులు భార్యను వెంట తీసుకువస్తానని పట్టుపట్టి నిన్నారు. ఆయన స్వయంగా దబ్బారు.

ఈ వస్తువులన్నీ కోర్టు ఫీస్ కరణముద్ర వేసింది. రీటాపర్వ భర్తతో కలసి వెళ్లడానికి సమ్మతించింది. న్యాయమూర్తి వారిని అభినందించి ఆశీర్వదించి పంపి వేశారు.

★ ఖురాన్‌ని కించపరిస్తే యావజ్జీవశిక్ష

ఖురాన్‌ను ఎవరైనా అవమానపరిచారో యావజ్జీవ కారాగారశిక్ష విధిస్తూ పార్లమెంటు అంబుమోదం పాకిస్తాన్ అధ్యక్షుడు జియావుల్‌హక్. ఇంతకీ ఆయన కించపరిచే ఎంధుకు వచ్చిందంటే. ఆ పనికో మిస్టి కథవుంది. పాకిస్తాన్ వారంలో ఖురాన్ గ్రంథాన్ని పుస్తకాలను శ్రద్ధాసక్తులనే కొన్ని వోర్డర్ యాక్షన్ చేస్తున్నవి ఇద్దరు యువకులపై అధికారులకు అనుమానం వచ్చి పట్టుకున్నారు. తీరా చూస్తే కురాన్ అట్టపెట్టాలు పురాని లోపల పుస్తకాన్నంతా తొలిచేశారు. అందులో బాంబులు పెట్టి ఎవాత తెలిచినవాడు ముఖం పేలిపోయే నడుపాయం ఏర్పాటు చేశారు.

దీనిని పారతాన పున్న ఆఫ్ఘనిస్తాన్ నుంచి దొంగతనంగా తెచ్చారని, పాకిస్తాన్ ప్రముఖుడొకాయనని హత్య ఎగార్చడానికి దీనిని ఉపయోగించ దలిచారని అధికారులు చెప్పారు.

ఈ సంఘటన తరువాత ఖురాన్‌ని గాని, ఖురాన్‌లోని కొంతభాగాన్నిగాని అపవిత్రం చేసినా, అన్యాయపుపనులకు పాల్పడినా యావజ్జీవ శిక్షవిధించాలని దేశాధ్యక్షుడు ఉత్తర్వు జారీ చేశారు.

★ రైల్వేబోర్డు "తెల్ల ఏనుగు"

న్యూఢిల్లీ, మార్చి 19.

రైల్వేబోర్డు భారత రైల్వేలకు శ్వేతగజం గా శ్రీ జి. వి. జైన్ (కాం—ఐ) పర్కొన్నారు. పార్లమెంటు ప్రశ్నోత్తర సమయంలో అనుప్రశ్నకు సమాధానం శ్రీ జైన్ ఇంతకూ ఈ తెల్ల ఏనుగు మంత్రి అధీనంలో వున్నదా, లేక రైల్వేశాఖ అధీనంలో వున్నదా? అన్న అడిగారు. వ్యాగన్ కేటాయింపులో రైల్వే బోర్డు స్వతంత్రంగానే వ్యవహరిస్తూ వుట్టుట్టు, ఎవరికీ జవాబుదారీ కాదని అనుకు తోస్తున్నవి అన్నారు.

రైల్వేల ఉపమంత్రి శ్రీ మల్లు కార్జున్ ఈ ఆరోపణను త్రోసి పుచ్చారు. కేటాయింపు ఒకపద్ధతి ప్రకారమే జరుగుతోందన్నారు.

★ యజమాని కోసం ప్రాణాలను వదిలిన శునకం

ఒక కుక్క పాము బారినుండి తన యజమానికుటుంబాన్ని రక్షించడానికి గాను దానితో పోరాడి పామును చంపి తాను అలసిపోయిన ఉదంతం వెలుగులోకి వచ్చింది.

బిహార్యాలకు 15 కిలోమీటర్ల దూరంలోని హాపిపూర్ గ్రామంలో శ్రీ హనుమాన్ ప్రసాద్ రావు ఇంటిలో పెంచుతున్న కుక్క తమ ఆవరణలోకి వచ్చిన భయంకరమైన విషనాగుతో పోరాడి పోరాడి నాగును చంపి చివరకు తాను కూడా చనిపోయింది.

(హి. స.)

ఆచార్య కృపలానీ అస్తమయం

అహమదాబాదు, మార్చి 19

స్వాతంత్ర్య సమర యోధులు, గాంధేయవాది ఆచార్య శ్రీ జె. బి. కృపలానీ ఇక్కడ ఇవాళ మధ్యాహ్నం 2.05 నిముషాలకు సివిల్ ఆసుపత్రిలో చనిపోయారు.

ఆచార్య కృపలానీ గుండెపోటువచ్చి చనిపోయారు. వీరి వయస్సు 94 సంవత్సరాలు. రేపు ఉదయం 10 గంటలకు దహనక్రియలు జరిగేవరకు ఆయన పార్థివదేహాన్ని ప్రజలు దర్శనం చేసుకునేందుకు వీలుగా గాంధీ ఆశ్రమంలో వుంచారు.

అంత్యక్రియలు జరిపేందుకు రావలసిందిగా ఆచార్య కృపలానీ పేనల్లుళ్ళు రీనా, గిరిధారీలకు టెలిగ్రాములు పంపారు.

ఆచార్య కృపలానీ పరలోకప్రాప్తి తెలియగానే దేశప్రజలు దుఃఖమగ్నులయ్యారు. ఆయన కెరిగినవారు సంతాప సందేశాలు పంపారు. రాష్ట్రపతి తరపున గుజరాత్ గవర్నరు ఎ.డి.సి. కృపలానీ ఆతికకాయంపై పూలమాల వుంచారు.

శ్రీ కృపలానీ చాలా సంవత్సరాల పాటు కాంగ్రెస్ కార్యదర్శిగా పని చేసారు. ఆ తర్వాత ఆయన కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఎన్నికయ్యారు. శ్రీ నెహ్రూతో విభేదాలు కారణంగా ఆయన కాంగ్రెస్ నుంచి విడిపోయి, కిసాన్ మజ్దూర్ ప్రజా పార్టీని స్థాపించారు. తర్వాత ఆయన రాజకీయాలకు దూరమయ్యారు. అయితే జనతాపార్టీ ఆవిర్భవించినపుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌తోపాటు ఆ పార్టీకి ప్రజాబలం చేకూర్చడంలో ఆయన ప్రధానపాత్ర వహించారు.

శ్రీ కృపలానీ మంచి పార్లమెంటేరియన్‌గా ప్రసిద్ధికెక్కారు. ఈయన ఎంతో హాస్యంగాను, గంభీరంగాను, నిర్మొహమాటంగాను, మాట్లాడేవారు.

ఈయన మరణంతో గాంధీజీతో సన్నిహిత సంబంధంకల తరం అంతరించిందని చెప్పవచ్చు.

ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డు కార్యాలయం,

చీఫ్ ఇంజనీర్], 'గృహకల్ప', ఎం.జె. రోడ్, హైదరాబాద్-500001, ఏ. పి.

టెండరు నోటీసు నం. 9 CE 81—82 తేది: 14—3—1982

టెండరు నోటీసు

కాంట్రాక్టు స్వభావం: లంప్‌సమ్

ఈ క్రింది పనులు చేయుటకై కాలం 7 నందు చూపిన యీటెండరుకు సంబంధించిన టెండర్ పాపులేషన్ ఇంజనీర్చబడి పిలు పేన టెండరు నోటీసు 22—4—82 నాడు సా. 3 గం. వరకు అందుకోబడి, సదరు టెండర్లు సా. 3—30 గం.లకు హాజరైన టెండరు దారుల సమక్షంలో తెరువబడును.

క్రమ సంఖ్య	పని పేరు	దరావత్తు సొమ్ము రూ. లలో (సుమారు 1½%)	టెండరు డాక్యుమెంట్ల ఖరీదు (తిరిగి ఇవ్వబడదు)	పని పూర్తికి గడువు	అర్హతైన కనీస తరగతి కాంట్రాక్టర్లు	టెండర్లు అందుకొనుటకు ఇంజనీరు సంబంధించిన R.H.E.
1	2	3	4	5	6	7
1.	ప్రకాశం జిల్లా, ఒంగోలు వద్ద గ్రూపు—1, టకి—I క్రింద 112 MIG ప్లాటులు (రెండు అంతస్తులు) నిర్మాణం.	41,000	210	12 నెలలు	1 తరగతి	డివిజన్ పాపులేషన్ ఇంజనీరు, నెల్లూరు, రాజేంద్రనగర్, ఆఫీసు పోస్ 5007
2.	ప్రకాశం జిల్లా, ఒంగోలు వద్ద గ్రూపు—నెం II, టకి—I, 48 MIG మరియు 144 LIG ప్లాటులు (రెండంతస్తులు) నిర్మాణం.	40,300	210	డిటో	—డిటో—	—డిటో—
3.	ప్రకాశం జిల్లా, ఒంగోలు వద్ద గ్రూపు —III, టకి—I క్రింద 56 MIG మరియు 88 LIG ప్లాటులు (రెండంతస్తులు) నిర్మాణం.	34,400	210	డిటో	—డిటో—	—డిటో—
4.	ప్రకాశం జిల్లా, ఒంగోలు వద్ద గ్రూపు నెం—IV, టకి—I క్రింద 216 LIG ప్లాటులు (రెండంతస్తులు) నిర్మాణం.	34,100	210	డిటో	—డిటో—	—డిటో—
5.	బిట్—1 గ్రామం, నెల్లూరు పట్టణం వద్ద టకి—I క్రింద 67 MIG 163 LIG —V గృహముల నిర్మాణం.	39,700	210	డిటో	—డిటో—	—డిటో—
6.	బిట్—1 గ్రామం, నెల్లూరు టవున్ వద్ద గ్రూపు నెం.—II క్రింద 73 MIG, 117 LIG—I 19 LIG—II గృహముల నిర్మాణం.	38,100	210	డిటో	—డిటో—	—డిటో—
7.	బిట్—1 గ్రామం నెల్లూరు టవున్ వద్ద గ్రూపు —III క్రింద 86 MIG, 143 LIG—I గృహముల నిర్మాణం.	42,800	210	డిటో	—డిటో—	—డిటో—
8.	బిట్—1, గ్రామం నెల్లూరు టవున్ వద్ద గ్రూపు—IV క్రింద 64 MIG, 196 LIG—I&21 LIG—II గృహముల నిర్మాణం.	44,900	210	డిటో	—డిటో—	—డిటో—
9.	బిట్—1 గ్రామం నెల్లూరు టవున్ వద్ద గ్రూపు—V క్రింద 69 MIG మరియు 192 LIG—I గృహముల నిర్మాణం.	43,900	210	డిటో	—డిటో—	—డిటో—
10.	నెల్లూరు టవున్ వద్ద గల బిట్—1 గ్రామంలో గ్రూపు—VI క్రింద 87 LIG—I మరియు 210 LIG—II గృహముల నిర్మాణం.	36,700	210	డిటో	—డిటో—	—డిటో—
11.	మెదక్ జిల్లా, జహీరాబాద్ వద్ద గ్రూపు—I క్రింద 58 MIG గృహముల నిర్మాణం (4 వ పిలుపు)	16,500	167.20	డిటో	II వ తరగతి	రీజినల్ హౌసింగ్ ఇంజనీరు ఏ. పి. హౌసింగ్ బోర్డు 10—1—191/1 కంట్రోలర్, నిజాం షాహి రోడ్.
12.	మెదక్ జిల్లా, జహీరాబాద్ వద్ద గ్రూపు—II క్రింద 57 MIG గృహముల నిర్మాణం (4 వ పిలుపు)	16,200	167.20	డిటో	—డిటో—	—డిటో—
13.	మెదక్ జిల్లా, జహీరాబాద్ వద్ద గ్రూపు—III క్రింద 113 LIG—I గృహముల నిర్మాణం. (4 వ పిలుపు)	14,800	167.20	డిటో	—డిటో—	—డిటో—
14.	మెదక్ జిల్లా, జహీరాబాద్ వద్ద గ్రూపు—IV క్రింద 144 LIG—I గృహముల నిర్మాణం (4 వ పిలుపు)	18,800	167.20	డిటో	—డిటో—	—డిటో—
15.	మెదక్ జిల్లా జహీరాబాద్ వద్ద గ్రూపు—V క్రింద 68 LIG—II గృహముల నిర్మాణం (4 వ పిలుపు)	7,450	167.20	డిటో	—డిటో—	—డిటో—
16.	మెహబూబ్ నగర్ జిల్లా, నాగర్ కర్నూలు వద్ద గ్రూపు—I క్రింద 32 MIG గృహముల నిర్మాణం	12,600	167.20	డిటో	—డిటో—	రీజినల్ హౌసింగ్ ఇంజనీర్, ఏ.పి. హౌసింగ్ బోర్డు 7—8—54, వేంకటేశ్వర కాలనీ మెహబూబ్‌నగర్ జిల్లా.
17.	మెహబూబ్‌నగర్ జిల్లా, నాగర్ కర్నూలు వద్ద గ్రూపు—II క్రింద 39 LIG—I, 34 LIG—II గృహముల నిర్మాణం (2 వ పిలుపు)	10,900	167.20	డిటో	—డిటో—	—డిటో—
18.	మెహబూబ్ నగర్ జిల్లా, నాగర్ కర్నూలు వద్ద గ్రూపు—III క్రింద 70 LIG—I గృహముల నిర్మాణం. (2 వ పిలుపు)	10,600	167.20	డిటో	—డిటో—	—డిటో—
19.	మెహబూబ్ నగర్ జిల్లా, నాగర్ కర్నూలు వద్ద గ్రూపు—IV క్రింద 70 LIG—I గృహముల నిర్మాణం (2 వ పిలుపు)	10,600	167.20	డిటో	—డిటో—	—డిటో—
20.	మెహబూబ్ నగర్ జిల్లా, నాగర్ కర్నూలు వద్ద గ్రూపు—V క్రింద 70 LIG—I గృహముల నిర్మాణం (2 వ పిలుపు)	10,600	167.20	డిటో	—డిటో—	—డిటో—
21.	సెప్టిక్ సైడ్‌వాల్కింగ్ పథకం క్రింద బి గోలింగంపల్లి 2 వ దశవద్ద 48 HIG—I ప్లాటులు (4 అంతస్తుల భవనాలు గల 3 బ్లాకులు) నిర్మాణం (తిరిగి పిలుపు)	33,000	210	15 నెలలు	తరగతి—I	రీజినల్ హౌసింగ్ ఇంజనీరు, బి గోలింగంపల్లి, డివిజన్ బి గోలింగంపల్లి, హైదరాబాద్.

1. టెండరు డాక్యుమెంటు కై దరఖాస్తులతో పాటుగా టెండరు డాక్యుమెంటు ఖరీదు క్రింద లు మరియు సంబంధించిన రీజినల్ హౌసింగ్ ఇంజనీర్ పేర్న అవసరమైన డిమాండు డ్రాఫ్టు జత పర్చి కాలం నం 7 నందు చూపిన రీజినల్ హౌసింగ్ ఇంజనీరు చిరునామాకు 13—4—1982 నాడు లేదా అంతకుముందుగా అందజేయబడునటు పంపవలెను. అర్హులైన దరఖాస్తుదారులకు 15—4—1982 నుండి 17—4—82 వరకు టెండరు షెడ్యూలు లభించును.

2. టెండరు షెడ్యూలు ఇందుకు సంబంధించిన రీజినల్ హౌసింగ్ ఇంజనీర్ కార్యాలయమునందు 15—4—1982 నుండి 17.4.1982 వరకు (రెండు రోజులు మాత్రమే) పని దినాలలో చెల్లించి పొందవలెను. టెండరు షెడ్యూళ్ళు పోస్టు ద్వారా పంపబడవు. వాటిని ఇందుకు సంబంధించిన ఇంజనీరు కార్యాలయమునుండి స్వయంగాగాని లేదా అధికార ప్రతినిధి ద్వారా గాని పొందవచ్చును. ఇతర సమాచారమంతా కాలం నం 7 నందు చూపిన విధముగా ఇందుకు సంబంధించిన రీజినల్ హౌసింగ్ ఇంజనీరు కార్యాలయము నందు ఏ పని రోజునైనా ఆఫీసు వేళలలో పొందవచ్చును.

3. ధరావత్తు సొమ్ము 1½ శాతం వంతున ఇందుకు సంబంధించిన రీజినల్ హౌసింగ్ ఇంజనీర్, ఏ. పి. హౌసింగ్ బోర్డు పేర్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ నందు లేదా వాటి బ్రాంచీలలోగాని లేదా ఏదేని ఇతర షెడ్యూల్డ్ బ్యాంకులలోగాని డిమాండు డ్రాఫ్టు రూపంలో పొంది టెండరుతోపాటు పంపవలయును. విజయం పొందిన టెండరుదారుడు మిగిలిన 1% ధరావత్తు సొమ్మునకు అగ్రిమెంటు బాండు ఇచ్చి సమయానికు మునుపు డిమాండు డ్రాఫ్టును ఇవ్వవలయును. కేవలం పని ప్రారంభించుటకు ముందు బ్యాంకు గ్యారంటీ ఇవ్వవలయును.

4. టెండరు డాక్యుమెంట్లతో పాటు ఈ క్రింది వాటిని జత చేసి పంపవలయును.
(1) ఎ. పి. హౌసింగ్ బోర్డునందు తగిన తరగతిలో రిజిస్ట్రేషన్ అయినట్లు తెలియు లేఖ: సర్టిఫికేట్.
(2) గత 3 యేండ్ల కాలంలో నిర్వహించిన పనుల జాబితా మరియు: సదరు పనులను సంతృప్తికరంగా పూర్తి చేసినట్లు ఆ పనికి సంబంధించిన ఇంజనీరు ఇచ్చిన సర్టిఫికేట్ చేయబడిన నిదర్శనము.
(3) టెండరుదారునిచే పనిలో పెట్టుబడి పెట్టబడిన మరియు ఇతర ఎక్విప్‌మెంట్ జాబితా.
(4) టెండరుదారుని క్రింద పని చేయుచున్న సాంకేతిక సిబ్బంది జాబితా.
(5) తగిన ఇన్‌కంటాక్సు అధికారి నుండి పొందిన ఇన్‌కంటాక్స్ క్లియరెన్స్ సర్టిఫికేట్.

గమనిక:— దరఖాస్తులో పాటు పై వాటిని జత పర్చక పంపినవి మరియు పై తెలియజేసిన పనిని నిర్వహించుటకు గల సామర్థ్యమును తెల్పు నిదర్శనమును దరఖాస్తుదారుడు పంపనియెడల టెండరు డాక్యుమెంట్లు సరళపరిచేయబడవు.

5. ఏ టెండరు దరఖాస్తులనైనా లేదా అన్ని టెండర్లను ఏ కారణం తెలియజేయకనే రద్దుపరచుటకు ఈ బోర్డు కార్యనిర్వాహక అధికారి గలరు.

(సం) ఆర్. ఎస్. శ్రీరామమూర్తి
చీఫ్ ఇంజనీర్
ఏ. పి. హౌసింగ్ బోర్డు, హైదరాబాద్

DIPR No. 151/C3/Advt.II/82

కోర్టు నోటీసు

హైకోర్టు ఆఫ్ జుడికేచర్ ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్‌లో

A.S. No. 396 of 1980

Between

సిండికేట్ బ్యాంకు కౌలాలం — వాది,

మరియు

బి. లింగారెడ్డి మరియు 5 యితరులు — ప్రతివాదులు

శ్రీమతి వీరమ్మ d/o ఎం. బస్వన్న, కావూరం, ఆదోని తాలూకా, కర్నూలు జిల్లా వారికి,

O.S. No. 11 of 1978, పై కోర్టు, అడ్వినకు సంబంధించి పైన చెప్పిన అప్పీలు పైల్ చేయబడినదనియు మరియు ఇందులో 5 వ ప్రతివాదులైన మీరు, మీకు నోటీసు ఇవ్వబడకు వీలు లేకుండా ఎప్పించుకొంటున్నారని ఈనోటీసు ద్వారా తెలియజేయబడింది. ఈ నోటీసు తేదీ నుండి 21 రోజులలోగా స్వయంగాగాని, లేదా అడ్వకేటు ద్వారాగాని హాజరుకానిచో మీ పక్షంలో విచారణ విచారించి తీర్పునివ్వబడును.

కోర్టువారి ఉత్తర్వులతో
బి. కె. శేషు,
కౌన్సిల్ ఫర్ అప్పెలెంట్.
41, లా చాంబర్,
హైకోర్టు బిల్డింగ్స్, హైదరాబాద్.

మిలిటరీ ఇంజనీర్ సర్వీసెస్

ఈ క్రింద తెలియజర్చిన పనులను చేయుటకు అనుమతి పొందిన కంట్రాక్టర్లనుండి తేది 24—3—82 నాటికి టెండర్లు జారీ చేయుటకై గారిసన్ ఇంజనీర్ (నేవల్ బేస్) నావల్ బేస్, గాంధీగ్రాం పోస్ట్, విశాఖపట్నం—5 వే దరఖాస్తులు కోరబడుచున్నవి. విశాఖపట్నం వద్ద గల (1) ఐ. ఎన్. ఎస్. శాతవాహన మరియు ఇ. యస్. సి. సైలర్స్ ఇన్‌స్టిట్యూట్ విరియూవద్ద విరియూ డ్రైనేజీలను ఏర్పాటు చేయుట. అంచనా విలువ రూ. 4.70 లక్షలు. ధరావత్తు సొమ్ము రూ. 9,400, (2) వైజాగ్‌లోని ఐ. డబ్ల్యు. ఎస్. వద్ద గల 32 నుండి 35 వరకుగల భవనముల యొక్క వాటర్ ప్రూఫింగ్ ట్రీట్‌మెంటునకు ప్రత్యేక మరామత్తులు చేయుట. అంచనా విలువ రూ. 4 లక్షలు. ధరావత్తు సొమ్ము రూ. 8,000. వివరాలకు తేది 10.3.82 నాటి ఇండియన్ ట్రేడ్ జర్నల్‌ను చూడండి.

davp 683 (1529)/81

డిప్యూటీ సాల్ట్ కమీషనరు వారి కార్యాలయం, మద్రాసు-6.

టెండరు నోటీసు

ఈ క్రింద తెలియజర్చిన 6 పనులకు కోరకు కవర్లపైన సరియైన విధంగా వ్రాసి పంపబడిన వీలు వేసిన టెండర్లను డిప్యూటీ సాల్ట్ కమీషనర్, శాస్త్రి భవన్, మద్రాసు—600 006 వారిచే తేది 29.3.82 మధ్యాహ్నం 3 గం. వరకు అందుకోబడి అదే రోజున సా. 3—30 గంటలకు తెరువబడును. అంచనా ఖరీదు మరియూ ధరావత్తు సొమ్ము ప్రతి పనికి విడి విడిగా ఈ క్రింద తెలియజర్చిన యీ రీతిలో నైన జత పర్చి పంపవలయును. (1) డిప్యూటీ సాల్ట్ కమీషనర్, మద్రాసు—6 వారి పేర్న ఒక డిమాండు డ్రాఫ్టు (ఏదేని జాతీయం చేయబడిన బ్యాంకు నుండి) (బి) పై అధికారి పేర్న బ్యాంక్ కరెంటు డిపాజిట్. టెండరు ఫారములు, కావలసిన షెడ్యూలను 1. సూపరింటెండెంట్ ఆఫ్ సాల్ట్, నపాడా సర్కిల్ 2. సాల్ట్ ఫ్యాక్టరీ ఆఫీసర్, మూలాపేట నొండా ఫ్యాక్టరీ వారుండు తేది 27.3.1982 వరకు పొందవచ్చును.

davp 563 (330) 81

తాలూకా కార్యాలయాలు, సిబ్బంది గృహాల నిర్మాణానికి రు. 2.5 కోట్లు కేటాయింపు

విశాఖపట్నం, మార్చి 19. రాష్ట్రంలో పనిచేయు గృహాల నిర్మాణానికి ఎడవ ఆర్థిక సంవత్సరంలో తాలూకా కార్యాలయ భవనాలు, సిబ్బంది కమ్యునిటీ 2 కోట్ల 50 లక్షల రూపాయలు కేటాయించిందని రెవిన్యూశాఖ మంత్రి శ్రీ శ్రావన్‌కుమార్ చెప్పారు.

మంగళవారం పాడేరులో జరిగిన గ్రామీణాధికారుల సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ, ప్రతి తాలూకా కేంద్రంలో గ్రామీణ అధికారులకు గృహాలు నిర్మించబడుతున్నారు. సిబ్బంది పని నిర్మించబడిన గ్రామీణ అధికారుల గృహానికి ఆయన ప్రారంభోత్సవం చేశారు.

సమావేశానికి విశాఖజిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ ద్రోణంరాజు సత్యనారాయణ అధ్యక్షత వహించారు.

విశాఖపట్నం దినదినాభివృద్ధి చెందుతున్నదనీ, అందుచేత ప్రత్యేకంగా తాలూకా ఏర్పాటు చేయవలసిన అవసరం వుందని ఆయన సూచించారు.

రెవిన్యూ పరిపాలనలో గ్రామీణాధికారులు చెప్పెముక వంటి వారని కలెక్టరు శ్రీ వి. కె. అగ్నిహోత్రా అన్నారు

పట్టాదారు పాసు పుస్తకాలు, రేషన్ కార్డుల పంపిణీలో గ్రామీణాధికారుల సహకారాన్ని జాయింట్ కలెక్టరు శ్రీ జస్టుస్ హోపేస్ అభినందించారు.

జిల్లా గ్రామీణాధికారుల సంఘ కార్యదర్శి శ్రీ పి. గోపాలకృష్ణమూర్తి వందన సమర్పణ చేశారు.

తుఫాను రక్షిత భవనం

మునిపట్నం పంచాయితీ సమితిలో విపత్తు గ్రామమైన దిబ్బలపాలెంలో తుఫాను రక్షిత భవనానికి శ్రీ శ్రావన్ కుమార్ ప్రారంభోత్సవం చేశారు.

ఈ భవన నిర్మాణానికి లక్షా 37 వేల రూపాయలు ఖర్చు చేశారు.

రాష్ట్రంలో 500 తుఫాను రక్షిత భవనాల నిర్మాణం చేపట్టడం జరిగిందనీ ఈ సంవత్సరాంతానికి ఇవి పూర్తి కాగలవని శ్రీ శ్రావన్‌కుమార్ చెప్పారు.

ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి కలెక్టరు శ్రీ అగ్నిహోత్రి అధ్యక్షత వహించారు. విశాఖజిల్లాకు 45 తుఫాను రక్షిత భవనాలు మంజూరయ్యాయనీ, అందు 14 భవనాల నిర్మాణం పూర్తి అయిందనీ, కచ్చి జాన్ వాటికి మంచి 11 భవనాల నిర్మాణం పూర్తి కాగలదనీ సివిల్ సప్లైస్ యజమాని శ్రీ శరత్ చంద్ర తివారీ ఈ రివిజన్ పిటిషన్ దాఖలు చేశారు.

శ్రీ ద్రోణంరాజు సత్యనారాయణ మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతి పంచాయితీ సమితికి రు. 50 వేలు కేటాయించిందనీ తుఫాను రక్షిత భవనాలను ప్రధాన రోడ్డులో కలపాలనీ సమితి అధికారులకు సూచించారు.

1300 తుఫాను రక్షిత భవనాలను నిర్మించవలసిన అవసరం వుందని రోడ్లు, భవనాల మినిస్టరు టెండర్ ఇంజనీరు శ్రీ వి. వి. హెచ్. లక్ష్మీనారాయణ అన్నారు.

ఆర్. డి. ఓ. శ్రీమతి జె. మధురాణి కృతజ్ఞతాదాలు తెలిపారు. (స్వ)

గుంటూరులో అనాదగా మరణించిన యువకుడు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, మార్చి 19: ఒక శవం గుర్తింపు పట్టాభిపురం పోలీసులకు పెద్ద సమస్యగా పరిణమించింది.

గత 15వ తేదీ రాత్రి రింగ్‌రోడ్ వద్ద ఒకరు బలమయిన గాయాలతో పడివున్నారు. పట్టాభిపురం పోలీసులు అతనిని ఆసుపత్రికి తీసుకునివెళుతుండగా మార్గమధ్యములో అతడు చనిపోయాడు. బస్సు ప్రమాదం వల్ల, అతడు తీవ్రంగా గాయపడ్డట్లు అంతకుముందు పోలీసులకు తెలుపబడింది.

అతనివద్ద లభించిన ఆచూకీ ప్రకారం అతని పేరు శ్రీపాద రాధాకృష్ణమూర్తి అనీ, తండ్రి పేరు గోపాలకృష్ణ అని, సికింద్రాబాద్ నివాసి అనీ, ఇంటో అలిగి వచ్చినాడనీ తెలుస్తున్నది. అతనికి ఎడమ కన్ను లేదు. వయసు 19 సంవత్సరాలు. అయిదు ఆడగుల నాలుగు అంగుళాలెత్తు ఉంటాడు

అతని వాన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో బంధువులు ఎవరయినా వచ్చి తీసుకొనవచ్చు పని దర్యాప్తు జరుపుతున్న సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ పి. వీరభద్రరావు, సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ టి. సాయిబాబా తెలిపారు.

పోలీసులకు ఇంకా అతని తలిదండ్రుల ఆచూకీ అందుబట్టలేదు.

సవతితల్లిని చంపబోయి ఆమె అక్క హత్య

ఖండరు, మార్చి 19: ఒక వ్యక్తి తన మామగారు తల్లిపైన గల కక్షతో ఆమెను హత్య చేసేందుకు తన మిత్రునిని సహాయంతో దారికాచి ఒంపు కత్తులతో ఎదుర్కొనడంతో ఆమె తప్పించుకొనగా ఆమె అక్క అనమాయమ్మ (45)ను హత్య చేసినట్లు ఈ కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టరు శ్రీ కె. ఎస్. ఎస్. ప్రసాద్ చెప్పారు.

హత్య చేసిన బురుజు ప్రసాద్, అతనికి సహాయపడిన వేములవాడ విజయకుమార్‌లు ఇంకా పట్టుబడలేదనీ కూడా ఆయనచెప్పారు.

ఆర్. టి. సి.లో అసిస్టెంటు క్లర్కుగా పనిచేస్తున్న బురుజు వెంకటేశ్వరరావుతనమొదటి భార్య శకుంతలను 15 సంవత్సరములక్రింద వదిలి వేశాడని, తర్వాత రంగనాథ్ అనేమెను రెండవ పెండ్లి చేసుకొన్నాడనీ, మొదటి భార్యకు ముగ్గురు కొడుకులు ముగ్గురు కుమార్తెలనీ, హత్యా నేరంలో ఉన్నదిగ్రహీత పెద్ద కొడుకనీ పోలీసులు తెలిపారు. (వి)

రెంట్ కంట్రోల్ చట్టాన్ని సవరించే ఆలోచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 19:

రెంటు కంట్రోలు చట్టాన్ని సవరించవలసి వుంటుందని పురపాలక శాఖా మంత్రి శ్రీమతి బి. సరోజినీ పుల్లారెడ్డి గురువారం శాసనసభలో చెప్పారు.

1982 సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘాల (సవరణ) ముసాయిదా బిల్లును జాయింట్ సెలెక్టు కమిటీకి పంపేందుకు మంత్రి శ్రీమతి పుల్లారెడ్డి అంగీకరించారు. ఈ కమిటీలో శాసనసభ సభ్యులు 15 మంది. శాసన మండలి సభ్యులు అయిదుగురు ఉంటారు.

జాయింట్ సెలెక్టు కమిటీలో శాసన సభ్యులు శ్రీయుతులు కె. వి. సుబ్బారెడ్డి, ఎల్. ఈశ్వరరావు, పోతిన చిన్న, కె. సూర్య ప్రకాశరావు, పీలం వాల్టర్, శ్రీమతి టి. సత్యవతి, శ్రీయుతులు ద్రోణంరాజు సత్యనారాయణ, ఇబ్రహీంఖాన్, ఎ. బుచ్చయ్య, బి. మల్చీందర్‌రావు, ఎస్. జైపాల్ రెడ్డి, కె. సత్యనారాయణ, గొతు లచ్చన్న, ఎం. వెంకయ్య నాయుడు, సి. హెచ్. రాజేశ్వరరావు సభ్యులుగా ఉంటారని సభాపతి స్థానంలో ఉన్న తాత్కాలిక సభాపతి శ్రీ ఎ. ఈశ్వర రెడ్డి ప్రకటించారు.

అంతకు ముందు ఈ బిల్లుపై జరిగిన చర్చలో శ్రీయుతులు పి. జనార్దన రెడ్డి, వట్టె రంగారావు, కె. వి. సుబ్బారెడ్డి, పోతిన చిన్న, శ్రీమతి జి. దన సూర్యవతి పాల్గొన్నారు.

ఈ బిల్లుకు సంబంధించిన జారీ చేసిన ఆర్డినెన్సును నిరాకరిస్తూ శ్రీ ఎం. ఓంకార్ (మా. క.) ప్రతిపాదించిన చట్టబద్ధ తీర్మానాన్ని సభ త్రోసివుచ్చింది.

★ మరపురానిగతం...

పాత అలవాట్లు ఒక పట్టాన వదలవు. రాజ్యసభలో రక్షణ శాఖ మంత్రి శ్రీ వెంకట్రామన్ పని కూడా అలాగే అయింది. రక్షణ శాఖ వ్యయానికి సంబంధించిన ఒక ప్రశ్నకు జవాబిస్తూ ఆయన "భారత ప్రధాన్యానికి చెందిన ఏ శాఖలోను దండుగ మారి వ్యయాన్ని సహించబడదు" అన్నారు.

వెంటనే అధ్యక్షుడు హిదయతుల్లా అందుకొని "మీరు రక్షణ శాఖ విషయం మాత్రమే మాట్లాడాలి. ఇతర శాఖల సంగతి కాదు" అన్నారు. "గతాన్ని మరువలేనండి" అన్నాడు శ్రీ వెంకట్రామన్.

★ పసుపు వర్షం

ఇటీవల ధాయ్ నరిహద్దుల్లో వర్షించిన పసుపు రంగు దుమ్ములో విషపదార్థమేమి లేదని బాంకాక్‌లో ఆరోగ్యశాఖ అధికార్లు అన్నారు. వియత్నాం నివాసాలు ఆ నర్వం కురిపించినట్లు చెప్పబడుతోంది. అది విష పదార్థమని కూడా భావించబడింది.

ఇళ్ళు, చెట్లు, చేమలు, పశాలు మీద పడ్డ ఆ పొడిని సేకరించి ఎలుకలకు ఇంజక్షనుగా ఎక్కించి చూచారు. 15 గంటల తర్వాత కూడా ఎలుకలు నిక్షేపంగా ఉన్నాయి. పరీక్షలు ఇంకా సాగుతున్నాయి.

అది పూలు, పుప్పొడి, కుక్కగొడుగు వగైరాల పొడి మాత్రమేనని ప్రధానాగారాల నివేదిక ఒకదానిలో చెప్పబడింది.

భూటాన్‌కు ఆర్థిక సహాయం హెచ్చింపు

న్యూఢిల్లీ, మార్చి 19:

1982—83 సంవత్సరానికి భూటాన్ అభివృద్ధి ప్రణాళికకు ఆర్థిక సహాయాన్ని రూ 21 కోట్ల నుంచి రూ 25 కోట్లకు పెంచడానికి భారతదేశం అంగీకరించింది.

భూటాన్ రాజు శ్రీ జిగ్మే సింగే వాంగ్‌చుక్, ప్రధాని శ్రీమతి గాంధీతో, విదేశాంగ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావుతో చర్చలు జరిపిన అనంతరం అధికార ప్రతినిధి ఒకరు ఈవిషయాన్ని విలేకరులకు వెల్లడించారు.

భారతదేశంఆరవ పంచవర్ష ప్రణాళికాలంలో భూటాన్‌కు మొత్తం రూ 134 కోట్ల సహాయం అందించగలదని అంచనా.

రాజ్యసభలో ప్రకటనకు ఉపాధ్యక్షుని ఆదేశం

న్యూఢిల్లీ, మార్చి 19:

గౌహతి మంత్రివర్గం రాజీనామాతో సహా అస్సాంలోని రాజకీయ పరిణామాల గురించిన సమాచారం అంతటినీ సభవారి ముందు ఉంచునని సభానాయకుడు, ఆర్థికమంత్రి అయిన శ్రీ ప్రణబ్ ముఖర్జీని రాజ్యసభ ఉపాధ్యక్షుడు శ్రీ శ్యాంలాల్ యాదవ్ ఆదేశించారు.

గవర్నర్ నివేదిక అందగానే అధికార సమాచారాన్నంతా సభ ముందుంచగలమని సభవారికి శ్రీ ముఖర్జీ హామీ ఇచ్చారు.

ప్రశ్నోత్తరాల సమయం ముగియగానే అస్సాంలో పరిణామాల గురించి ప్రభుత్వం ఒక ప్రకటన చేయాలని పలువురు ప్రతిపక్ష సభ్యులు కోరారు. తమకు గౌహాటి మంత్రివర్గం రాజీనామా ఇచ్చిందని అనధికారికంగా మాత్రమే తెలిసిందని శ్రీ ముఖర్జీ అన్నారు. ఈ విషయమై అధికారికంగా సమాచారం తెలుసుకోకుండా తాము ఎలాంటి ప్రకటనా చేయలేమని చెప్పారు.

జతేదార్ గురుదయాల్ సింగ్ మృతి

అమృత్‌సర్, మార్చి 19:

అకాలీ దళ్ ప్రధాన మతాధిపతి జతేదార్ గురుదయాల్ సింగ్ అజ్నోహా గురుద్వారాలో ఉదయం గుండె పోటుతో మరణించారు. అకాలీదళ్ నిర్మాణలో ఉన్నత మతపీఠం.

హోషియార్ పూర్‌లోని తమ స్వగ్రామం అజ్నోహాలో ఉండగా ఆయన ఇలా మరణించారు.

వ: ధ్య ప్రదేశ్ హైకోర్టులో అంతూలేని కేసు

జబల్‌పూర్, మార్చి 19:

శ్రీ అంతూలేతో సహా ఇందిరా వ్యతిరేక ప్రతిష్టాన్ దర్యకర్తలు, ఇండియన్ ఎక్స్‌ప్రెస్ సంపాదకునికి వ్యతిరేకంగా దాఖలైన క్రిమినల్ రివిజన్ పిటిషన్‌ను మధ్యప్రదేశ్ హైకోర్టు విచారణకు ఆమోదించింది.

గత సోమవారంనాడు ఈ దరఖాస్తును విచారణకు ఆమోదిస్తూ, దరఖాస్తులో పేర్కొనబడ్డ ప్రతివాదులందరికీ నోటీసులు జారీ చేయవలసిందిగా న్యాయమూర్తి శ్రీ జి. ఎల్. ఓఝా ఉత్తర్వు చేశారు.

ప్రతిష్టాన్ దర్యకర్తలు, ఇండియన్ ఎక్స్‌ప్రెస్ సంపాదకునికి వ్యతిరేకంగా దాఖలుచేసిన క్రిమినల్ కంప్లయింటును ఇక్కడి చీఫ్ జుడిషియల్ మేజిస్ట్రేటు కోర్టుపేయగా సెంట్రల్ ఇండియా ఏజన్సీ యజమాని శ్రీ శరత్ చంద్ర తివారీ ఈ రివిజన్ పిటిషన్ దాఖలు చేశారు.

విశాఖలో 'సితార' అవార్డుల సభ

విశాఖపట్నం, మార్చి 19: విశాఖపట్నంలో ఇటీవలకాలంలో జరిగిన అన్ని కార్యక్రమాలకంటె సితార పత్రిక అవార్డుల కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. టిక్కెట్టు లేకుండా, బహిరంగ ప్రదేశంలో కార్యక్రమం ఏర్పాటు చేయడం వలన వేలాది స్త్రీ, పురుషులు సభకి వచ్చారు. క్రమశిక్షణ అనేది అందరూ అభిలషించేదే అయినా, ఈ క్రమశిక్షణ మోతాదుపాళ్లు కొంచెం ఎక్కువఅయ్యి సమావేశానికి హాజరయిన కొందరు అసౌకర్యానికి లోనుకావడం జరిగింది.

సమావేశం సితార అధిపతి శ్రీ రామోజీరావు స్వాగత వచనాలతో ప్రారంభంఅయింది. అవార్డులన్నియు వంధం అధ్యక్షులు శ్రీ ఆవుల సాంబశివరావు (ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు) ప్రసంగిస్తూ, 'మా నిర్ణయం తిరుగు లేని నిర్ణయం అని వేను భావించడం లేదు. మరో కమిటీ వేస్తే మరో విధంగా నిర్ణయించే వారేమో, మాది 7గురి కమిటీ. అందులో 5గురు సినిమా వారే. నేనూ, శ్రీ రామోజీరావుగారూ మాత్రమే సైవారము' అన్నారు. 'కళా రంగంలోను, సాంకేతిక రంగంలోనూ నేటి సినీ రంగం ఎంతో అభివృద్ధి పొందింది అనేది నిర్వివాదం' అని కూడా శ్రీ సాంబశివరావు అన్నారు.

అవార్డుల సమావేశానికి అవార్డు గ్రహీతలో కమలహాసన్, కృష్ణ, శరత్‌బాబు, భారతిరాజా, గణేష్‌పాత్రో, ఇళయరాజా, బాల సుబ్రహ్మణ్యం, కీను, కన్నన్, తరణి, కోటగిరి వెంకటేశ్వరరావు జయసుధ, రమాప్రభ, సైలజ, డి. కామేశ్వరి హాజరయినారు. కుమారి జయప్రద సమావేశానికి హాజరు కాలేదు. (నిర్వాహకుల వలనో ఆమె ప్రస్తావన కూడా చేయలేదు) వీరు కాక ప్రముఖ దర్శకుడు శ్రీ బాలచందర్4 ముద్దమందారం కథా నాయకి కుమారి పూర్ణిమ, మమతశ్రీ క్షిధ4 మూడ్, చంద్రమోహన్, గుమ్మడి, రావికొండలరావు, మొదలగవారు హాజరయ్యారు. సినీసితా మహాడు శ్రీ కె. పుల్లయ్య ముఖ్యఅతిథిగా వేదికపై ఆసీనులను చేశారు. శ్రీ రామశర్మ వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

బహుమతి ప్రదానంఅనంతరం సినీ—కళాకారులుచేకొన్నినాటికల ప్రదర్శనజరిగింది. (స్వ)

వినియోగదారులకు ముఖ్య సూచన

ఈ క్రింద తెలియజర్చిన పనికొరకు టెండరు నోటీసు తెరువ బడు తేదీ ఎడ్డి కార్యనిర్వాహక ఇంజనీర్ (ఇ) హైదరాబాద్ సెంట్రల్ ఎలక్ట్రికల్ డివిజన్ నెం. I, సెంట్రల్ పి. డబ్ల్యు. డి. హైదరాబాద్ 5.3.186 దాబేలీ రోడ్, హైదరాబాద్ వారి కార్యాలయానికి తేది 25.3.82 నాటికి పొడిగింపబడినది. ఇందు నిమిత్తము ఈ కార్యాలయమును యొక్క లెటర్ నెం. 2208(ఎం) తేది 23.12.81 మరియు ఈ కార్యాలయమునకే పొడిగింపబడినలెటరు నెం. ఎల్113 (ఎం) 18.1.82, 272 (ఎం) తేది

"సావధాన తీర్మానానికి జవాబు చెప్పే హక్కు బాగారెడ్డికి లేదు"

శాసనసభలో జనతా నాయకుల వాదం

హైదరాబాద్, మార్చి 19

ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రతిపాదనకు మద్దతు, సవరణ తీర్మానం ద్వారా సిమెంట్ కుంభకోణం చర్చకు వచ్చింది. భారీ పరిశ్రమల శాఖామంత్రి శ్రీ ఎం. బాగారెడ్డిపై జరిగిన ఆరోపణలు చేయబడిన దుస్థితిలో, సవరణ తీర్మానానికి ఆయన జవాబు చెప్పరాదని భారతీయ జనతాపార్టీ నాయకుడు శ్రీ ఎం. వెంకయ్య నాయుడు అన్నారు.

ఈ వ్యవహారంపై ముఖ్యమంత్రి అవినీతి నిరోధక శాఖచే సమగ్ర దర్యాప్తు జరుపుతున్నారు చేయడం వల్ల, సవరణ తీర్మానానికి సమాధానం చెప్పే అధికారం శ్రీ బాగారెడ్డికి లేదని, జనతాపార్టీ నాయకుడు శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి వాదించారు. శ్రీ బాగారెడ్డి ప్రకటన చేయడంలోని ఆవుచిత్యాన్ని సి. పి. ఐ. నాయకుడు శ్రీ సి. హెచ్. రావు త్వరరావు ప్రశ్నించారు.

సిమెంట్ తాను సంపిణి చేయలేదని శ్రీ బాగారెడ్డి అనగా, ఆయన జవాబు యావ్యవస్థని, అవసరమైతే వివరణలు తాము చెబుతామని ముఖ్యమంత్రి శ్రీ వెంకట్రామ్ అన్నారు.

శ్రీ బాగారెడ్డి సమాధానం చెబితే ప్రశ్న కూరింత అయోమయం కాగలదని దర్యాప్తు విషయం ముఖ్యమంత్రి చెప్పాలని ప్రశ్న సాధారణ పరిపాలన శాఖకు బాధ్యుడిందని శ్రీ రాజేశ్వరరావు పేర్కొన్నారు.

ప్రశ్న సాధారణ పరిపాలనశాఖకు సంబంధించినదైనా, శ్రీ బాగారెడ్డికి తెలుస్తుకాబట్టి ఆయన సమాధానం ఇస్తారని ఇతర వివరణలు తాము చెబుతామని ముఖ్యమంత్రి అన్నారు.

సిమెంటు కేటాయింపులో అవకతవకలు వుంటే అందరూ బాధ్యులేనని, మంత్రి బాధ్యుడైతే కావచ్చు, లేకపోతే లేదని అందరూ మనసు విప్పి ఆలోచించాలని ముఖ్యమంత్రి కోరారు.

అవినీతి నిరోధకశాఖ దర్యాప్తుచేస్తున్న విషయం తమకు తెలియదని ఇదివరకే శ్రీ బాగారెడ్డి చెప్పారని, కావున సమగ్ర సమాధానం అయిన ఎలా చెప్పగలరని శ్రీ వెంకయ్య నాయుడు ప్రశ్నించారు.

సభలో అవినీతి నిరోధకశాఖగురించి లేదు కాబట్టి, సమాధానం చెప్పే అధికారం శ్రీ బాగారెడ్డికి వుందని, రెవిన్యూమంత్రి శ్రీ ఎస్. జనార్దన్ రెడ్డి అన్నారు.

సిమెంట్ కేటాయింపులో వాస్తవాలు శ్రీ బాగారెడ్డి చెబుతారని, ఆయన కథనాలు సభలో సమర్పించగలమని ముఖ్యమంత్రి అన్నారు.

మంత్రి బాగారెడ్డి వాస్తవాలు చెప్పకుండా, ఇదివరకే ఆరోపణలకు మాత్రమే ప్రకటనద్వారా సమాధానం యిస్తున్నందుకు శ్రీ జైపాల్ రెడ్డి అభ్యంతరం తెల్పారు.

మంత్రి చెప్పేది ప్రశాంతంగా వినండని ముఖ్యమంత్రి శ్రీ వెంకట్రామ్ విజ్ఞప్తి చేశారు.

ఈ వ్యవహారంపై ప్రజల్లో ఏర్పడిన అపోహలు తొలగించడానికి సమగ్రదర్యాప్తుకు ఆదేశించాలని లోక్‌దల్ నాయకుడు శ్రీ గౌరు లచ్చన సభాపతికి విజ్ఞప్తి చేశారు.

శ్రీ రాజేశ్వరరావు ఈ వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు అవసరమని అన్నారు. సామాన్య ప్రజానీకానికి, ప్రభుత్వశాఖలకు సిమెంట్ కొరత వుండగా, ఈ వ్యవహారంలో కుంభకోణం లేక పోతే, 4 రోజుల్లో సిమెంట్ కేటాయింపు, విడుదల పూర్తి అయివుండేదికాదని ఆయన వాదించారు.

ఈ వ్యవహారంలో అధికారులకు, మంత్రుల డిల్లీ పాత్ర వున్నదని సి. పి. ఎం. ఉపనాయకుడు శ్రీ ఎం. ఒంకార్ పేర్కొన్నారు.

సిమెంట్ కేటాయింపు రూ. 40 లక్షల కుంభకోణాన్ని శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు (లోక్‌దల్) ఆరోపించారు.

మంత్రి శ్రీ బాగారెడ్డి తన ప్రకటనలో ప్రజల ప్రయోజనాల నిమిత్తం సదుద్దేశంతో తీసుకున్న చర్యలు మూలంగా రాష్ట్రానికి మొత్తం మీద అదనంగా 10 లక్షల టన్నుల సిమెంట్ లభ్యమయిందని అన్నారు. ఇందులో న్యాయం ఏరుదంగా వ్యవహరించడం గాని, నియమాలను ఉల్లంఘించడం గాని జరుగలేదని ఆయన స్పష్టం చేశారు. ఈ వ్యవహారంలో నిజాలు తేలి సత్యానికు సహాయపడుతుందని శ్రీ బాగారెడ్డి అన్నారు.

నల్గొండ సహకార బాంకు ఎన్నికల్లో, ఇం. కాం. విజయం

హైదరాబాద్, మార్చి 19:

నల్గొండ కేంద్ర సహకార బాంకుకు అధ్యక్షుడుగా శ్రీ డి. దామోదర్ రెడ్డి, ఉపాధ్యక్షుడుగా శ్రీ పాలాది లక్ష్మీ నరసయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ఈ ఎన్నికలలో కాంగ్రెసు (ఐ) పార్టీ ఘనవిజయం సాధించింది. జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ సి. మల్లారెడ్డి పార్టీ అభ్యర్థుల విజయానికి గట్టిగా కృషి చేశారు.

వరంగల్ జిల్లా సహకార బాంకు ఎన్నికలు

వరంగల్, మార్చి 19:

జిల్లా సహకార కేంద్ర బాంకు అధ్యక్షుడుగా శ్రీ వెంకట్రావు రెడ్డి ఎన్నికయ్యారు.

సాంకేతిక విద్యాశాఖ మంత్రి శ్రీ టి. హయగ్రీవాచారి వర్గం, శ్రీ ఆర్. సురేందర్ రెడ్డి (ఎం. ఎల్. సి) వర్గం మధ్య ఎన్నికలలో ప్రధాన పాత్ర వహించాయి.

డైరెక్టర్ల మండలి లో శ్రీ సురేందర్ రెడ్డి వర్గానికి మెజారిటీ లభించింది. శ్రీ హయగ్రీవాచారి వర్గానికి 6 స్థానాలు మాత్రమే లభించాయి (కం)

శ్రీ నేతాజి సుభాస్ చంద్రబోసు రచనల హిందీ సంపుటాన్ని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ న్యూఢిల్లీలో ఆవిష్కరిస్తున్న దృశ్యం. సమాచార, ప్రసారశాఖలమంత్రి శ్రీ వసంతసాఠే కూడా చిత్రంలో వున్నారు.

మునిసిపాలిటీల సవరణబిలు సమష్టి సెలెక్ట్ కమిటీకి నివేదన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 19:

రాష్ట్ర మున్సిపాలిటీల (సవరణ బిల్లును జాయింట్ సెలెక్ట్ కమిటీకి నివేదించాలనే ప్రతిపక్షాల కోరికను ప్రభుత్వం బుధవారం శాసనమండలిలో అంగీకరించింది. అర్డినెన్స్ బదులు ప్రవేశపెట్టనున్న ఈ బిల్లును జాయింట్ సెలెక్ట్ కమిటీకి నివేదించాలని ప్రతిపక్షాలు పట్టు పట్టగా, కాంగ్రెసు (ఐ) సభ్యుడు శ్రీ ఎ. సాంచన్యం కూడా వారి కోరికకు బలపర్చారు.

ప్రజలను వెదించడానికి ఎన్నికల్ కమిషనర్లు, పాదింపు అధికారులకు అధికారాలు కట్టబెట్టడానికి, ప్రజలపై భారం పెంచడానికి ఈ బిల్లు ఉద్దేశించిందని ప్రతిపక్ష సభ్యులు అభ్యంతరం చెప్పారు.

తొందరపడి చట్టం చేయవలసిన అవసరం లేదని, బిల్లును ఉపసంహరించుకోవాలని శ్రీ జె. యజ్ఞనారాయణ (భా. జ. పా.) శ్రీ కె. ఎల్. మహేంద్ర (కమ్యూ) కోరారు. ఈ బిల్లులోని అంశాలను తర్వాత ప్రవేశపెట్టనున్న సమగ్ర మున్సిపల్ బిల్లులో పొందుపరచవచ్చని శ్రీ యజ్ఞనారాయణ సూచించారు. ఈ బిల్లుపరిధి గురించి అనుమానాలు లేకుండా రీత్యా ప్రతిష్టకోసం ప్రాకులాడక బిల్లును జాయింట్ సెలెక్ట్ కమిటీకి నివేదించాలని శ్రీ పాంచజన్యం కోరారు.

చర్చలో ముఖ్యమంత్రి శ్రీ భవనం వెంకట్రాం జోక్యం చేసుకొని బిల్లును జాయింట్ సెలెక్ట్ కమిటీకి నివేదిస్తామని హామీ ఇచ్చారు. ప్రతిష్ఠ సమస్యగా భావించనందుకు ముఖ్యమంత్రికి శ్రీ యజ్ఞనారాయణ ధన్యవాదాలు తెలపగా, "ప్రజల మనస్సుల విషయంలో తాము ప్రతిష్ఠకు పోమని, పూర్తిబద్ధంగా వ్యవహరిస్తామని శ్రీ వెంకట్రాంలన్నారు.

ఈ బిల్లును అంతకు ముందు మున్సిపల్ పరిపాలనా శాఖ మంత్రి శ్రీమతి సరోజినీ పుల్లారెడ్డి చర్చకు ప్రతిపాదిస్తూ, 15 మంది శాసనసభ్యులు, ఇద్దరు శాసనమండలి సభ్యులు గల సెలెక్ట్ కమిటీకి బిల్లును నివేదించాలని ప్రతిపాదించారు. ఈ కమిటీలో శ్రీ జూపూడి యజ్ఞనారాయణ (భా. జ. పా.) శ్రీ కె. ఎల్. మహేంద్ర (కమ్యూ) శ్రీ, చేబ్రోలు హనుమయ్య, శ్రీ ఎ. సాంచన్యం (ఇం. కాం.) మంత్రి శ్రీమతి సరోజినీ పుల్లారెడ్డి సభ్యులన్నారు.

జర్నలిస్టుల భద్రతకు హామీ

న్యూఢిల్లీ, మార్చి 19:

పత్రికా రచయితలకు, వార్తాపత్రికా సంస్థలలో పనిచేసే ఉద్యోగులకు వారి కుటుంబాలకు భద్రత కల్పించే విషయం రాష్ట్ర ముఖ్యమంత్రులకు, కేంద్రపాలిత ప్రాంతాల ముఖ్య అధికారులకు తెలియపరచడమైనదని. వారు ఈ విషయంలో హామీగా యిస్తూ లేఖలు వ్రాశారని, కేంద్ర సమాచార, ప్రసార శాఖామంత్రి శ్రీ ఎనంతసాఠే లోక్‌సభలో శ్రీ చిట్టా మెహతా లడిగిన ఒక ప్రశ్నకు బదులిస్తూ లిఖితపూర్వకంగా తెలియచేశారు.

అంతర్జాతీయ అణు శక్తి సంస్థకు భారత్ నిరసన

న్యూఢిల్లీ, మార్చి 19:

అంతర్జాతీయ అణుశక్తి సంస్థకు భారత ప్రభుత్వం నిరసన తెలియచేసింది. వియన్నాలోని భారతరాయబారి ఈ నిరసన పత్రాన్ని అందచేశారు. అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక సంధిపై సంతకం చేయడానికి భారత్ అయిష్టత గురించి ఒక పత్రికి కిచ్చిన ఇంటర్వ్యూలో ఈ సంస్థ డైరెక్టరు చేసిన వ్యాఖ్యలను ఈ నిరసన తెలియచేయబడింది. రాజ్యసభకు ఈ సంగతిని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ తెలియచేశారు. భారత్, మరికొన్ని దేశాలు ఈ సంధిపై సంతకాలు చేయడానికి ఇష్టపడటంలేదని. వారిప్పటికే కొన్ని అణు పరిశోధన సౌకర్యాలు కలిగి ఉండటమో లేక నిర్మిస్తూ ఉండటమో జరిగిందని అయితే వాటిపై అంతర్జాతీయ సంస్థ పర్యవేక్షణకు ఆ దేశాలు నిరాకరిస్తున్నాయని ఆ దెర్కర్టరు అన్న మాటలను ప్రభుత్వం తీవ్రమైనదిగా పరిగణిస్తోందని శ్రీ శివచంద్ర ఝాకు ఇచ్చిన వ్రాతపూర్వక సమాధానంలో ప్రధాని తెలియచేశారు.

వేసవి ఎన్నిక

ఖతాన సాటిలేని ఫ్యాను

నాథూలాల్ జీ & సన్స్
రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాదు
ఫోన్: 72415

తేదీ 31-3-1982 వరకు ఉగాది అమ్మకము

అన్ని రకముల సూటింగ్స్, షర్టింగ్స్, చీరలు, దుప్పట్లు తువ్వాళ్లు, టి-షర్టులు, జీన్స్, గార్మెంట్స్ మరియు కర్టెన్ క్లాత్‌లపై 10% డిస్కౌంటు. - నేడే విచ్చేయండి.

Chellarams
ABID ROAD, GUNFOUNDRY
HYDERABAD. PHONE: 221776

రుణం

రు. 20,000 ల వరకు, వ్యాపారాభివృద్ధికి ఆకర్షణీయమైన షరతులపై, భవనములు, వ్యాపారము, షాపులు, భూములు, థియేటర్లు, లిమిటెడ్ కంపెనీలు, పరిశ్రమలు మొదలైనవాటి హామీలపై లభించును. వ్రాయండి లేదా సంప్రదించండి.

ఫోన్: 381131 & 3501611

Swastik Finance Corporation
292/302, V. P Road, Shanti Nivas, 2nd Floor,
Prarthana Samaj, BOMBAY - 44.



వరంగల్‌కు గోదావరి జలాల రాకప్రారంభం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

కరీంనగర్, మార్చి 19.

ముఖ్యమంత్రి శ్రీ భవనం వెంకట్రామ్ శుక్రవారం పాయింత్రం ఇక్కడి మానేరు డాం నుండి కాకతీయ కాల్వకు నీటిని విడుదల చేశారు. ఈ కాల్వద్వారా వరంగల్ పట్టణానికి మంచినీటి సరఫరా జరుగు తుంది.

పథకంలో లోపం వల్ల, శ్రీరామసాగర్ ప్రాజెక్టుపై వ్యయం రు. 30 కోట్ల నుండి రు. 400 కోట్లకు పెరిగిందని ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లాలో అన్ని ప్రాంతాలకు త్వరలో సాగునీరు సరఫరా జరుగుతుందని ఈ నెలాఖరు వరకు, చెరకు పంటలకు నీరు సరఫరా జరుగుతుందని ఆయన చెప్పారు. నల్గొండ జిల్లా మీదుగా నుండి రక్షించేందుకు క్రిమి సంహారక లవణాలు సరఫరా చేయబడిన నీరు అభ్యంతరకరమైనదే, భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు రాకుండా చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు.

రాష్ట్ర లఘు పరిశ్రమల మంత్రి శ్రీ వి. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలో నీటి ఎద్దడిప్రాంతాలకు, దుర్బిక్ష ప్రాంతాలకు అదనపు నిధులు సమకూర్చవలసిందిగా ముఖ్యమంత్రిని కోరారు.

శ్రీ వి. జగపతిరావు (ఎం. ఎల్. సి.) మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలో పారిశ్రామికవాడ, వ్యవసాయాధారిత పరిశ్రమలు నెలకొల్పాలని కోరారు.

సాంకేతిక విద్యాశాఖ మంత్రి శ్రీ టి. హయగ్రీవాచారి, జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ పి. వి. జీవన్‌రావు, శాసనసభ్యుడు శ్రీ కొండలరావు ప్రసంగించారు.

శ్రీ రామసాగర్ ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్ శ్రీ హుస్సేన్ స్వాగతం చెప్పారు.

పొగాకు ఎగుమతి ధర హెచ్చింపు

న్యూఢిల్లీ, మార్చి 19:

బారన్‌లో క్యూర్ చేయబడిన వర్జీనియా పొగాకు కనీస ఎగుమతి ధరను క్రింద పేర్కొనబడిన 10 శాతం పెంచినట్లు వాణిజ్యశాఖ సహాయమంత్రి శ్రీ శివరాజ్ పాటిల్ లోక్‌సభకు తెలియచేశారు.

కనీస ఎగుమతి ధరలను పెంచిన కారణంగా ఎగుమతులు దెబ్బతినే అవకాశం వుంటుందని తాము అనుకోవటం లేదని ఆయన అన్నారు.

హైదరాబాద్ మార్కెట్

హైదరాబాద్, మార్చి 19

హైదరాబాద్ మార్కెట్‌లో ధరల విధంగా వున్నాయి.

బియ్యం		
సన్నరకం	రు.	240.00
కొత్త	రు.	245.00
నాణ్యత	రు.	240.00
కొత్త	రు.	225.00
[illegible]	రు.	250.0
కొత్త	రు.	260.00
జొన్నలు [తెల్లవి]	రు.	240.00
[illegible]	రు.	150.00
మొక్కజొన్నలు లోకల్	రు.	150.00
రాగులు	రు.	135.00
పప్పులు	రు.	135.00
గోధుమ బన్సీ	రు.	285.00
పర్వతి	రు.	255.00
కందులు	రు.	370.00
ఉలవలు	రు.	190.00
పెసరపప్పు	రు.	380.00
[illegible]	రు.	170.00
[illegible]	రు.	735.00
ఎండు మిరపకాయ		
మేలిరకం	రు.	805.00
నవుపుకోడుమిర్చి	రు.	300.00
పొడుగు రకం	రు.	250.00
ధనియాలు	రు.	390.00
ఉల్లిపాయలు	రు.	75.00
చింతపండు	రు.	740.00
[illegible] బెల్లం	రు.	180.00
తాడేపల్లిగూడెం రకం	రు.	230.00
[illegible] ఎడ కిలోధర—		
నల్లపండి		
లంగర్ దంపలు	రు.	12.50
టమాటాలు	రు.	7.50
నాటుకాయలు	రు.	9.50
వచ్చిమిర్చి	రు.	13.00
హిప్పారగి జి		
బంగాళ దుంపలు	రు.	11.00
[illegible]	రు.	7.00
బెండకాయలు	రు.	16.00
వంకాయలు	రు.	13.00
వచ్చిమిర్చి	రు.	11.00
నూరాలయిండి		
ఆలుగడ్డలు	రు.	10.50
[illegible]	రు.	10.50
బెండకాయలు	రు.	17.50
వంకాయలు	రు.	15.50
వచ్చిమిర్చి	రు.	14.50
నల్లగొండ మార్కెట్‌లో ధరలు		
వచ్చిరకపు గెల	రు.	22.00
నంద్రాలు నూటికి	రు.	22.00
నపోటా 100 కి	రు.	16.00
[illegible] 100		
నాటోగా	రు.	80.00
[illegible]	రు.	115.00
ద్రాక్ష [illegible]	రు.	325
ద్రాక్ష నిత్యాలు లేనివి	రు.	62

కోడిగుడ్లధర

హైదరాబాదు, మార్చి 19:

బోండాలు కిలోగుడ్ల ధర 100 కి రు. 43.50

హైదరాబాదు కోడిగుడ్ల ధర 100 కి రు. 38.50

క్యూబాలో చోదితాస్త్రాలు: అమెరికా హెచ్చరిక

వాషింగ్టన్, మార్చి 19

క్యూబాలో అమెరికాని ఇష్టం అందుకోగల చోదితాస్త్రాలను పెట్టడానికి రష్యా చేస్తున్న ప్రయత్నాన్ని నిరోధించడానికి రీగన్ ప్రభుత్వం అవసరమైన చర్య అన్నింటినీ తీసుకుంటుందని అమెరికా రక్షణ మంత్రి కాస్పర్ వీన్‌బెర్గర్ చెప్పారు.

కీలక ఆయుధాల పరిమితి గురించి రష్యాతో ఈ వేసవికాలంలో మరో విడత చర్చలు జరుగవచ్చునని అయన సూచించారు

నాటో గనుక ఐరోపాలో 572 మధ్య తరహా చోదితాస్త్రాలను పెటాలన్న ఆలోచనను ఆచరణలో పెడితే, రష్యా కూడా అమెరికా విషయంలో ఆ పనే చేస్తుందని బ్రెజ్నేవ్ చేసిన హెచ్చరిక గురించి రేడియో ఇంటర్వ్యూలో ప్రశ్నించగా ఆయన పైవిధంగా చెప్పారు.

రాయలసీమ పేపర్ మిల్లులో 'లే ఆఫ్'

కర్నూలు, మార్చి 19:

శ్రీరాయలసీమ పేపరు మిల్లులో ఐ. ఎన్. టి. యు. సి. కి చెందిన కార్మికవర్గం ఎలాంటి సమ్మె నోటీసు ఇవ్వకుండా సమ్మె చేసిన సందర్భంగా చిప్పర్‌హౌస్, పేపర్ మిషనరి, రివెండర్, సోడా రికవరీ మొదలగు శాఖలలో పని నిలిపివేశామని మిల్లు యాజమాన్యం ప్రకటించింది.

కార్మికులు తమ న్యాయమైన కోర్కెలను గురించి యాజమాన్యంతో సంప్రదించాలే కాని హఠాత్తుగా సమ్మె చేయరాదని యాజమాన్యం తెలియజేసింది.

ఫ్యాక్టరీలో "లే ఆఫ్" ప్రకటించారని ఐ. ఎన్. టి. యు. సి. తెల్పింది. (కం)

UPSC Advt. No. 12

APPLICATIONS ARE INVITED FOR THE FOLLOWING POSTS:

MINISTRY OF DEFENCE
1. Five Sr Scientific Offcrs, Grade II (Metallurgy), D.G. of Inspection. (1 post each resvd for SC & ST).
Pay: Rs. 700-1300. Age: Not exceeding 30 yrs. EQ: (i) 2nd Cl deg in Engg in Metallurgy or eqv. (ii) Prac exp of 2 yrs in Production/Dev/Quality Assurence.
2. One Sr Photographic Offcr, D'te of Public Relations.
Pay: Rs. 700-1300. Age: Not exceeding 40 yrs. EQ: (i) Matric or eqv. (ii) About 5 yrs exp in various branches of Photography incl exp in Press Photography in a news or publicity orgn of standing with good theoretical & pract knowledge of dark room work.
3. Three Lecturers in Physics, N.D.A., Khadakvasla. (1 post resvd for ST).
Pay: Rs. 700-1300+Rs. 150 special allowance. Age: Not exceeding 35 yrs. EQ: (i) Good academic record with 2nd Cl Master's deg in Physics or eqv. (ii) About 2 yrs teaching/res exp. Promotion Prospects to higher post exist.
4. One Master in English, Rashtriya Indian Military College, Dehradun.
Pay: Rs. 650-960. Age: Not exceeding 35 yrs. EQ: (i) 2nd Cl Master's deg in English or eqv. (ii) Deg or Dip in teaching or 2 yrs teaching exp in a recog School/College Promotion Prospects: As Section Master in the salary of Rs. 700-1300. Other Benefits: (a) Dearness Allowance @ 66⅔% of the basic pay, at present. (b) Hill Allowance @ 4.5% of the basic pay. (c) Winter Allowance @ 4.5% of the basic pay for 6 months. (d) Gratuity on retirement. (e) Family Pension in case of death of Govt servant before & after retirement. (f) 91 days vacation leave in addition to 12 days casual leave in a year. (g) Leave Travel Concessions to his home town incl for family once in 2 yrs. (h) L.T.C. to any place in India, incl for family, once in 4 yrs. (i) Reimbursement of medical expenses on treatment, incl for family (j) Free education of eligible sons.
5. Two Medical Physicists (Civilian)/Senior Scientific Offcrs Gr II (Isotope), Army Hqrs, Ag's Branch, Medical D'te. (1 post resvd for SC).
Pay: Rs. 700-1300. Age: Not exceeding 35 yrs. EQ: (i) 2nd Cl Master's deg in Nuclear Physics or eqv. (ii) Dip in Radiation Protection (DRP) or eqv. (iii) 2 yrs exp in the fields of Radiation Physics applied to Nuclear Medicine & handling of Nuclear Medicine Instrumentation.
MINISTRY OF HEALTH & FAMILY WELFARE
6. One Statistician, All India Instt of Hygiene & Public Health, Calcutta, D.G.H.S.
Pay: Rs. 550-900. Age: Not exceeding 30 yrs. EQ: (i) 2nd Cl Master's deg in Statistics or Operations Res or in Maths (with Statistics) or eqv. (ii) 2 yrs exp in collection, compilation, analysis & interpretation of statistical data pref Health Statistics or demography data.
7. One Lecturer in Ophthalmology, Jipmer, Pondicherry. (Resvd for SC). Pay: Rs. 1100-1800 plus NPA on the following rates: 1 to 3 stages Rs. 300, 4 to 6 stages Rs. 350, 7 to 9 stages Rs 400, 10 to 12 stages Rs: 450, 13 to 14 stages Rs. 500 p.m. Age: Not exceeding 50 yrs. EQ: (i) A recog medical qual. (ii) Post-grad quals in Ophthalmology. (iii) 3 yrs exp as Registrar/Demonstrator/Tutor in a concerned speciality in a Medical College/Teaching Instn.
8. One Asstt Public Health Engr, Jawaharlal Instt of Post-grad Medical Education & Res, Pondicherry, D.G.H.S. (Resvd for ST, failing unresvd).
Pay: Rs. 700-1300. Age: Not exceeding 35 yrs. EQ: (i) Deg in Civil Engg or eqv. (ii) Post-grad deg or dip in Public Health Engg/Sanitary Engg.
9. Four Dy Architects, D.G.H.S. (1 post resvd for ST).
Pay: Rs. 700-1300. Age: Not exceeding 35 yrs. EQ: (i) Deg in Architecture or eqv. (ii) Shd be registered with the Council of Architecture. (iii) 3 yrs exp in the profession. Promotion Prospects: As Architect in the scale of Rs. 1100-1600.
10. One Lecturer in Preventive & Social Medicine, Lady Hardinge Medical College & S.K. Hospital, New Delhi.
Pay & NPA: Same as in item 7 above. Age: Not exceeding 45 yrs. EQ: (i) A recog medical qual. (ii) Post-grad deg quals in Preventive & Social Medicine. (iii) 3 yrs exp as Registrar/Tutor/Demonstrator in the concerned speciality in a Medical College/Teaching Instn.
11. One Surgeon, Regional Leprosy Trg Instt, Aska (Orissa). (Resvd for ST, failing for SC, failing both unresvd). The ST candidates who have already applied in response to Commission's earlier Advt. No. 9, item No. 1, published on 27.2.1982 need not apply again.
Pay & NPA: Same as in item 7 above. Age: Not exceeding 45 yrs. EQ: (i) A recog medical qual. (ii) Post-grad quals in Surgery-General. (iii) 3 yrs work in a respons position in the concerned speciality.
MINISTRY OF FINANCE
12. Three Regional Dirs, National Savings (Senior), National Savings Orgn. (1 post resvd for SC).
Pay: Rs. 1100-1600. Age: Not exceeding 40 yrs. EQ: (i) 2nd Cl Master's deg or eqv. (ii) 5 yrs exp of public relations work or exp in a respons capacity in a large commercial, Govt. or Semi-Govt. Orgn. Promotion Prospects: As Dy Savings Commissioner in the scale of Rs. 1300-1700.
MINISTRY OF HOME AFFAIRS
13. Eleven Tech Offcrs (Wireless Telecommunication/Electronics). (2 posts resvd for SC & 1 for ST).
Pay: Rs. 700-1300. Age: Not exceeding 35 yrs. EQ: (i) 2nd Cl deg in Electronics Engg or Electronics & Communication Engg or Telecommunication Engg or eqv. OR 2nd Cl M.Sc. or M.Tech. deg in Radio Physics & Electronics or eqv. OR 2nd Cl deg with wireless as a special subject or eqv. (ii) 3 yrs exp of res dev or maintenance in an Orgn concerned with Electronics or Telecommunication Engg
14. Four Asstt Tech Offcrs (Electronics). (1 post resvd for SC & 1 post each resvd for SC & ST, failing unresvd).
Pay: Rs. 650-1200. Age: Not exceeding 30 yrs. EQ: (i) 2nd Cl deg in Electronics Engg or Electronics & Communication Engg or Telecommunication Engg or eqv. OR, 2nd Cl M.Sc. or M.Tech. deg in Radio Physics & Electronics or eqv. OR 2nd Cl M.Sc. deg with Wireless as a special subject or eqv. (ii) 2 yrs exp in design res & dev work in Telecommunication Engg.
MINISTRY OF RAILWAYS
15. One Lecturer (Metallurgy) in the Indian Railways Instt of Mech & Elect Engg, Jamalpur. (Resvd for ST, failing for SC).
Pay: Rs. 700-1300. Age: Not exceeding 40 yrs. EQ: (i) Deg in Metallurgy/Metallurgical Engg or eqv. (ii) About 3 yrs teaching exp. Other conditions: Selected candidate will have to undergo medical exam before apptt. Selected candidate will be required to pass Hindi exam of the prescribed standard within 2 yrs of his apptt. In all other matters not specially mentioned here he will be governed by the provisions of the Indian Railway Estt Code & extant orders as amended from time to time. Selected candidate will be eligible to get free railway passes & PTOs in accordance with rules in force from time to time.
MINISTRY OF RURAL RECONSTRUCTION
16. Two Asstt Marketing Offcrs (Group II), D'te of Marketing & Inspection. (Resvd for ST).
Pay: Rs. 550-900. Age: Not exceeding 35 yrs. EQ: A deg in Veterinary Sc or eqv. Promotion Prospects: Eligible to the post of Marketing Offcr (Group II) in the scale of Rs. 650-1200.
MINISTRY OF SOCIAL WELFARE
17. Three Sr Res Investigators, National Instt of Social Defence. (1 post resvd for SC, failing unresvd)
Pay: Rs. 550-900. Age: Not exceeding 30 yrs. EQ: (i) 2nd Cl Master's deg in Social Work or Sociology or Criminology or Social Anthropology or eqv with specialisation in Criminology or Correctional Work. OR 2nd Cl deg & a post-grad deg or dip in Criminology or Correctional Work or eqv. (ii) 2 yrs res or investigation exp in the field of Social Defence or allied subjects.
18. One Dir, National Instt for the Visually Handicapped, Dehradun.
Pay: Rs. 2000-2500. Age: Not exceeding 50 yrs. EQ: A person of eminence in the Special Education and/or rehab of the visually handicapped having considerable exp in the line, of which 7 yrs shd be in teaching/admn of an Instn for the education or rehab of the visually handicapped.
MINISTRY OF LABOUR
19. One Dy Dir of Trg/Vice-Principal, Central Trg Instt for Instructors, D.G.E. & T. (Resvd for ST).
Pay: Rs. 1100-1600. Age: Not exceeding 45 yrs. EQ: (i) Deg in Mech Engg/Technology or eqv. (ii) About 5 yrs exp subsequent to graduation in a supervisory capacity in a workshop or factory or concern of repute engaged in production or in teaching in recog tech Instt. (iii) Administrative exp. Promotion Prospects: As Jt. Dir of Trg in the scale of Rs. 1300-1700 after 5 yrs service.
POSTS & TELEGRAPHS DEPTT (CIVIL WING)
20. Six Architectural Asstts. (3 & 2 posts resvd for SC & ST respectively, failing unresvd & 1 post resvd for ST, failing for SC, failing both unresvd).
Pay: Rs. 550-900. Age: Not exceeding 30 yrs. EQ: Deg in Architecture or eqv. Promotion Prospects: As Asstt Architect (scale Rs. 650-1200).
EMPLOYEES STATE INSURANCE CORPORATION
21. Three Accounts Offcrs. (1 post Resvd for SC).
Pay: Rs 700-1300. Age: Not exceeding 40 yrs. Relaxable for Govt servants & employees of the ESI Corporation. EQ: Chartered or Registered Accountant with about 5 yrs exp in Govt or Semi-Govt Deptt or Corporation or Commercial Firm of standing or SAS passed Accountant with about 5 yrs exp in a respons position in a Govt or Semi-Govt Deptt.
22. One Ayurvedic Physician, New Delhi. (Resvd for SC).
Pay: Rs. 650-1200. Age: Not exceeding 40 yrs. Relaxable for Govt servants & employees of ESI Corporation. EQ: (i) Deg or Dip in Ayurveda. (ii) 5 yrs exp in the profession incl 2 yrs exp in a recog Ayurvedic Hospital.
CENTRAL WATER COMMISSION
23. One Asstt Res Offcr (Scientific Chemistry Group). (Resvd for ST).
Pay: Rs. 650-1200. Age: Not exceeding 35 yrs. EQ: M.Sc. deg in Chemistry or eqv.
DELHI ADMINISTRATION
24. One Food & Nutrition Extension Offcr, Dev Deptt.
Pay: Rs. 650-1200. Age: Not exceeding 30 yrs. EQ: (i) Master's deg in Organic Chemistry/Bio-Chemistry or Deg in Food Technology/Chemical Engg or eqv. (ii) 2 yrs res and/or pract exp in the field of Food. Processing, Food Technology, Nutrition & Applied Nutrition.
DADRA & NAGAR HAVELI ADMINISTRATION
25. Three Medical Offcrs, Medical Deptt, Silvasa.
Pay: Rs. 650-1200 + NPA at the following rates: 1 to 8 stages Rs. 150, 9 to 13 stages Rs. 200, 14 to 16 stages Rs. 250 p.m. Age: Not exceeding 30 yrs. EQ: (i) A recog medical qual. (ii) Completion of compulsory rotating internship.

ABBREVIATIONS
Deg—Degree
EQ—Essential Qualifications
indef—Indefinitely
Pmt—Permanent
Quals—Qualifications
Resvd—Reserved
Res—Research
SC—Scheduled Castes
ST—Scheduled Tribes
Temp—Temporary

CLOSING DATE FOR RECEIPT OF APPLICATIONS: 19.4.1982
(3.5.1982 for candidates abroad and in the Andaman & Nicobar Islands, Lakshadweep, States/Union Territories in the North-Eastern region, Ladakh Division of J & K State & Sikkim).

- For application forms, write to Secretary, Union Public Service Commission, New Delhi-110011 with unstamped self-addressed envelope (23 x 10 cms) giving name of posts, item & Advt number or obtain from counter of (a) UPSC, New Delhi, on working days

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు: 1938 – 1972

గంటల పంచాంగం

శ్రీ దుర్మతినామ సం. ఫాల్గుణ బహుళ దశమి
1982 వ సం. మార్చి 20 శనివారం బహుళ దశమి పా. 4.24,
ఉత్తరాషాఢ రా. 12.26, వర్జ్యం ఉ. 6.54 ల 8.39 కు.
వర్జ్యం రా. 4.43 ల
1982 వ సం. మార్చి 21 ఆదివారం బహుళ ఏకాదశి పా. 5.44,
శ్రవణం రా. 2.05, శేషవర్జ్యం 6.24 కు.

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబునకుఁగల దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథములు వెల్మన్.
(మహాభారతము)

శ్రీ దుర్మతినామ సం॥ ఫాల్గుణ బహుళ దశమి శనివారం

అస్సాంలో రాష్ట్రపతి పాలన

కేరళలోవలెనే అస్సామ్‌లోకూడా కాంగ్రెస్ (ఇందిర)పార్టీ ఏర్పాటుచేసిన మంత్రివర్గం నిలవలేకపోయింది. శ్రీ గోగోయి విశ్వాసరాహిత్య తీర్మానాన్ని ఎదురుకొనకుండానే రాజీనామా ఇచ్చేశారు. అస్సామ్ రాష్ట్రపతి పాలన కిందికి వచ్చేసింది. ఇక శాసనసభకి ఎన్నికలు జరగాలి. ఇవి సక్రమంగా జరిగి, అక్కడ నాలుగు రోజులపాటు నిలిచే ప్రభుత్వం ఏర్పడగలదని ఆశించాలి. అస్సామ్‌లో కొంతకాలంగా నడుస్తున్న ఉద్యమాన్ని కాదని ఎవరూ ఏమీ చెయ్యలేరు. భారతదేశంలో తక్కిన రాష్ట్రాలలో అమలులో ఉన్న కొన్ని నిబంధనలు ప్రాంతాలకి సంబంధించినవి. ఆంధ్రప్రదేశ్‌లో ఇటువంటివి ఉన్న సంగతి జగద్విదితం. కాశ్మీరు దేశంలో దేశంగా చెలామణి అవుతోంది. మహారాష్ట్రలో నయితం ప్రాంతాలమీద ఆధారపడే నిబంధనలు కొన్ని ఉన్నట్లు తెలుస్తుంది. వీటిని గురించి పట్టించుకొననివారు అస్సామ్ విషయంలో మాత్రం భారతదేశంలో అన్ని రాష్ట్రాలలోనూ అందరికి సమానమయిన అవకాశాలు ఉండాలని నీతిబోధనలు చేస్తూ వుంటారు. అస్సామ్‌లో భాషాసమస్యతోపాటు మత సమస్య కూడా తీవ్ర రూపం దాల్చినదని చెప్పబడుతూ వుంటుంది. ఇటీవలే తమిళనాడులో క్రైస్తవులకి, హిందువులకి పోట్లాటలు జరిగాయి. ఈ యథార్థాన్ని అన్ని పత్రికలూ దాపరికంలేకుండా వెల్లడించాయి. హిందువులకి, మహమ్మదీయులకి మధ్య వచ్చే పేచీలని గురించి ఇంత నిర్మొహమాటంగా రాసేందుకు వీలులేదని భావించాలి. అస్సామ్‌లో కనీసం కొన్ని దశాబ్దాలుగా జరుగుతున్నదంతా నేటి పరిస్థితులకి దారితీసింది. కేంద్రప్రభుత్వంవారు నిర్ణయాలు ఏమీ తీసుకొనలేకపోయినప్పటికి అస్సామ్ ఉద్యమకారులతో బేరాలు జరుపుతూనేవున్నారు. ముందు ముందు అస్సామ్ సమస్య మరింత చిక్కుపడే అవకాశాలు ఉన్నాయి. ఎన్నికల సన్నాహాలతో పాటు అస్సామ్‌సమస్య పరిష్కారంకోసం ప్రయత్నాలు సయితం ప్రారంభం కావాలి.

రైల్వే విద్యుదీకరణ పథకం

విజయవాడ, బలార్షా మధ్య విద్యుచ్ఛక్తితో నడిచే రైలు బండి ఏర్పాటులు రద్దుఅవుతున్నాయన్నవార్త ఈ మధ్యనే వెలువడింది. ఈ పథకానికి రు. 75కోట్లు కేటాయింపబడినాయి. దీనిని రద్దు చేసి మిగిలేధనాన్ని ఇంకొకచోట ఎక్కడో దానిని ఖర్చుచేద్దామని రైల్వేబోర్డు అనుకున్నారుట. విజయవాడ–బలార్షా లైను విద్యుదీకరణం పథకం రద్దు అయితే కొన్నివందలమంది ఉద్యోగాలు పోయేవి. దీనినిగురించి కొంత సంచలనం చెలరేగింది. రైల్వేవారు తలుచుకుంటే ఇటువంటి వారికి వేరే ఉద్యోగాలు ఇప్పించగలరు కాని విద్యుదీకరణం పథకం రద్దుకావటంలేదని హామీ ఇచ్చారు. ఈ హామీని రైల్వేమంత్రి శ్రీ సేఠీ ఫోను ద్వారా ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రికి ఇచ్చారుట. విజయవాడ–బలార్షా కరెంటు లైను కాజీపేటమీదుగా వెడితే కాజీపేట–హైదరాబాదుల మధ్య లైను సంగతి తేలటంలేదు. విజయవాడ–హైదరాబాదులమధ్య రవాణా చాలా ఎక్కువగా ఉంటుంది. ఈ నగరాల మధ్య బస్ సర్వీస్‌లు ఎన్నో ఉన్నప్పటికి సరయిన రైలు సర్వీస్ లేదనే అనాలి. ఎక్స్‌ప్రెస్ పేరుకల బళ్లు కొన్ని నీటి మధ్యదూరం ప్రయాణం చెయ్యటానికి చాలా వ్యవధి తీసుకుంటున్నాయి. గోదావరి, కోణార్క్, మదరాసు ఎక్స్‌ప్రెస్‌లు సుమారుగా వేగంగానే వెడుతున్నాయి కాని కృష్ణా, గోల్కొండ ఎక్స్‌ప్రెస్ బళ్లు నడిచేతీరు సంతృప్తికరంగా లేదు. సుమారు రెండువందలమైళ్లు ప్రయాణం చెయ్యటానికి ఎంతోకాలం పట్టనవసరంలేదు. తగిన ఏర్పాటు చేస్తే తేలికగా అయిదుగంటలలో (ఆలస్యాలు లేకుండా) ఈ ప్రయాణం పూర్తిచెయ్యవచ్చు. రైల్వే అధికారులు ఈ విషయమయి శ్రద్ధ తీసుకొనాలి. రాష్ట్రప్రభుత్వంవారు సయితం మరింత శ్రద్ధ తీసుకొనవలసి వుంటుంది. రైల్వేవ్యవహారాలు పరిశీలించేందుకు రాష్ట్రంలో ప్రత్యేకమయిన ఏర్పాటులు అవసరం అనిపిస్తుంది. భారతదేశంలోని రైల్వేసంస్థ చాలాపెద్దది. దీని నిర్వహణలో వికేంద్రీకరణం ఉండితీరాలి. వికేంద్రీకరణంతోపాటు రాష్ట్రాల బాధ్యతలుకూడా అధికం కావాలి. ఆంధ్ర ప్రదేశ్‌లో కాంగ్రెసు (ఇందిర) పార్టీకి ఇంత బలంఉన్నందుకు ఇక్కడ అభివృద్ధి విషయంలో అశ్రద్ధకి అవకాశమే ఉండరాదు.

రైతుకు కొత్త నేస్తం ట్రాక్టరు

మన దేశ ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయ రంగం ఈనాటికికూడాఅత్యధిక ప్రాముఖ్యం వహిస్తున్నది. దీనికి తగినట్లుగా వ్యవసాయరంగం ఆధునికరించడం కూడా ముఖ్యం. అధునిక దశలో పయనిస్తున్న మన వ్యవసాయ రంగంలో ట్రాక్టరు ప్రముఖ పాత్ర వహిస్తున్నది. మన పరిశ్రమల రంగంలో మోటారు కార్లకంటె ట్రాక్టర్లు ఎక్కువ సంఖ్యలో ఉత్పత్తి అవుతున్నాయి. ఇదానికిఇది సంతోషించదగ్గ విషయం. 1970–77వ సంవత్సరంలో 36వేల ట్రాక్టర్లు ఉత్పత్తి అయితే 1979–80సంవత్సరంలో 61వేల ట్రాక్టర్లు ఉత్పత్తి కావడం విశేషం అయినప్పటికి ట్రాక్టర్లు రైతుల అవసరాలకు చాలడం లేదు.

రైతులఅవసరాలనుబట్టి ట్రాక్టర్లు కూడాన్నూ బజారులో దొరుకుతున్నాయి. ట్రాక్టర్లను కొనడానికి బ్యాంకులనుండి రుణ సదుపాయం లభిస్తున్నది. వ్యవసాయ రంగపు ఎదునికీకరణలో ట్రాక్టర్ల పరిక్రమ భవిష్యత్తు రాలా వరకు ఆధారపడి ఉంది. మన దేశంలో పంజాబ్, కోస్తా తమిళనాడు ప్రాంతాలలోనే ట్రాక్టర్లవినియోగం అధికంగా ఉంది. ముఖ్యంగా భూమిని దున్నడానికి వ్యవసాయక ఉత్పత్తుల రవాణాకు మాత్రమే ట్రాక్టర్లు ఎక్కువగా ఉపయోగపడుతున్నాయి.

ప్రతి రైతుకు ఈ ట్రాక్టరు కొనగల శక్తి మన దేశంలో లేదు. రైతుకు బాగా ఉపయోగపడగల ట్రాక్టరు ధర 1977లో రు. 63,000 ఉన్నదని అంచనాల ప్రకారం తెలుస్తున్నది. ఈ లెక్కన మనదేశంలో రైతుకు ట్రాక్టరు కొనుగోలు చేయడం కష్టతరంగా ఉన్నది. ప్రపంచ అభివృద్ధి సంస్థ తెలియజేస్తున్న వివరాల ప్రకారం జపాన్‌లో ఒకహెక్టారు వరి పండించగల పొలం ఉన్న రైతు ట్రాక్టరు కొనుక్కోగలిగితే మనదేశంలో 29 హెక్టార్లు వరిపంట పండించేపొలం ఉన్న రైతుకు మాత్రమే ట్రాక్టరు కొనగల శక్తి ఉంటున్నది. అమెరికాలో 6 హెక్టార్లు, ఇండోనేషియాలో 12 హెక్టార్లు, ఫిలిప్పీన్స్‌లో 23 హెక్టార్లు థాయిలాండ్‌లో 37హెక్టార్లు వరిపంట పండించే పొలంగల రైతులు మాత్రమే ట్రాక్టరు కొనుగోలు చేయగలరు. థాయ్‌లాండ్ తప్ప మిగిలిన దేశాలతో పోలిస్తే మన దేశంలో రైతు పరిస్థితి అధ్వాన్నంగా ఉన్నది. అంతేకాకుండా హెక్టారు పొలంలో ధాన్యం దిగుబడి జపాన్‌లో 6.2టన్నులు, అమెరికాలో 4.9 టన్నులు, ఇండోనేషియాలో 2.8 టన్నులు, ఫిలిప్పీన్స్‌లో 2టన్నులు ఉండగా మన దేశంలోకూడా 2 టన్నులు మాత్రమే ఉన్నది.

ముఖ్య విషయమేమిటంటే రైతు పండించిన పంటకు భారతదేశంలోకంటె జపాన్, అమెరికావంటి దేశాలలో ఎక్కువ ధరలున్నాయి. ఎద్దుధర టన్నుకు హెక్టారు మీద ఆదాయం ఈ క్రింది విధంగా ఉన్నాయి.

దేశం	1977లో ఎద్దుధర టన్నుకు రూ.లలో	హెక్టారుమీద ఆ రూ.లలో
జపాను	10,010	62,060
అమెరికా	2,080	10,190
ఇండోనేషియా	1,810	5,070
ఇండియా	1,080	2,160
ఫిలిప్పీన్స్	1,380	2,680
థాయిలాండ్	940	1,690

పై లెక్కల ప్రకారం మన దేశంలోని రైతు 29 హెక్టార్ల వరి పంట పండగల పొలం ఉంటేగాని ట్రాక్టరు కొనుగోలు చేయలేడన్నితెలుస్తున్నది. అంటే మన దేశంలో సామాన్య రైతులే కాకుండా మధ్యతరగతి వారు కూడా ట్రాక్టరు కొనలేని స్థితిలో ఉన్నారు.

అయినప్పటికీమనవ్యవసాయరంగంలో పూర్తిగా ట్రాక్టరు వినియోగంకూడా అంత శ్రేయస్కరం కాదు.

నిరుద్యోగులకు వ్యవసాయరంగంలో ఎక్కువ ఉపాధి సౌకర్యాలు కల్పించాలన్న ఉద్దేశ్యంతో ట్రాక్టరునువినియోగించడం కూడాఅనుకూలంగాఉండదు. మామూలు వ్యవసాయంలోకంటె, ఉత్పత్తులు, ఉత్పాదక శక్తి, ఆదాయాలు, కార్మిక వేతనాలు గణనీయంగా పెరుగుతాయి. ట్రాక్టరు ఉత్పత్తిదారులు పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, గుజరాత్ మరియు మహారాష్ట్ర రాష్ట్రాలలో 815వ్యవసాయ క్షేత్రాలలో నిర్వహించిన పరిశీలనలలో పై విషయం వెల్లడయింది.

వ్యాపార ప్రాతిపదిక దృష్ట్యా దుక్కి టెడ్ల శ్రమను వ్యవసాయానికి వాడటం లాభదాయకంగా కనిపించదు. పొలాన్ని దుక్కి దున్ని, విత్తటానికి తయారు చేసే దగ్గర నుండి పండిన పంటను, మేతను ఇంటికి చేర వేయటం వరకు దుక్కి టెడ్లు చేస్తాయి. ఇతర కుటుంబ అవసరాలకు ఎండ్లు లాగడం ద్వారా ఇవి రైతులకు సహాయపడతాయి. అలాంటప్పుడు పనుకారు, మధ్య తరగతి రైతులు అధికంగా దుక్కి టెడ్లమీద ఆధారపడతారు. కాబట్టి పనుసాకారు మధ్య తరగతి రైతులను కూడా దృష్టిలో ఉంచుకొని కార్మిక శక్తికి, ఎడ్ల బలానికి సమానమైన ప్రాధాన్యత ఇవ్వాలి.

దేశంలోని మొత్తం ట్రాక్టర్లలో మూడింట రెండు వంతుల ట్రాక్టర్లు పంజాబ్, హర్యానా, పశ్చిమ, ఉత్తర ప్రదేశ్ ప్రాంతాలలో ఉన్నాయి. ఈ రాష్ట్రాలలో వ్యవసాయాభివృద్ధి ఎంతో గొప్పగా జరుగుతున్నది. సాధారణ వ్యవసాయంలోకూడా కొన్నిరకాలుఉన్నాయి. వ్యవసాయ రంగాన్ని యాంత్రీకరణచేసి అధునికరించే విషయంలో దేశ అవసరాలకు తగినట్లుగాలేక విరుద్ధమైనవైన విధానాన్ని అవలంబించాలి. మన వ్యవసాయ రంగంలో యంత్రాలను,అధునిక పద్ధతులను ప్రవేశపెట్టవలసినఅవసరం ఎంతైనా ఉంది.

— కరెడ్ల వేణుకృష్ణ

గురజాడవారి "కన్యాశుల్కం"లో బాష

విశాఖాంధ్ర సాహితి సంస్కృతి సమావేదిక ఆధ్వర్యంలో బరంపురమందు జరిగిన ఒడియా తెలుగు రచయితల సాహిత్య సమ్మేళనంలో, డాక్టరు పురి పండ ఆప్పలస్వామి "కన్యాశుల్కం వంటి నాటకం యావద్భారత దేశ సాహిత్యంలో లేదు" అన్నట్లు ఆంధ్రపత్రిక (మార్చి 11) లో పడ్డది. పైకి అతిశయోక్తిగా, సోత్కర్షగా అనిపించినా, ఇందులో వాస్తవం ఉందని నేను నిజమనిస్తున్నాను. కన్యాశుల్కంలో ఇంగ్లీషు భాష ఉందనే విమర్శకు, కాళిదాసు, శ్రీహర్షుని నాటకాలనుండిఉదాహరణలు ఇచ్చి, పాత్రోచిత భాషను గురజాడ వారు వాడారన్నారు శ్రీ పురిపండవారు.

కన్యాశుల్క భాష గురించి చెప్పాట అవసరం. కన్యాశుల్క నాటకంలో గురజాడ వాడింది పాత్రోచిత భాషకాదు. కాని నజీవభాష, సహజభాష. వీటి భేదం వివరిస్తాను. పాత్రోచితభాష, కవి పాత్ర చేత మాట్లాడించే భాష. సహజభాష, పాత్ర తానే స్వంతంగా మాట్లాడేభాష. మనకు నచ్చిన భాషలో కాక వేరే భాషలో మాట్లాడలేమో అది సహజ భాష. సుందరకాండలో సీతను చూచి ఆమె మనిషివలె వుండేది గ్రహించి, మానవభాషలో మాట్లాడుతాను అంటాడు హనుమంతుడు. ఇతడు తొమ్మిది వ్యాకరణాలు బట్టి వచ్చినాడు. కన్యాశుల్కనాటకంలో గిరీశం ఏదుటి మనిషి హోదాను బట్టి భాషను మారుస్తాడు. జీవితంలో మనం అట్లే కదా చేసేది! దీనిని అన్యపాత్రోచిత భాష కంటే హేయంగా బూతులు మాట్లాడుతాడు. ఈపాత్రకిట్లే మాట్లాడడానికి వచ్చేది. అది అపాత్రసహజభాష. గిరీశం బోడి రుమక్కలు నేర్చినవాడు. ఇంగ్లీషు శబ్దాలు కూయకుండా మాట్లాడలేడు. అదివాని సహజ భాష. నాటకంపాత్రలన్నీ మధురవాణి భాషలో వచ్చిన అద్భుతమైన్రు గమనించండి. గురజాడకు సమఖాలికుడైన టాల్‌స్టాయి రష్యన్‌భాషలో "సమరం – శాంతి" అనే బృహన్నవల వ్రాసినాడు. అనవలలోని చాలా పాత్రలు ఫ్రెంచి భాషలో మాట్లాడుతాయి. ఎందుకు? ఆనాటిసంఘంలో అటువంటి పాత్రలు ఫ్రెంచి భాషలో మాట్లాడేది సహజం కాబట్టి టాల్‌స్టాయి ఫ్రెంచిభాషను వాడినాడు. అటువంటి సంవిధానమే గురజాడదికూడ. గురజాడ విశ్వరచయితల తరంగ దైర్ఘ్యంలో వుంటాడు. పాత్రోచితభాషా ప్రయోగం కంటెనూ సహజ భాషా ప్రయోగం కష్టతరం మిష్టం. అందుకే కన్యాశుల్కనాటకం వంటి నాటకం లేకుండేది. భీమసేనుని గురించి బకాసురుడన్న మాటలలో చెప్పవలెనంటే "సినిబావనేలు".

— సర్దేశాయి తిరుమలరావు.

తెఱలు

అసభ్యవస్త్ర ధారణ

ఆర్యా, 2–3–82 తేదిగల పత్రికలలో "వనితావాణి" శీర్షికలో ప్రచురింపబడిన ఆర్. సావిత్రిగారు వ్రాసిన "అసభ్య వస్త్ర ధారణ" అనే అంశం క్రింద "స్త్రీలు కరాటే నేర్చుకోవాలి" అని దానిపై విమర్శన చదివాను. అది చాలా హాస్యాస్పదముగా ఉంది. 'కరాటే' నేర్చుకుంటే ఏ మగాడు అమెని పెళ్లి చేసుకుంటాడు? అని ఆమె వ్రాశారు. కరాటే నేర్చిన ఆడది అంటే ఆమె దృష్టిలో చెడిన ఆడది అనే అభిప్రాయమా? కరాటే నేర్చిన ఇద్దర్ని అయితే ఎదుర్కొనే వచ్చు కాని పదిమంది వెంట పడితే ఏం చేయాలి? అని వ్రాశారు. కనీసం ఇద్దర్ని అయినా ఎదుర్కొనే ధైర్య సాహసాలు ఉంటాయి కదా! కరాటే నేర్చుకుంటామని అంటే పెద్దలు ఒప్పుకుంటారా అని వ్రాశారు. దాని సమాధానం మంగళగిరి 24 తారీఖు "వనితావాణి" శీర్షిక చదవండి. ఇతరులను ఆకర్షించే విధముగా అసభ్య వస్త్ర ధారణ చేయరాదు అన్నారు. ఈనాడు స్త్రీలపై జరుగుతున్న అత్యాచారాలకు కారణము 'అసభ్య వస్త్ర ధారణ' అని అర్థమా? స్త్రీలు అన్ని రంగములలోను ముందడుగు వేయాలని ఆశపోలలో ఈలాంటి వ్యాసాలు రాసి స్త్రీని బలహీనురాలుగాను, పరికి వాళ్లగాను చేయవద్దని సావిత్రిగార్కి మనవి చేసుకుంటున్నాను.

ఎమ్. జ్యోతి 165, రంగరా జపురం రోడ్డు,కోడంబాకం, మద్రాసు–24.

వన్నియ కులస్తులు

ఆర్యా, ఆంధ్రప్రదేశ్‌లో చిత్తూరు జిల్లాలో చెప్పుకుబడిన వర్ణములు వన్నియ కులస్తులు 50 శాతము కంటె ఎక్కువగాఉన్నారు. పూర్వము నుండి ఈ కులస్థులు కడు బీదరికము తోనే కూలి జీవనాధారము జరుపుతున్నారు. ఈ కులములో పుచ్చుకైనా మిగిలినవారు లేరు. ఈ కులమును ఒక్కొక్క ప్రాంతమున ఒక్కొక్క విధముగా పిలువబడుచున్నారు.

1. వన్నియ, క్షత్రియ 2. అగ్నికులక్షత్రియ (అందులో నిధగవులు) (ఎ) వన్నియ (బి) గౌండర్ (సి) వాయికర్ (డి) వల్లి (ఇ) వల్లరెడ్డి (ఎఫ్) వల్లి కాపు (జి)వన్నియరాపు(హెచ్)వన్నియరెడ్డి.

పై ఇత్యాదిపేర్లతో ఈ కులములు పిలువబడుచున్నవి. వీటిలో మొదటి ఎ. బి. సి. వాటిని మన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వెనుకబడిన వర్గములో చేర్చియుండలేదు. దీనివల్ల ఈ వర్గములోని వేలాదిమంది బీద విద్యార్థులు ప్రభుత్వ సౌదుమును కోల్పోయారు. తమిళనాడు ప్రభుత్వము కూడ ఈ బీదవర్గములను వెనుకబడిన వర్గములో చేర్చియున్నారు. మన రాష్ట్రము మద్రాసు రాష్ట్రములో కలిసి యున్నపుడు కూడ ఈ కులములను వెనుకబడిన వర్గములో చేర్చియున్నారు. అట్టి బీద కులములను మన ప్రభుత్వమువారు వెనుకబడిన వర్గములో చేర్చక పోవుట కడు శోచనీయము. ఈ విషయమై ప్రభుత్వమున కెన్ని మహజర్లు పంపినను కూడ ఫలితములు లేకపోయినవి. 1979 వ సంవత్సరము మన ప్రభుత్వ వెనుకబడిన కమిషను చిత్తూరునకు వచ్చినపుడు ఈ వర్గములో చేర్చుటకు సమ్మతించియున్నారు. కాని ఈనాటి వరకు వాటిని గురించి ప్రస్తావించలేదు.

వి. మునిరత్నం నాయుకర్, ప్రెసిడెంటు, చిత్తూరుజిల్లా వన్నియరుకుల క్షత్రియ సంఘం, మం డివిధి, చిత్తూరు.

అనుచితం

ఆర్యా! ఇటీవల మన రాష్ట్ర విద్యాశాఖ ఉప మంత్రివర్యులు శ్రీ ఆళ్వార్ దాసీగారు ప్రం॥పేటు కళాశాలల్లో కాపిటేషన్ ఫీజు వసూలు చేయడం తప్పుకాదని ప్రకటించడం ఆశ్చర్యకరమైన విషయం. ఈ కాపిటేషన్ ఫీజు విషయమై వివిధ మంత్రులు వివిధ రకాల అభిప్రాయాలను వ్యక్త పరచుచున్నారు. ఆంధ్రా ముఖ్యమంత్రి శ్రీ అంజయ్యగారు, వారు పరస్పర విరుద్ధమైన ప్రకటనలు ఇదివరలో విన్నవి చేసియున్నారు. ఇపుడు తిరిగి శ్రీ ఆళ్వార్ దాస్‌గారు కంకణం కట్టుకున్నారు. 'సమస్త నిర్ణయాలు' రాష్ట్రపతి ఆమోదం పొందిన తరువాత కాపిటేషన్ ఫీజు వసూలు రాబోదని శ్రీ అంజయ్య వప్పుకున్నారు. అయితే ఎలా వసూళ్లు ఎందుకు తలెత్తింది?

కె. అప్పలనాయుడు, లక్చరరు, రాజా అర్. ఎం. అర్. కె. రంగారావు కళాశాల, పార్వతీపురం (విజయనగరం)

రు. 610 కోట్ల పెట్టుబడితో రాష్ట్ర వార్షిక ప్రణాళిక

(1 వ పేజీ తరువాయి)

మంచినీటి సరఫరా

గ్రామీణ మంచినీటి సరఫరాకువచ్చే ఏడాది రూ. 18.7 కోటు కేటాయించబడింది. దీనిప్రకారం 165 గ్రామాలకు కుళాయిలద్వారా మంచి నీటి సరఫరా జరుగుతుంది. బావుల త్రవ్వకానికి రూ. 30 లక్షలు కేటాయించారు. గ్రామ ప్రాంతాలలో గృహ నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.

కుటుంబ సంక్షేమం

వైద్య ఆరోగ్య కార్య క్రమాలకు రూ. 12 కోటు కేటాయించబడింది. కుటుంబ సంక్షేమం, మలేరియా, మైలేరియా, కుష్టు మొదలైన వ్యాధుల నివారణకై కేంద్ర సహాయ పథకాలకు రూ. 24 కోటు కేటాయించబడింది.

మారుగు దొడ్డు నిర్మాణంతో సహా, పరిసరాల అభివృద్ధి కార్య క్రమాల అమలుకు రూ. 3.3 కోటు కేటాయించబడింది.

కనీస వేతనాల అమలుకు పర్యవేక్షణకు అదనపు సిబ్బందిని నియమించడం జరిగింది.

స్త్రీ శిశు సంక్షేమానికి రూ.75 లక్షలు కేటాయించబడింది.

విద్యారంగం

పాఠశాల విద్యకు 1982–83లో రు. 7.57 కోట్లు కేటాయించబడింది. అదనంగా ఆరువందల ప్రాథమిక పాఠశాలలు, 4560 వాన్ ఫార్మల్ విద్యా సెంద్రాలు ఏర్పాటు అవుతాయి. ప్రాథమిక పాఠశాలల భవనాల నిర్మాణానికి రు. 50 లక్షలు కేటాయించబడింది. ప్రభుత్వ పాఠ్య గ్రంథాల ముద్రణాలయం విస్తరింపబడుతుంది.

రాష్ట్రంలో 9 లక్షల 93 వేల ఎకరాల భూములు భూమి పున్నటు లేకింది. ఇందులో 4 లక్షల 41వేల ఎకరాలు ప్రభుత్వం స్వాధీనం చేసుకొని, అందులో 3లక్షల 4 వేల ఎకరాలను, రెండు లక్షల మందికి పైగా పంపిణీ చేయడం జరిగింది.

వెట్టిచాకిరీ చేసే వారికి పునరావాసం కల్పించడానికి కేంద్ర సహాయ పాటాలో, కోటి 60 లక్ష రూపాయలు కేటాయించబడింది.

షెడ్యూల్డ్ కులాలు, జాతులకు వెనుకబడిన తరగతుల అభివృద్ధికి, ఎర్రమంజిల్ పంచవర్ష ప్రత్యేక ప్రణాళిక క్రింద రు. 50.8 కోట్లు కేటాయించగా, 1982–8 సంవత్సరంలో ఆ మొత్తం పెంచబడింది. వచ్చే ఏడాది కొత్తహాస్టళ్లు ప్రారంభించబడతాయి. బలహీన వర్గాలఇళ్లస్థలాలకు రు. 11 కోట్లు కేటాయించబడింది. షెడ్యూల్డ్ జాతుల వారికివచ్చే ఏడాది 40 కొత్త హాస్టళ్లు, 20ఆశ్రమ పాఠశాలలు, శ్రీశైలంలో ఒక గురుకుల పాఠశాలలు, ఏర్పాటు అవుతాయి.

వికలాంగుల సంక్షేమానికి రూ. 54.8 లక్షలు కేటాయించబడింది.

లఘుపరిశ్రమల అభివృద్ధి కి అన్ని జిల్లాలలో చిన్నతరహా పారిశ్రామికవాడలు ఏర్పాటు చేయాలని సంకల్పించబడింది. భారీ పరిశ్రమల అభివృద్ధిలో కూడా రాష్ట్రం దేశంలో తృతీయ స్థానంలో ఉంది.

చేనేత పరిశ్రమకు వచ్చే ఏడాది రూ. 3.93 లక్షలు కేటాయించబడింది. వచ్చేఏడాది లక్ష ఎకరాలలో మల్బరీ తోటలు పెంచబడతాయి.

ప్రభుత్వరంగం సంస్థల సామర్థ్యాన్ని పెంచేందుకు కృషి జరుగుతోంది. గ్రామీణ కేంద్ర ఇరుప్రక్రింద రోడ్ల నిర్వహణకు రెండు కోట్ల రూపాయలు కేటాయించబడినవి.

టి. వి.లో ప్రదర్శించే సినిమాల ఎంపికకు కొత్త పద్ధతి

న్యూఢిల్లీ, మార్చి, 19:

దేశంలోని వివిధ దూరదర్శన్ కేంద్రాలలో ప్రదర్శించే సినిమాలను ఎంపికచేసే కొత్త పద్ధతిని గురించి లోక్ సభలో మంత్రి శ్రీ వసంతసాఠే తెలియజేశారు.

అంతర్జాతీయ స్థాయిలో, జాతీయ స్థాయిలో లేక రాష్ట్రస్థాయిలో సినిమా అందుకున్న అవార్డులు, కథావస్తువు, సినిమాటిక్ విలువలు, వినోదం, సినిమా నిర్మింపబడిన సంవత్సరం. టి. వి. లో, వివిధ కేంద్రాలలో ఆ సినిమా ఎన్నిసార్లు ప్రదర్శింపబడిందీ ఇత్యాది విషయాలను దృష్టిలో పెట్టుకుని సినిమాలను ఎంపిక చేయడం జరుగుతుందని, ఇలా కొత్తపద్ధతి ప్రకారం ఎంపిక చేయబడిన సినిమాలు వచ్చేనెల నుండి టెలివిజన్‌లో ప్రదర్శింపబడతాయని మంత్రి చెప్పారు.

'రేస్‌కో' ఉద్యోగుల నిరాహార దీక్ష

కడప, మార్చి 19

రేస్‌కో ఉద్యోగులు [illegible] 13 నుండి [illegible] నిరాహారదీక్ష చేస్తున్నారు.

[illegible] తెలియజేశారు.

[illegible] వారు [illegible] కోవాలని లయన్స్ క్లబ్‌వారిని కోరారు. (శం)

మాదూరిసమస్య

ప్రతి శ్రీది మాదూరి సమస్య పంపిన వారందరికి ఒక నెల రోజుల పాటు ఆంధ్రపత్రికపంపుతాం. సౌకర్యాలు ట్టి విజయవాడ, హైదరాబాదు, విశాఖపట్నంలో పేపరుకటపంపగలము. ఈ సమస్య పోస్టు కార్డులోనైనా మాత్రమే వ్రాసి పంపాలి.

పెద్దవరం

మాగ్రామానికి బస్సు లేదు.
ఏ ఉషారాణి, కేర్ వి.ఎమ్., పెద్దవరం, సి. హెచ్. కె. పాలెం పోస్టు, నందిగామ తాలూకా, (కృష్ణా).

మిరాసిపల్లి

మా వూరిలో ప్రాథమిక బడికి భవనం లేదు. మా వూరిలో గ్రంథాలయంలేదు.
డి. రామలు, మునెయ్యగారి కుమారుడు, మిరాసిపల్లి, పనపర్తి తాలూకా, (వి. స.) 509 81.

ముద్దేవారిపల్లి

ఇక్కడ కరెంటుఉంది. విద్యుదీపాలు లేవు.
పద్దివట్లు సుబ్రహ్మణ్యం పంతులుగారు. రామానాయుడుగారి కువారుడు, ఎమ్మెల్యే వారిపల్లి, కె. కె. పేట పోస్టు, (ఎన్టూరు)

మద్రాసు రేసుల ఎంపికలు

మద్రాసు, మార్చి 19:

నగరంలో ఆదివారం జరిగే మద్రాసు పందాలకు ఎంపికలు:

మొదటి రేసు:

1. లాంగ్‌జాన్ 55
2. విలాసు 58స్పుర
3. అప్‌సెటడింగ్‌విలింగ్ 60

రెండవ రేసు:

1. జాన్‌బెర్రా 51
2. సాటిలాసీ 45స్పుర

మూడవరేసు:

1. వేణివోలు 60
2. రాయల్‌ఎండర్ 57స్పుర
3. సైడ్‌కిక్ 60

నాలుగవ రేసు:

1. గ్రేబెస్ట్ 59స్పుర
2. మాజిక్‌ఫ్లాష్ 52
3. మోడరన్‌స్టార్ 58

ఐదవ రేసు:

1. గ్రేఫెకెస్ 60
2. సిల్క్‌స్టాకింగ్ 52
3. కింగ్‌మెక్కో — 54
4. రిచ్‌గోల్డ్—అప్‌సెట్ — 53

ఆరవరేసు:—

1. క్లిప్‌క్రిస్పిసి — 52స్పుర
2. ఎరీసియం — 59స్పుర
3. సాన్‌రాయన్ — 57

ఏడవ రేసు:—

1. లబీనన్ — 55స్పుర
2. అబవుసిపిసియన్ — 60
3. బోర్డువె — 55

జాక్‌పాట్: 3, 4, 5, 6, 7 రేసులు.
ట్రిబుల్: 5, 6, 7 రేసులు.
ఒకటవ అసాల: 4వ రేసు.
రెండవ అసాల: 6వ రేసు.

ఫార్మసీ డిప్లొమా హోల్డర్ల విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 19:

విమా విభాగంలోని ఫార్మసీ అర్హత్వులలో డిప్లొమా పొందిన వారిని కూడా చేర్చాలని ఆంధ్రప్రదేశ్ ఫార్మసీ డిప్లొమా హోల్డర్ల సంఘం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

పై సంఘం వైద్య, ఆరోగ్యశాఖల మంత్రి శ్రీ ఎ. మదన్ మోహన్‌తో సమర్పించిన ఒక వినతిపత్రంలో ప్రమోషన్‌తదితర సర్వీసు విషయాలను పేర్కొన్నారు.

ఈ సంఘ సర్వసభ్య సమావేశం ఈ నెల 14వ తేదీన ఇక్కడ శ్రీ రహమతుల్లా ఆధ్యక్షతన జరిగింది. సంఘ ప్రధాన కార్యదర్శి పటాన ఉపాధ్యక్షులు శ్రీ ఎన్, గురుమూర్తి ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

సహకార బాంకుల ఎన్నికల్లో ఇం. కాం. విజయం

హైదరాబాదు, మార్చి 18:

జిల్లా సహకార కేంద్ర బ్యాంకుల అధ్యక్ష పదవులకు జరిగిన ఎన్నికల్లో సోమవారం రాత్రి వరకు తెలిసిన వివరాల ప్రకారం దాదాపు అన్నిపదవులు కాంగ్రెస్ (ఐ) గెల్చుకున్నదని రాష్ట్ర సహకార శాఖామంత్రి శ్రీ ఎమ్. అమరనాథరెడ్డి తెలిపారు.

ఇంకా ఏడు జిల్లా సహకార కేంద్ర బ్యాంకుల ఎన్నికల వివరాలు తెల్పడి కాపాడి వున్నదని లయన్స్ చెప్పారు.

టీవీలో ఈరోజు

"ఫాగున్"

సంగీత చిత్రం. నటీనటులు—ధర్మేంద్ర, మహాదేవన్ తదితరులు.

మంచిమాట

* వరకట్నం : ఆడదాని జీవితంలో అగ్నిధార వర్షింపజేస్తున్న రాక్షసి, మన సమాజం మారలేదనడానికి నిదర్శనం.
* వర్ణాంతర వివాహాలు :ఆదర్శాల్లో తప్ప ఆచరణలో అగుపడలేని దేవతా వస్త్రాలు. రాజకీయ ప్రాబల్య సముపార్జనకు మాత్రం దివ్యాస్త్రాలు.
* ప్రేమ వివాహాలు : 'స్వార్థమేవ జయతే' అన్నది నేటి కాలం నానుడి. వివాహాలు వ్యాపార స్వార్థపరత్వం. ప్రేమెక్కడుంది మనపిచ్చి గాని. . .
* నేటి వెలలు : చెప్పేయముంది. ఇంతిత్తె వటుండింత్తె. . .' అన్న పోతన పద్యం అక్షరాలా నిజమని పిస్తోంది.
* నేటి విద్య : విద్యార్థులు నేడు చదువుకొనడం లేదు. చదువు కొంటున్నారు. 'ధన మూల మిదం జగత్' అంతే!

పి. వసంతారెడ్డి, దుద్యాల.

* వరకట్నం : పుచ్చుకొనే వాడికి ఇచ్చుకునే వాడు లోకువ.
* వర్ణాంతర వివాహాలు : నాకు కిట్టవు.
* నేటి విద్య :— అవస్థల పాలయ్యే ఆడవారినుద్ధరింప జేసే అమృత కలశం.
* ప్రేమ వివాహాలు : వివాహం అయింతర్వాతే ప్రేమ ప్రసక్తి.
* నేటి రాజకీయాలు : సంక్షోభ భరితాలు.

వి. విశాలాక్షి, భీమవరం.



మార్చి 13 నుంచి 15వరకు ప్రకాశం జిల్లా ఒంగోలులో జరిగిన రెండవ ఒంగోలు జాతి పశుప్రదర్శనలో ఛాంపియన్‌గా వచ్చిన ఒంగోలు జాతి పశువులు : ఎడమనుండి కుడికి 1 రెండుపళ్ళ ఆవుపెయ్య, ఇది ప్రకాశం జిల్లా వోన్నపాలెం గ్రామ రైతు శ్రీ పోలినేని కృష్ణయ్యది. (2) ప్రదర్శన ఛాంపియన్‌గా ఎన్నికైన ఒంగోలు జాతి గిత్త. ఇది ప్రకాశం జిల్లా నూదివారిపాలెం గ్రామ రైతు శ్రీ గడ్డం వీరయ్యది.

కృష్ణంధ్రా కాండ

యామిజాల పద్మనాభ సౌజన్యం

67 వ సర్గ

బాహువేగ వణువేన
సారేణా హుత హో
సమాప్తన యుతులోకం
సవర్తత నదీనదన్ 12

నా భుజవేగముతో సముద్రాన్ని విగజిమ్మి కొండలతో, నదీనదాలతో సహా లోకాన్ని బలమయం చేస్తాను.

మమోరుజం మహవేగేన
భవిష్యతి సముత్థితః
సముచ్ఛ్రిత మహో గాహః
సముద్రో వరుణాలయః 13

నేను ఎగురుతూన్నపుడు నా ఊరువుల వలనూ పక్కలవల్లనూ పుటి సవేగానికి సముద్రం లోపలఉన్న మొసళ్ళు మొదలైన జలచరాలతో, వరుణుని నివాసభవనములో సహా అట్టడుగునుంచి క్రిందు మీదై కలతపడుతుంది.

పన్నగాశన మాకాశే
పతంతం పక్షి సేవితే
దైనతేయ మహాసత్త్వం
పరిగంతుం సహస్రశః 14

పక్షుల సంచారానికి అనువైన ఆకాశము మీద మహావేగముతో ఎగురుతూ పోయే గరుత్మంతుణ్ణి పట్టువిడువూ లేక అనాయాసంగా వెయ్యిమార్లైనా మటూ తిరిగివస్తాను.

తిదయాత్ర స్థితందీప్త
జ్వలితం రశ్మిమాలినం
అవస్థితి మాదిత్యం
అభిగంతుంసముత్సహే 15

ఉదయాద్రినుండి ఉదయించిన బాల భాస్కరుణ్ణి గాని, మధ్యాహ్నసమయాన మంటలు మండించే ప్రచండ కిరణుణ్ణి గాని అనుసరించి వెళ్ళి స్పృశించి నిరపాయముగా రాగలను.

తతోభూమి మసంస్పృశ్య
పునరాగంతుముత్సహే
సవేగేనైవ మహతా
భీమేన పన్నగర్భవా 16

అలాగే నేలకివచ్చి వెంటనే మహావేగముతో వెళ్ళి అస్తమయసమయములోఉన్న సూర్యుణ్ణి చేరి క్షణములో తిరిగివచ్చాను.

(సశేషం)

దినఫలం

20-3-1982 శనివారం
శక సం. 1903 ఫాల్గుణం- 29

* మేషం : భారీ వ్యాపారమయితే బలే బాగుండే దినం. వ్యతికా వ్యాపారమయితే అభివృద్ధి కలదు. కళారంగానుభవం కొందరకు ఏర్పడగల దినం.
* వృషభం : రాజకీయంగా కొందరకు, క్రీడావనిలో కొందరకు, రాజసీవధనం చేతికందకలుగుట ఖాయంగా చెప్పదగిన దినం.
* మిధునం : ధనరాబడిలో మీకు యిబ్బందిలేదు. చాలకాలంగా రావలసిన ధనం చేతికందగల దినం. మీతో సహకరింపగల మిత్రులు ఇంటికి రానున్నారు.
* కర్కాటకం : ఆదాయంలో ఏ మాత్రం లోపంలేదు. పోయినవస్తువులు దొరుకుటకు అవకాశంగల దినం. మీతో పోటీపడేవారు, వ్యాపార రంగాన తటస్థపడుతారు.
* సింహం : గ్రహించండి. ఆలస్యం ప్రకారం శ్రమిస్తే వ్యాపారంలో లాభదాయకదినం. మిత్రసహాయం లభించగల దినమే.
* కన్య : ఆరోగ్యంలో కొంచం లోపం ఏర్పడనున్నది. ఆయినవారి సంబంధం విషయమై ప్రయత్నించుటకు అవకాశంగల దినం.
* తుల : మీతో సహకరించి, నూతన వ్యాపారంలో భాగస్వాములుగా చేరేవారు ఒకరిద్దరుంటారు. వారివలన మేలే జరుగుతుందని భావించండి.
* వృశ్చికం : పెద్దలమూలాన, బంధువర్గీయులవలన, మిత్రబృందం వలన జరుగవలసినపనులు సుకరంగా ఏర్పడగలవు.
* ధనుస్సు: కొన్నివస్తువులు పోగొట్టుకొంటారు. వింత హుషారుగా ఉంటే అంతమంచిది. ప్రయాణాల్లో వింత జాగ్రత్తగా ఉంటే అంత మేలున్నది.
* మకరం : నూతనవిషయాలు తెలిసికొనుటకు, నూతనమిత్రులతో సంప్రదించుటకు, నూతనవస్తు, వస్త్రపేకరణకు అవకాశంగల దినం.
* కుంభం : నాటకరంగానుభవం, చిత్రరంగానుభవం గలవారికి మేలు సంభవించేదినం. 'బ్యాంకు' ఉద్యోగస్థులకు ఏదోమేలు జరుగగల దినమే.
* మీనం: యుద్ధప్రకారంగా వచ్చే రాబడిలో ఏమాత్రం లోపంలేదు. మీకుసలహా యిచ్చి, ఒకానొక విషయంలో మేలు చేకూర్చే మిత్రులుంటారు, గ్రహించండి. సత్ఫలదాయకదినమే.

విద్వాన్ కోటనత్యరంగయ్యశాస్త్రి

భద్రాద్రి బస్టాండులో నిలువ నీడలేదు

భద్రాచలం, మార్చి 19 : వేసవి కాలం వచ్చిందంటే ముఖ్యంగా బస్సుప్రయాణికులు మరీ ఇక్కట్లకు గురి అవుతారు. ఇక భద్రాచలంలో రాష్ట్రం మొత్తంమీద వేడి ఎక్కువగా ఉంటుంది. కాని ఇది ముఖ్య యాత్రాస్థలమైనందున మండు వేసవిలో కూడా యాత్రికులు వస్తూనే ఉంటారు. ఈ పరిస్థితిని గమనించి ప్రయాణికులకు వేసవిలో అదనపు సౌకర్యాలు కల్పించకపోగా, ఆర్.టి.సి. అధికారులు భద్రాచలం వద్ద బస్సు స్టేషన్‌లో తల దాచుకోడానికి కనీసం షెల్టరులూనా నిర్మించలేదు.

ప్రయాణికులసౌకర్యాలపట్ల అధికారులకు చింత లేదన్న విషయానికి శాసిటరీకి సంబంధించిన అవరిశుభ్రత మరో ఉదాహరణ. పట్టణంలోని బస్ స్టాండులో పురుషులకు మూత్రశాలలు లేనందున బస్‌స్టాండు అంతా దుర్గంధపూరితమై ప్రయాణికులకు తీవ్ర అసౌకర్యం కలిగిస్తున్నది. యాత్రాస్థలమైన ఈ పట్టణానికి రోజూ బయటనుండి వచ్చే వారితో కలుపుకొని 3000 మంది ప్రయాణిస్తుంటారు.

ఇక్కడి బస్ స్టేషన్ కాంప్లెక్స్‌కుతీసుకువచ్చిన మెటీరియల్‌ను కరీంనగర్‌లాంటి ఇతర బస్ స్టాండులనిర్మాణానికి తరలించారు. ఈ నిర్మాణానికి 12 ఎకరాల స్థలాన్నికూడాఆర్.టి.సి. అధికారులు సేకరించారు. కానీ అక్కడ ఒక రాయి కూడా పడిన పాపాన పోలేదు.

భద్రాచలానికి పొరుగు రాష్ట్రాలయిన ఒరిస్సా, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, కర్నాటకల నుండి యాత్రికులు వేలసంఖ్యలో వస్తుంటారు. ప్రజా సేవయే ధ్యేయమని చాటుకునే ఆర్.టి.సి. సంస్థ ఆదాయాన్ని బాగా తెచ్చి పెడుతున్న భద్రాచలం పట్టణం గురించి శ్రద్ధ తీసుకోకపోవడం శోచనీయమని ప్రయాణికులు న్యాయమిస్తున్నారు.

వేడికి తాళలేక రెండు రోజులలో ఇద్దరు మరణించిన సంఘటనలను పురస్కరించుకొని అయినా ఆర్.టి.సి. అధికారులు ప్రయాణికులకు నీడను కల్పించడానికి షెల్టర్లు నిర్మిస్తారని ఆశిస్తున్నారు.

ప. గోదావరిలో జీడిమామిడి తోటలు : ప్రపంచబ్యాంకు అధికారి దర్శనం

ఏలూరు, మార్చి 19 : ప్రపంచ బ్యాంక్ జీడిమామిడితోటల అభివృద్ధి పథకం సమీక్షా బృంద నాయకుడు శ్రీ ఇ. పి. వర్క్, పశ్చిమ గోదావరి జిల్లాలో ప్రపంచ బ్యాంకు ఆర్థిక సహాయంతో వేయబడిన జీడిమామిడి తోటలను సందర్శించారు.

వ్యవసాయశాఖ జాయింట్ డైరెక్టర్లు శ్రీయుతులు వి. నరసింహస్వామి, ఇ. వి. ప్రసాదరావు, ఆటవీ అభివృద్ధి సంస్థ జనరల్ మేనేజరు శ్రీ కృష్ణమూర్తి, తోటలు శాఖ అసిస్టెంట్ డైరెక్టర్లు వర్యశ్రీ జయశీలరావు, భాస్కరరావు ప్రభృతులు ఈ తోటలను బ్యాంక్ అధికారికి చూపించారు.

శ్రీవర్క్, చింతలపూడి తాలూకామక్కిన వారి గూడెంలో ఏపుగా పెరుగుతున్న జీడిమామిడి తోటలను పరిశీలించి సంతృప్తి వెలిబుచ్చారు.

ఆయన ఇంకా యర్రగుంటపల్లి, రావిసింగవరం గ్రామాల్లోని తోటలను కూడా చూశారు.

ప్రపంచ బ్యాంక్ ఆర్థిక సహాయంతో పశ్చిమ గోదావరి జిల్లాలో మొత్తం 2000 హెక్టార్లలో జీడిమామిడి తోటలు నేడు తలపెట్టబడింది. ఈ పథకము క్రింద 1980—81 సంవత్సరములో 200హెక్టార్లలోనూ, 1981—82సంవత్సరములో 400 హెక్టార్లలోనూ జీడిమామిడి మొక్కలు నెలకొల్పుతుండగా, 1982—83 సంవత్సరంలో 600 హెక్టార్లలో ఈ తోటల పెంపు జరుగుతుందని తెలుస్తున్నారు.

ప్రపంచ బ్యాంక్ హెక్టారుకు 900 రూపాయలను వ్యవసాయాభివృద్ధి బ్యాంక్ ద్వారా బుణంగా అందజేస్తుంది. ఈ తోటలు వేస్తున్న సన్నకారు, చిన్న రైతులకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ వారు హెక్టారుకు మూడవ వంతు, నాలుగవ వంతు సబ్సిడీగా ఇస్తున్నారు. (స్వ.వి.)

గుంటూరు, మార్చి 19 : నిర్మాత, నటుడు శ్రీ మాదాల రంగారావు నిర్మించిన 'విప్లవ శంఖం' చిత్రానికి ప్రభుత్వం సెన్సార్ సర్టిఫికెట్ వెంటనే ఇవ్వాలనికోరుతూ ఆయన (శ్రీ మాదాల రంగారావు) మద్రాసులో ప్రారంభించిన ఆమరణ నిరాహారదీక్షకు సంఘీభావంగా 15న గుంటూరులో శాంతిశాంతి కార్యాలయం ఎదుట ప్రజా నాట్యమండలి, యువజన సమాఖ్య, కార్యకర్తలు రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. (వ్యం.వి.)

పరిచయం

శ్రీ దేవులపల్లి రామానుజరావు

శ్రీ దేవులపల్లి రామానుజరావు అభ్యసించింది న్యాయవాద డిగ్రీ. చేబట్టింది సాహిత్య క్షేత్ర వ్యవసాయం. నిజాం పరిపాలనా కాలంలో తెలంగాణా సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులే వీరిని విద్యాభ్యాసానంతరం గ్రంథాలయోద్యమ కృషిలోకి దింపినవి. కాంగ్రెసులోచేరి వీరు పరగణాల్లో యువ కాంగ్రెసు అధ్యక్షులుగానూ, 'ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటీ సభ్యులు గాను పనిచేసి హైద్రాబాదు రాష్ట్ర కాంగ్రెసు ఎన్నికల ప్రచారపు సంపాదకులుగాను అటు తర్వాత "గీతకాండ" దిన పత్రికకు సంపాదకులుగాను పనిచేశారు. ఈ రకంగా వారికి తెలుగులో అనిబాధావ సంబంధం ఏర్పడింది. 1943 లో

రాష్ట్ర కాంగ్రెసు ఎన్నికల ప్రచారపు సభ్యులు గాను సమర్థవంతంగా పనిచేశారు.

శ్రీ రామానుజరావు 1939 నుండి 'తెలంగాణా' పత్రికకు అక్షరాలను అచ్చుకు లుచ్చేవారు. 1941 పరంగల్లు, శబ్దార్థ శాసన ఆంధ్ర భాషా నిలయము ఎకు కార్యదర్శిగాయుండి పదిహేనేళ్ళు పని చేసారు. 1947లో 'గోల' దినపత్రికకు సంపాదకులుగాను అటు తర్వాత "గీతకాండ" దిన పత్రికకు సహాయ సంపాదకులు గాను పనిచేశారు. ఈ రకంగా వారికి తెలుగులో అనిబాధావ సంబంధం ఏర్పడింది. 1943 లో సాహిత్య పరిషత్తు నిర్మించిన "ఆంధ్ర సారస్వత పరిషత్తు"తో ఉద్యమకాలతో వీరి ప్రత్యక్ష సంబంధం ఉంది. వీరు ఇప్పటికీ సారస్వత సేవలో వివిధ స్థాయిలలో సేవచేస్తున్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని హిందీ విద్యాయంగా రూపాంతరం పొందించాలన్న కేంద్ర ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తూ ఉద్యమాన్ని లేవదీసి సఫలీకృతులైన సహచరులలో శ్రీ రావుగారు.

వీరికి 1943 నుండి నేటి దాక (అం. ప్ర. సాహిత్య అకాడమీ ఆవిర్భవించక పూర్వమునుండి) ఆంధ్ర సారస్వత పరిషత్తులో పరిచయం గాడత్వముంది. శ్రీ రామానుజరావుగారు అం. ప్ర. తెలుగు సాహిత్య అకాడమీ, కేంద్ర సాహిత్య అకాడమీ ఇవన్నికీ మించిన గ్రంథాల సంస్థలతో లోతు పరిచయం ఉంది. ఒక డజనుకుమించిన ఎడ్యుకేషన్ సంస్థలతోను, అరడజను రాజకీయ, రెండు సహకార ఉద్యమ సంస్థలతోను, 3 ఆంధ్ర ఉద్యమాలతోను, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న అరడజను సాంస్కృతిక సాహిత్య సంస్థలతోను 60—62సం.రలోరాజ్యసభతోను పనిచేసి, 1953 నుండి ఉస్మానియా విశ్వవిద్యాలయంలోను, ఎక్స్ గ్రేషియా మూడుసార్లు పున్నారు. వీరు 1917, ఆగస్టు 25 న పరంగల్లులో జన్మించారు. జమీందారీ కుటుంబంలో హన్మకొండలో సెకండరీ, నిజాం కళాశాలలో ఇ. ఎ. మద్రాసు విశ్వవిద్యాలయం అనుబంధ సంస్థ నాగపూరు విశ్వవిద్యాలయం నుండి ఎల్. ఎల్. బి. పట్టభద్రులు. వీరి రచనలు 1. పచ్చ తోరణం (ఖండ కావ్య సంపుటి) 2. సారస్వత సమీక్షణ (సి. విమర్శ) 3. సాంస్కృతిక పునరుజ్జీవనం, 4. తెలంగాణాలో జాతి దోపిడీ గాలు, 'సాహిత్యోపన్యాసాలు, 'నా రేడియో ప్రసంగాలు' ఇలా పదిహేనుకు మించిన గ్రంథాలు వ్రాశారు.

— యస్. యస్. రెడ్డి.

వెంకటగిరిలో బాలసదనం వార్షికోత్సవం

వెంకటగిరి, మార్చి 19 : నెల్లూరు జిల్లా వెంకటగిరిలో స్త్రీ శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో స్థానిక బాలసదనం ప్రథమ వార్షికోత్సవం జరిగింది.

వెంకటగిరిలోని మహిళలు, స్త్రీ శిశు సంక్షేమ అధికారి, విస్తరణాధికారులు యీ కార్యక్రమంలో పాల్గొన్నారు. బాలసదనం సూపరింటెండెంట్ శ్రీమతి ఎస్. లలితమ్మ స్వాగతం చెప్పారు. ఈసందర్భంగా సూపరింటెండెంట్ మహిళా సంక్షేమ శిశు సంరక్షణను గురించి మాట్లాడారు.

బాల సదనంలోని పిల్లలకు దుస్తులు ఇతర బహుమతులు, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖాధికారిణి శ్రీమతి సి.హెచ్. రత్నం ఇచ్చారు.

గ్రామీణ పరిశ్రమలకు ప్రోత్సాహం

వెంకటగిరి, మార్చి 19 : నెల్లూరు సమీపంలో కొత్తూరుగ్రామంలో 17లక్షల రూపాయల వ్యయంతో నిర్మించబడిన కోళ్ళ ఫారాల సముదాయానికి రాష్ట్ర రెవెన్యూ విద్యుత్‌శాఖలమంత్రి శ్రీ ఎన్. జనార్దనరెడ్డి ఈ నెల 13వ తేదీ ప్రారంభోత్సవం చేశారు. తదనంతరం జరిగిన సభకు నెల్లూరు శాసనసభ్యుడు శ్రీ కె. వి. సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు.

స్పెషల్ ఎంప్లాయ్‌మెంటు, ట్రైనింగ్ శాఖ అధికారి శ్రీ ఎ. పాపారావు స్వయం ఉపాధి కల్పన పథకాన్ని గురించి వివరించారు.

కొత్తూరుగ్రామంలోనెలకొల్పబడిన కోళ్ళ ఫారాలసముదాయానికి ప్రభుత్వంఎనిమిదిన్నర ఎకరాల భూమిని ఇచ్చినదని, కోళ్ళ పరిశ్రమ దారులకు ఆంధ్రా బ్యాంకు11,60,000లు బుణాన్ని ఇవ్వగా జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ 3,36,500 రూపాయల మేరకు మార్జిన్ మనీగా ఇచ్చిందని మొత్తం 56 యూనిట్లలో ఒక్కొక్క యూనిట్‌కు 29500,రూపాయలు ఖర్చుచేయబడిందని తెలియజేశారు.

జిల్లా కలెక్టరు శ్రీ హెచ్. కె. బాబు మాట్లాడుతూ బలహీన వర్గాలకు చెందిన నిరుద్యోగులకు అభ్యున్నతికి ప్రత్యేక ఉపాధి పథకాలు దోహదం చేస్తున్నవని చెప్పారు.

రెవెన్యూమంత్రి శ్రీ ఎన్. జనార్దనరెడ్డి ప్రసంగిస్తూ, గ్రామాలలో వ్యవసాయిక పరిశ్రమలు, కుటీర పరిశ్రమల ప్రాముఖ్యతను గూర్చి సవివరంగా తెలియజేశారు. గ్రామాలలో స్థానికంగా లభ్యమయ్యే రాటి, కొబ్బరి, మామిడి,తదితర గ్రామీణపరిశ్రమలు స్థాపించవచ్చునని తద్వారా గ్రామాలకు స్వయం పోషకత్వం ప్రాప్తించగలదని పేర్కొన్నారు.

గ్రామీణ ప్రాంతాలలో అవుత్సాహక పరిశ్రామికులకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం బుణమూలంగాను, సబ్‌సిడీ రూపాల్లోను అంద జేస్తుందని, ఇందుకు సమగ్ర రుణాల పథకం అమలు జరుపబడుతుందని బళ సంబంధమైన ఉత్పత్తులు, చర్మకారీ ఉత్పత్తుల ఆధారంగా పరిశ్రమలనుఏర్పాటు చేసే పారిశ్రామికులకు చర్మకారీ పరిశ్రమ అభివృద్ధి సంస్థమార్జిన్‌పెట్టబడిరూపంలో ఆర్థిక సహాయం చేస్తున్నదని,మార్కెటింగ్ సౌకర్యాలనుకూడా కలుగజేస్తున్నదని ఆయన పేర్కొన్నారు.

చేతి వృత్తుల వారికి, ఇతర గృహ పారిశ్రామికులకు శిక్షణా సౌకర్యాలు ప్రభుత్వం కలుగజేస్తున్నదని, గ్రామప్రాంతాలకు విద్యుచ్ఛక్తి సరఫరా లభించడం ఆ ప్రాంతాలలో చిన్న తరహాపరిశ్రమలు విద్యుచ్ఛక్తితో నడిచేవి ఏర్పాటు చేయడానికి అవకాశాలున్నవని ఆయన తెలియజేశారు.

కోళ్ళ ఫారాల పరిశ్రమదార్లు నివసిస్తున్న గ్రామ సముదాయానికి, విద్యుత్ దీపాలకు మంత్రి ప్రారంభోత్సవం చేశారు.

మంత్రి ఆ తర్వాత బుజబుజ నెల్లూరు గ్రామాన్ని సందర్శించి బలహీన వర్గాల కాలనీకి శంకుస్థాపన చేశారు ఇచ్చటనెలకొల్పబడిన చేతి వృత్తుల కేంద్రానికి ప్రారంభోత్సవంచేసి,పాదరక్షలు,సబ్బులు, చాపలుతయారవిధానాన్ని మంత్రి తిలకించారు.

జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ పోలేపల్లి వెంకటసుబ్బయ్య, రాపూరు శాసనసభ్యుడు శ్రీ ఎస్. వెంకటరత్నం నాయుడు, కోళ్ళ పరిశ్రమాభివృద్ధి సంస్థమేనేజింగ్ డైరెక్టర్, శ్రీ ఎల్. సుబ్బయ్య, విజయవాడ విద్యుత్ శాఖ చీఫ్ ఇంజనీయర్ శ్రీ సి. గోపాలకృష్ణమూర్తి తదితర అధికార, అనధికార బృందం మంత్రి వెంట ఉన్నారు. (వి.)

చార్జీలు ముందుకు రైళ్లు వెనక్కు

పెక్కారి, మార్చి 19 : ఇటీవల రైలు ఛార్జీలు ముందుకు శరవేగంతో దూసుకొని పోవుచుండగా, రైలు బండ్లు మాత్రం ముందుకు సాగకపోగా వెనుకకు తిరిగి వచ్చిన సంఘటన ఇటీవల తెలియవచ్చింది. ఆగ్నేయ రైల్వేలో నోరోగేజి రైలుమార్గ మగునవుపదాగుణ పూరు ట్రయిను, 5వ తేదీ సాయంకాలము పెక్కారిలో బయలుదేరి ఆరు కిలోమీటర్లు ముందుకు ప్రయాణము చేసిఇంజను లోని కొన్ని భాగములు చెడిపోగా ముందుకు వెళ్లనని మొరాయించగా, వెనుకకు మరలించి పెక్కారిస్టేషనుకు నెట్టుకొని అతి కష్టంపై తెచ్చిరి. పాపం ఇంజను గత 80ఏండ్ల కాలం నాడుపట్టాలు వేసినప్పుడుతయారుకాబడినది. ప్యాసింజర్బుకొంత ప్రయాణంసాగించి నందున టిక్కెట్లుడబ్బు వాపసు పొందుటకు అవకాశం లేకపోగా దీపాలు లేని రైలు పెట్టెల్లలో తెల్లవారులు ఆకలితో అలమటించిపోయారు. పోతే సూపరు ఎక్స్‌ప్రెస్ బళ్లలో ప్రయాణం చేసినవారు పూర్వం కాశికి పోయి బ్రతికి బయటపడ్డట్టు క్షణ గండంతో అరచేతిలో ప్రాణాలు బిగబట్టుకొని ప్రయాణం సాగిస్తూన్నారు. ఇదీ మన భారత్ రైల్వేల పని సామర్థ్యమునకు మచ్చుతునకగా చెప్పాలి. బడ్జెట్ మాత్రం మన నెత్తిని గొడ్డలి పెట్టగుచున్నదను నగ్న సత్యము. (కం.)

"ఇంపేర శంకర" లో కృష్ణ, శ్రీదేవి.

ఆంధ్రపత్రిక

దుందుభినామ సంవత్సరాది సంచిక

అర్ణవము	...	శ్రీ వజ్ఝల కాళిదాసు
తమిళ మినీ కవితలు	...	శ్రీ చల్లా రాధాకృష్ణశర్మ
బాల్యమొక మంత్రనగరి	...	శ్రీ సోమసుందర్
ఈ పచ్చదనం నన్ను కాటువేస్తోంది	—	శ్రీ కొడవంటి లీలామోహనరావు
వెనకబడిన కథ	—	డా. లేళ్ళపల్లి వెంకట లక్ష్మీనారాయణశర్మ
ఆంధ్రదేశము-శ్వేతాంబర జైనమతము	—	డా. ఘంటా జవహర్‌లాల్
మీ తనువుల్లోని అణువణువులోనూ...	—	శ్రీ కే. కిశోరుబాబు శ్రీ కే. అశోకుబాబు
'అర్రోదయ'ము బసవన జనన ముహూర్తమా	—	శ్రీ రేకళిగ మతం వీంయ్య
వసంతుడు	—	శ్రీ నడకుదురు రాధాకృష్ణ
గాథాసప్తశతిలో సుభాషితాలు	—	శ్రీ తిరుమల రామచంద
నీరాజనం	—	సాంధ్యశ్రీ
వర్షము	—	శ్రీ వి. శ్రీరామచంద
పాడుదాం రండి ఉగాదిపాట	—	శ్రీ తిరునగరి
వీడ్కోలు పలుకు	—	కీ. శే. బుర్రా శేషగిరిరావు
లుప్త మాస శుభాకాంక్షలు	—	"ఆచార్లు"
ఒక సెప్టెంబరు శీతల రాత్రి	—	శ్రీ కె. శివారెడ్డి
వికసించే కాలం	—	శ్రీ మాదిరాజు రంగారావు

దుందిభినామ సంవత్సర
ఆంధ్రపత్రిక పంచాంగముతో సహా వెలువడినది.

విడి ప్రతి వెల రూ. 5-00

ఉక్కు ఫాక్టరీ ఉద్యోగాలు: స్థానిక అభ్యర్థులకు అన్యాయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 19:

విశాఖ ఉక్కు ఫాక్టరీలో ఉద్యోగాలు స్థానికులకు లభించక పోవడంపట్ల శుక్రవారం ఉదయం శాసనసభలో పలువురు అధికార, ప్రతిపక్ష సభ్యులు తీవ్రాందోళన వ్యక్తపరిచారు.

శ్రీ ఎం. అదెయ్య (ఇం. కాం.) అడిగిన ప్రశ్నకు భారిపరిశ్రమల మంత్రి శ్రీ ఎం. భాగారెడ్డి సమాధానమిస్తూ, ప్రభుత్వ రంగం సంస్థలకు ఉద్యోగులను నియమించడానికి, కేంద్ర ప్రభుత్వం పొందుపరచిన విధానాన్ని విశాఖ ఉక్కు కర్మాగారం అనుసరిస్తున్నదనీ అన్నారు. కార్యనిర్వహణకు సంబంధించిన ఉద్యోగులను, స్థానిక ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజి నుండి, ఇతరులను ఇతర ఎద్దుకులద్వారాను నియమించడం జరుగుతున్నదని మంత్రి చెప్పారు.

కేంద్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మొదటిశ్రేణి ఉద్యోగులను ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజీల ద్వారా ఎంపిక చేయవలసిన అవసరం లేదని మంత్రి అన్నారు.

కార్యనిర్వహణోద్యోగులు కానివారిని ఎంపిక చేయడానికి సెలక్షన్ బోర్డులో రాష్ట్రప్రభుత్వ ప్రతినిధి ఒకరు ఉన్నారని మంత్రి చెప్పారు. కార్యనిర్వహణకు సకలుడిందిని ఉద్యోగులు 678 మంది వున్నారు. కేంద్రప్రభుత్వం తెలియజేసిందని శ్రీ భాగారెడ్డి చెప్పారు.

శ్రీ అదెయ్య మాట్లాడుతూ కేవలం నాల్గవ తరగతి ఉద్యోగాలు మాత్రమే స్థానికులకు ఇస్తున్నారని అన్నారు. ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజి లలో నమోదుఅయిన వారికి ప్రాముఖ్యం ఇవ్వడంలేదని ఆయన విమర్శించారు.

రు. 500 ల లోపు జీతం పచ్చే ఉద్యోగాలే స్థానికులకు యివ్వబడుతాయని మంత్రి వారారని, అలాయితే విశాఖ ఉక్కు ఫాక్టరీవల్ల స్థానికులకు ఉపయోగమేమిటని శ్రీ అదెయ్య ప్రశ్నించారు. ఈ ఉద్యోగాల విషయంలో ఢిల్లీలో నిర్ణయాలు చేయడం రాష్ట్రానికి అవమానకరమని ఆయన విమర్శించారు. ఎన్నో పోరాటాలు, ఎందరి త్యాగాలవల్లనో ఫాక్టరీ వచ్చిందని ఆయన గుర్తు చేశారు.

ఉద్యోగాల విషయంలో ప్రజల ఆందోళన చెందుతున్నారని. ఇతర బోర్డు నుండి వచ్చిన కొద్దిమంది సాంకేతిక నిపుణులని శ్రీ ప్రోణంగారు సత్యనారాయణ (ఇం. కాం.) ప్రశ్నించారు.

మంత్రి శ్రీ భాగారెడ్డి జవాబిస్తూ రు 800 లోపు మూలవేతనం గల ఉద్యోగాలు స్థానికులకే యిస్తామని కేంద్రప్రభుత్వానికి 21—12—81 న వ్రాశామని. ఇంతవరకు సమాధానం రాలేదు అన్నారు. ఇంతవరకు నియమించబడిన ఉద్యోగుల్లో 3.4 మంది ఫాక్టరీవల నిర్వాసితులైన కుటుంబాలకు చెందినవారనీ 322 మంది ఇతరులని చెప్పారు.

పర్సనల్ మేనేజర్‌గా రాష్ట్రానికి చెందిన వ్యక్తిని నియమిస్తామని హామీ నుంచేసి, ఇంతవరకు అమలు చేయలేదని సి. పి. ఐ. సభ్యుడు శ్రీ పూల సుబ్బయ్య అన్నారు. అందువల్ల నే స్థానికులు ఆందోళన చెందుతున్నారని ఆయన చెప్పారు.

స్థానికులకు ఉద్యోగాలు లభించేయడానికి అన్ని విధాలా ప్రయత్నం చేస్తున్నామని మంత్రి శ్రీ భాగారెడ్డి చెప్పారు. గాజువాకలో ఒక ప్రత్యేక ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజీ ఏర్పాటుచేయబడింది. ఉక్కు ఫాక్టరీకి అవసరమైన ఉద్యోగుల ఎంపిక కొరకు, రాష్ట్రంలోని ఇతర ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజీలతో సంప్రతించడానికి ఒక జాయింట్ డైరెక్టర్‌ను ఆనిక్స్‌నేంజీలోనియమించినట్లు మంత్రి పేర్కొన్నారు.

నిరుద్యోగం పెరిగిందనీ కే విశాఖ ఉక్కుఫాక్టరీ ఏర్పడిందనే విషయాన్ని శ్రీ వద్దె రంగారావు (జనత) గుర్తు చేశారు. ఉద్యోగుల నియామకాలకు సంబంధించిన సమగ్ర నివేదిక సభకు సమర్పించాలని శ్రీ కె. వి. ఎస్. పద్మనాభరాజు (ఇం కాం.) ప్రభృతులు మంత్రికి విజ్ఞప్తి చేశారు.

నేలకు తలసరి 425 గాయంల లెవీ చక్కెర

న్యూఢిల్లీ, మార్చి 19:

తాజా జనాభా లెక్కల ఆధారంగా ఏప్రిల్ 1 వ తేదీ నుండి రాష్ట్రాలకు లెవీ చక్కెర కోటాలు నిర్ణయిస్తారని వ్యవసాయమంత్రి శ్రీరావు బీరేంద్ర సింగ్ లోక్‌సభకు తెలియ చేశారు.

తలసరి 425 గ్రాముల చక్కెర లభించే విధంగా లెక్కకట్టి ఆయా రాష్ట్రాల నెలసరి చక్కెర కోటా నిర్ణయించబడగలదని మంత్రి వివరించారు.

రాష్ట్రాలకు ప్రస్తుతం నెలసరి 2.71 లక్షల టన్నులు లెవీ చక్కెరలభిస్తున్నది. కొత్తపద్ధతి ప్రకారం ఈ లెవీ చక్కెర కోటా 2.94 లక్షల టన్నులకు పెరుగ గలదు.

ఢిల్లీ లో కేంద్రపాలన మరోఆర్నెళ్ళు పొడిగింపు

న్యూఢిల్లీ, మార్చి 19:

ఢిల్లీ కేంద్ర పాలిత ప్రాంతంలో కేంద్ర పాలనను సోమవారంనుండి మరో ఆరునెలలు పొడిగించారు. ఢిల్లీ పరిపాలనా చట్టంలోని 31 వ సెక్షన్ క్రింద కేంద్ర పాలన మరో ఆరునెలలు పొడిగింపబడినట్లు తెలియజేస్తూ రాష్ట్రపతి ఒక నోటిఫికేషన్ జారీచేశారు.

1980 మార్చి 21 న కేంద్రంలో కాంగ్రెస్ (ఐ) అధికారానికి వచ్చింది. ఆ వెంటనే ఢిల్లీ మెట్రోపాలిటన్ కౌన్సిల్‌ను మొదట ఒక ఏడాదిపాటు సస్పెండ్ చేశారు. తర్వాత రెండుసార్లు గత ఏడాది మార్చి 20 న ఒకసారి, సెప్టెంబరు 19 న మరోసారి మొత్తం రెండుసార్లు ఈ సస్పెన్షన్‌ను పొడిగించారు.

క్రిషలానికి రాష్ట్రపతి, ప్రధాని ప్రభృతుల జోహారు

న్యూఢిల్లీ, మార్చి 19:

ఆచార్య జె. బి. కృపలానీ మృతి వల్ల దేశము గాంధీ యుగానికి చెందిన ఒక వృద్ధ నాయకుని కోల్పోయిందని రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డి తమ సంతాప సందేశంలో పేర్కొన్నారు.

ఆచార్య కృపలానీ ఎప్పుడూ కూడా పదవినికాని, అధికారమునుగాని ఆశించలేదని, నిష్కళంకమైన ప్రజా జీవితాన్నే ఆయన సదా కోరుతూ వచ్చారని. నిజమైన గాంధేయవాదంతో దేశానికి 60 ఏండ్లు నిస్వార్థసేవ చేశారని రాష్ట్రపతి నివాళి అర్పించారు.

ప్రధాని శ్రీమతి గాంధి తమ సంతాప సందేశంలో ఆచార్య కృపలానీ నిర్మొగమాటంగా తమ విశ్వాసాలను వెల్లడించేవారని, ఈ విషయంలో ఆయన చిరస్మరణీయులని జోహారు అర్పించారు.

ఈ తరానికి, సత్యాగ్రహ రోజులకు మధ్య ఆచార్య కృపలానీ వారధివంటి వారని ఆమె అన్నారు. దేశప్రజలతో పాటు తాము కూడా ఆయనకు జోహారు అర్పిస్తున్నామన్నారు.

ఆచార్య కృపలానీ మృతివల్ల వృద్ధరాజనీతిజ్ఞుని మనము కోల్పోయామనీ, గొప్ప స్వాతంత్ర్య యోధులైన ఆయనకు దేశము ఋణపడివుందనీ, ఆయన నిజమైన భారత పుత్రులలో ఒకరని ఉపరాష్ట్రపతి శ్రీ హిదాయతుల్లా జోహారు అర్పించారు.

ముఖ్యమంత్రి సంతాపం

స్వాతంత్ర్య సమరయోధులు శ్రీ జె. బి. కృపలానీ మరణంపట్ల ముఖ్యమంత్రి శ్రీ రవనం వెంకట్రామ్ తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ నిస్వార్థ జాతీయనాయకుడు, స్వాతంత్ర్య సమరయోధునికి మన దేశం ఎల్లప్పుడు కృతజ్ఞతతో స్మరిస్తూ ఉంటుందని అన్నారు.

పార్లమెంటు ఉభయ సభలు వాయిదా

న్యూఢిల్లీ, మార్చి 19:

ఆచార్య కృపలానీ అహమ్మదాబాద్‌లో కన్నుమూశారన్న వార్త అందగానే పార్లమెంటు ఉభయ సభలూ ఆయన ఎడల గౌరవ సూచకంగా సోమవారం వరకూ వాయిదా పడ్డాయి.

లోక్‌సభ ఒక నైవేటు సభ్యుని బిల్లును చర్చిస్తుండగా పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ వీశ్వనారాయణ సింగ్ ఈ విషాద వార్త ప్రకటించి సభను వాయిదా వేయాలని కోరారు.

భారతదేశపు గొప్ప పుత్రులలో ఒకరైన ఆచార్య కృపలానీకి శ్రీ సింగ్ నివాళులు అర్పించారు.

సభాపతి స్థానంలోవున్న శ్రీ హరి నాథ్ మిశ్రా సభను వాయిదా వేయటానికి ముందు రెండు నిమిషాలపాటు మౌనం పాటించవలసిందిగా కోరారు.

శ్రీ కృపలానీ వయస్సు 96 సంవత్సరాలు.

శ్రీ కృపలానీ భౌతిక దేహాన్ని సబర్మతినది ఒడ్డున గల హరిజన ఆశ్రమానికి తీసుకొనివెళ్లి శనివారం దహనక్రియలు జరుపుతారు.

ఆచార్య కృపలానీ కొంతకాలంగా అహమ్మదాబాద్‌లో తమిళనాడు మాజీ గవర్నర్ శ్రీ ప్రభుదాస్ పట్వారీ గృహంలో వుంటున్నారు.

మూత్రసంబంధమైన వ్యాధి కారణంగా గత 6 వ తేదీన ఆయనను అహమ్మదాబాద్ సివిల్ హాస్పిటల్లో చేర్చారు.

హాస్పిటల్లో చేర్చిన అరు రోజుల తరువాత ఆయన గొంతుకత్యాది లక్షణాలు పెరిగాయి. చికిత్సవల్ల ప్రయోజనం లేకపోయింది.

సభలు - సమావేశాలు

హిమయత్‌నగర్ టి. టి. డి. సమాచార కేంద్రంలో సాయంత్రము 6 గంటల నుండి హిందూ ధర్మరక్షణసంస్థ ఆధ్వర్యంలోభజన కార్యక్రమం దేవదాసు దివ్యచరిత్రపై ఉపన్యాసాలు (ఇంగ్లీషులో) శ్రీ ఓంతత్వర్ ఆనంద్ మహారాజ ఋషికేష్ బృందం.

కోర్టు దిక్కారం: డిప్యూటీ ఎస్. పి. కి శిక్ష

హైదరాబాదు, మార్చి 19:

కోర్టు దిక్కారనేరానికి డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు శ్రీ ఎ. రామారావుకు రు. 100 జరిమాన, జరిమానా చెల్లించని పక్షంలో రెండు వారాల జైలు శిక్షను హైకోర్టు డివిజన్ బెంచి విధించింది.

ఇదే నేరానికి సబ్-ఇన్‌స్పెక్టరు శ్రీ వి. వెంకటేశ్వర్లును, యికముందు కోర్టు ఉత్తర్వులను ధిక్కరించవద్దని హెచ్చరించి హైకోర్టు వదలివేసింది.

ఈ ఇద్దరు పోలీసు అధికారులు కోర్టును ధిక్కరించారంటూ వరంగల్ లాయరే వేసిన పిటిషన్‌ను పరిశీలిస్తూ ప్రధాన న్యాయమూర్తి శ్రీ అల్లాడి కృష్ణస్వామి, న్యాయమూర్తి శ్రీ బి. ఏ. జీవన రెడ్డిగార్లతో కూడిన హైకోర్టు డివిజన్‌బెంచి పై విధంగా శిక్షలు విధించింది.

8 మందిని అరెస్టుచేసి అక్రమంగా నిర్బంధంలో వుంచారని ఆరోపిస్తూ, వరంగల్‌జిల్లా నరవంపేట పోలీసు స్టేషన్ ఆవరణలో వారికోసం వెతకించుకు కమీషనరుగా ఒక న్యాయవాదిని నియమించవలసిందిగా కోరుతూ నరసంపేట మున్సిఫ్ మేజిస్ట్రేటు ముందు వరంగల్ లాయరు శ్రీ పూర్ణచంద్రరావు ఒక దరఖాస్తు వేశారు. మేజిస్ట్రేటు దరఖాస్తు దాఖలు కోరక ప్రకారము ఒక కమీషనరును నియమించాడు.

అయితే కమీషనరును పోలీసు అధికారులు యిద్దరు పోలీసు స్టేషన్ ఆవరణకోసి రానియలేదని, కమీషనరుకు కేసు డైయరీని చూపలేదని, ఈ విషయాన్ని తెలియచేసే పంచనామాను కమీషనరు తయారుచేయగా ఆయన చేతులనుండి దానిని వారు లాక్కున్నారని, ఆవిధంగా వారు కోర్టు ధిక్కారం చేశారని శ్రీ పూర్ణచంద్రరావు హైకోర్టులో వేసిన పిటిషన్‌లో ఆరోపించారు.

ఆంధ్రాబాంకు లిమిటెడ్ మూసివేతకు ఉత్తర్వు

హైదరాబాదు, మార్చి 19:

ఆంధ్రా బాంకు లిమిటెడ్ అనే పేరుతో పిలువబడే కంపెనీని మూసివెయ్యాలని రాష్ట్ర హైకోర్టు డివిజన్ బెంచి ఆదేశించింది.

జాతీయకరణం జరిగిన తరువాత బాంకు పేరును మార్చడమే కాకుండా, లక్ష్యాలను కూడా మార్చినందుకు ఇద్దరు న్యాయవాదులు తమ వ్యతిరేకతను తెలుపుతూ పెట్టుకొన్న అపీలుపై హైకోర్టు పైవిధంగా నిర్ణయం తీసుకొంది.

బాంకు జాతీయకరణం అయిన తరువాత కంపెనీ అస్తిత్వమే లేదనీ, అందువల్ల కంపెనీ మూసివేతతో సమానమనీ బెంచి భావించింది.

ముఖ్యమంత్రి ప్రకటన

(1వ పేజీ తరువాయి)

వని, ఆయన నిర్ణయానికి బద్ధుణ్ణని చెప్పారు.

సిమెంటు కుంభకోణం లేదని నిజం కనలకు సంబంధించిన అవకతవకలు జరగలేదని ఆయన చెప్పారు. రాళ్ళ సిమెంటు పొక్కరీ గోదాములు నిండిపోయి, ఆ ఫ్యాక్టరీలో ఉత్పత్తి ఆగిపోయిందని, గోదాములోని సిమెంటు కేటాయించకపోతే మరింత నష్టం వుంటుందని రాళ్ళాఫ్యాక్టరీ కేంద్ర ప్రభుత్వానికి రాసిందని మంత్రి తెలిపారు.

రాళ్ళాఫ్యాక్టరీ గోదాములో పేరుకుపోయిన 20 వేల టన్నులలో 10 వేల టన్నులు విద్యుచ్ఛక్తి శాఖకు సిమెంటు ప్రాంతీయ కంట్రోలర్ కేటాయించారు. మిగతా 10 వేల టన్నులు రాష్ట్రంలో నాన్‌రేట్ కాంట్రాక్టుగా ఇతరులకు ఇవ్వడానికి కంట్రోలర్ సంసిద్ధత తెలిపారు.

ఈ 10 వేల టన్నులు ఆలస్యంచేస్తే మనరాష్ట్రానికి దక్కదని తాము తీసుకున్నామని చెప్పారు.

సిమెంటు సరఫరాకు సిమెంటును కమిటీని సమావేశపరచి పంపిణీ చేయవలసిందని. కాని ఆలస్యంవల్ల ఏర్పడే చిక్కుల దృష్ట్యా, రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో వుంచుకొని అలా చేయలేదని మంత్రి తెలిపారు.

ఇదంతా జరిగినప్పుడు తాను విదేశాలలో వున్నానని, తనకు సంబంధం లేదని అన్నారు. గత డిసెంబర్ 4న తాను విదేశాలకు వెళ్లానని. ఆ నెల 17న తిరిగి వచ్చానని చెప్పారు. సిమెంటు వంపిణీకి ఆర్డర్లు డిసెంబరు 15న వచ్చాయని, దానితో తనకు ఎలా సంబంధం వుంటుందని ప్రశ్నించారు.

తాను ఏ సమాచారం దాచిపెట్టే అవసరంగాని, ఎవరినీ రక్షించే అవసరంగాని లేదని, ఎవరితోనూ లాలూచీ కాబోనని శ్రీ భాగారెడ్డి చెప్పారు. పెలుచూసి ప్రతిపక్ష సభ్యులు తనను రాజీనామా చేయాలని కోరితే తను అలాగే చేస్తానని అన్నారు. పదవి శాశ్వతం కాదని, 21 ఏళ్ళుగా శాసన సభ్యుడుగా వున్నానని. ఇన్నాళ్ళకు వచ్చిన పదవి ఎల్లకాలం వుండదని తనకు తెలుసునని శ్రీ భాగారెడ్డి అన్నారు.

అంతకుముందు మార్క్సిస్టు నాయకుడు శ్రీ సుందరయ్య మాట్లాడుతూ కుంభకోణం ఢిల్లీ అధికారుల మేరకు జరిగిందని సిమెంటు కంట్రోలర్, రీజినల్ కంట్రోలర్‌లకు ఇందులో పాత్ర వుందని అన్నారు.

కేంద్ర స్థాయిలో జరిగిన ఈ కుంభకోణాన్ని కప్పిపుచ్చేటందులు మంత్రి శ్రీ భాగారెడ్డి రాజీనామా చేయడం ఉచితమని అన్నారు. మంత్రిని అధికారులు దగా చేశారో, లేక వారితో మంత్రి కుమ్మక్కయారో తేలాలని కోరారు.

పెళ్ళు తన పద్దకురావని శ్రీ భాగారెడ్డి మొదట అబద్ధం చెప్పారని భా.జ.పా. సభ్యుడు శ్రీ వెంకయ్య నాయుడు అన్నారు. దాద్యులైన అధికారులను పరిశ్రమలశాఖ నుంచి బదిలీ చేసి, విచారణ జరిపించాలని కోరారు.

పారిశ్రామిక వినియోగదారులకే సిమెంటు కేటాయించవలసిన పరిశ్రమల శాఖ బిల్డింగ్ కాంట్రాక్టర్లకు సిమెంటు వంపిణీ చేసిందని. దాదాపు 7000 టన్నులు శంకర్‌లాల్ అనే కాంట్రాక్టరు ద్వారా కేటాయించారని జనతాపక్ష నాయకుడు శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి విమర్శించారు.

సిమెంటు వంపిణీ అధికారవర్గానికి కామధేనువులాగా ఉపకరిస్తున్నదని జనతా సభ్యుడు శ్రీ ఎస్. చిన్నమౌళి అన్నారు. ఈ కుంభకోణంపై న్యాయ విచారణ జరగాలని.

కాపవ సభ్యుడు సంఘంద్వారా దర్యాప్తుగాని జరిపించాలని లోక్‌దళ్ నాయకుడు శ్రీ గొట్టిముక్కల నర్సిరెడ్డి, కమ్యూనిస్టు సభ్యులు శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు, శ్రీ పూల సుబ్బయ్య కోరారు.

మనిలా సభకు శ్రీ సంజీవరావు ప్రయాణం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, మార్చి 19:

మనిలాలో 22 వ తేదీనుండి జరగబోయే పెట్రోలియం, సాంకేతిక రెండో ఆసియా మహాసభకి కేంద్ర ఎలక్ట్రానిక్స్ డిప్యూటీ మంత్రి శ్రీ ఎం. ఎస్. సంజీవరావు నాయకత్వం క్రింద 5 గురు ప్రతినిధులు వెళుతున్నారు. ఇది యునెస్కో ఆధ్వర్యంలో జరుగుతోంది. ఆసియానుండి పసిఫిక్ దేశాల నుండి 30 మంది మంత్రులు దీనికి హాజరవుతున్నారు. బహిరాజ్య సమితి ఆధ్వర్యంలో 1979 లో వియన్నాలో జరిగిన మహాసభకంటే పెద్దది. మంత్రి శ్రీ ఎం.ఎస్. సంజీవరావు 20 ఉదయం బయలుదేరి 25 కి తిరిగి ఢిల్లీ వస్తారు. మొదటి ఆసియా మహాసభ న్యూఢిల్లీలో 1968 లో జరిగింది.

ఉర్దూ అకాడమీకి పునర్వ్యవస్థీకరణ

హైదరాబాదు, మార్చి 19:

రాష్ట్రప్రభుత్వం ఉర్దూ అకాడమీని పునర్వ్యవస్థీకరించింది. బోర్డు ఆఫ్ గవర్నర్సు; అధ్యక్షులు శ్రీ హఫీజ్ అబుయూసుఫ్. ఉపాధ్యక్షులు శ్రీ మహ్మద్ ఇబ్రహీంఖాన్ (ఎం.ఎల్.ఎ), ప్రభుత్వసభ్యులు: విద్యామంత్రి ఇంకా ఎలుపురు సభ్యులు ఉన్నారు.

ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రసంగంపై ప్రతిపక్ష సభ్యుల ఆక్షేపణలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 19

శ్రీ ప్రభాకరరావు బడ్జెట్ ప్రసంగాన్ని సరిగా 11 గంటలకు ప్రారంభించగానే, ప్రతిపక్ష సభ్యులు అనేక ధర్మసందేహాలు లేవనెత్తడంతో ఆయన ప్రసంగానికి అంతరాయం కలిగింది.

ఆర్థికమంత్రి బడ్జెట్ ప్రసంగం పుస్తకరూపంలో పేపరవి, ప్రారంభంలో ఆయన వోట్ ఆన్ అకౌంట్ అని సంబోధించి, పుస్తక రూపంలో చివర బడ్జెట్‌ను ఆమోదించవలసిందని ముద్రించబడిందని, ప్రతిపక్షనాయకులు శ్రీయుతులు పుచ్చలపల్లి సుందరయ్య, ఎస్. జైపాల్ రెడ్డి, ఎం. వెంకయ్య నాయుడు, సి. హెచ్. రాజేశ్వరరావు ప్రభృతులు అభిప్రాయపడ్డారు.

శ్రీ ప్రభాకరరావు మాట్లాడుతూ తాను వోట్ ఆన్ అకౌంట్ ప్రతిపాదిస్తున్నానని. ఇది అము తియారు చేసిన బడ్జెట్ కాదని సమగ్ర బడ్జెట్ ప్రతిపాదించినప్పుడు ప్రణాళిక పద్దులో తమ అభిప్రాయాలు వివరించి రూపొందిస్తానని అన్నారు వోట్ ఆన్ అకౌంట్ ప్రతిపాదించడం కొత్తకాదని, ఇప్పుడు ఇది ప్రవేశపెట్టకపోతే ఏప్రిల్ 1 వ తేదీకి సిబ్బంది జీతాలు యివ్వడంకూడా సాధ్యం కాదని ఆయన అన్నారు.

కొన్ని రాష్ట్రాల్లో మార్చిలో వోట్ ఆన్ అకౌంట్ ప్రతిపాదించి, తర్వాత పూర్తి బడ్జెట్ ప్రతిపాదించడం కూడా కలదని ఆయన అన్నారు. తాను కొత్తగా ఆర్థిక మంత్రిగా వచ్చానని. అందువల్ల వోట్ ఆన్ కౌంట్ ప్రతిపాదించవలసి వచ్చిందని, శ్రీ ప్రభాకరరావు అన్నారు.

శ్రీ వద్దే శోభనాద్రీశ్వరరావు (లోక్‌దళ్) కేంద్ర ఆర్థిక మంత్రిగా శ్రీ ప్రణబ్ ముఖర్జీ కూడా కొత్తగా వచ్చి పూర్తి బడ్జెట్‌ను ప్రతిపాదించారని ఈ శాసన సభ నాలుగేళ్ళుగా వుంటుని, వోట్ ఆన్ కౌంట్ ఎందుకు ప్రతిపాదించవలసి వచ్చిందని అడిగారు.

ప్రతిపక్ష సభ్యుల తగ్గసంధేహాలను, తాత్కాలిక సభాపతి శ్రీ ఎ. ఈశ్వరరెడ్డి త్రోసివేసి, ప్రసంగాన్ని కొనసాగించవలసిందిగా ఆర్థిక మంత్రిని కోరారు.

ఆర్థికమంత్రి శ్రీ ప్రభాకరరావు తిను ప్రసంగాన్ని కొనసాగిస్తూ - 1982—83 సంవత్సరానికి నిర్దేశించిన రూ 610 కోట్ల రాష్ట్ర ప్రణాళిక ప్రధానమంత్రి 20 సూత్రాల నూతన కార్యక్రమంలోని వివిధ అంశాల అమలుకు ఇస్తున్న ప్రాధాన్యతను ప్రతిబింబిస్తున్నారని అన్నారు.

సభ్యుల సహాయ సహకారాలతో, రాష్ట్ర ప్రజల దీవెన ప్రయోజనాలు, సమూలమైన మార్పులు తెచ్చేవిధంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు జరుగుగలమన్న విశ్వాసం, శ్రీ ప్రభాకరరావు వెలిబుచ్చారు.

అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లో అధిక సంఖ్యాకులకు అందడం లేదనే వాస్తవాన్ని అర్థికమంత్రి అంగీకరించారు. ఎంతో డబ్బు వెచ్చించి, దీక్షతో, సేవా నిరతితో పనిచేస్తే తప్ప, పేదప్రజల సముద్ధరణ లక్ష్యాన్ని సాధించలేమని ఆయన అన్నారు.

అభివృద్ధితో సంబంధం లేని ఖర్చు తగించడం, అదనపు వనర్ల సమీకరణకు అన్వేషించడం ద్వారా, అభివృద్ధి కార్యక్రమాలపై పెట్టుబడులు పెంచుతామని శ్రీ ప్రభాకరరావు పేర్కొన్నారు. న్యాయమైన కాల వ్యవధిలో ప్రజల ఆశయాలు, సఫలం చేయడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో వుందని ఆయన అన్నారు.

జాతీయాభివృద్ధి మండలి సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు అనుగుణంగా పొందించిన తుది బడ్జెట్‌ను విధాన సభ్యులకి మరోసారి సమర్పించగలమని ఆర్థిక మంత్రి పేర్కొన్నారు.

ఈ ఏడాది మొత్తంమీద బడ్జెట్ పటిష్టంగా వుంటుంది. వర్షాకాలంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి 78 లక్షల టన్నుల రికార్డు స్థాయికి చేరుకున్నదని ఆయన పేర్కొన్నారు.

ఎన్నికలకు కేరళలో ప్రత్యర్థి వర్గాల సన్నాహం

త్రివేంద్రం, మార్చి 19:

కేరళ అసెంబ్లీకి మే నెల మొదట్లో ఎన్నికలు జరగవచ్చని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. రాష్ట్రంలోని రెండు ప్రధాన ప్రత్యర్థి వర్గాలు — కాంగ్రెస్ (ఐ) నాయకత్వంలోని ఐక్య ప్రజాస్వామ్య సంఘటన, మార్క్సిస్టు పార్టీ నాయకత్వంలోని వామపక్ష ప్రజాస్వామ్య సంఘటన అప్పుడే ఎన్నికల పోరాటానికి సన్నాహాలు ప్రారంభించాయి.

ఐక్య ప్రజాస్వామ్య సంఘటన సమన్వయ సంఘం బుధవారం రాత్రి సమావేశమై, ఎన్నికల మానిఫెస్టో తయారీకి పదిమందితో ఒక ఉప సంఘాన్ని నియమించింది, రాష్ట్ర స్థాయిలో, జిల్లా స్థాయిలో రాజకీయ మహాసభలు నిర్వహించడానికి, ఇతర భవిష్యత్ కార్యక్రమాలు నిర్ణయించేందుకు 21 వ తేదీ నుంచి తిరిగి సమావేశం కావాలని సమన్వయ సంఘం నిర్ణయించింది.

మార్క్సిస్టుపార్టీ నాయకత్వంలోని ఎన్నికల్యూ.డి. వికి 120 స్థానాలు, ప్రత్యర్థి కూటమికి 38 స్థానాలు వచ్చాయని, తేనినిబట్టి జిల్లాలో పరిస్థితి అర్థమవుతుందని సీనియర్ నాయకులు అంటున్నారు. అంగీకరించిన పత్రికలలో శ్రీ పట్టాభిరాం వర్గం వాడిపోయినట్లు వచ్చిన వార్తలు ఆశ్చర్యకరంగానూ, అభినందనీయంగా ఉన్నాయని అంటున్నారు.

డి.సి.సి.ల నిర్మాణం: దాస్ కార్యక్రమం

హైదరాబాదు, మార్చి 19:

జిల్లా కాంగ్రెస్ (ఐ) సంఘాల ఏర్పాటుగురించి, ప్రదేశ్ కాంగ్రెస్ (ఐ) అధ్యక్షుడు శ్రీ పి. దాస్ శనివారం మంచి ఇక్కడి గాంధీ భవనంలో 7 రోజులపాటు ఆయాజిల్లాలకు చెందిన ఎం.ఎల్.ఎ.లు, ఎం.ఎల్.సి.లు, పార్లమెంటు సభ్యులు, జిల్లా పరిషత్తుల అధ్యక్షులతో ఈ క్రింది సమయాల్లో చర్చలు జరుపుతారు.

20 వ తేదీ శనివారం, శ్రీకాకుళం సాయంత్రం 5 గంటలకు, విజయనగరం 5-45 లకు, విశాఖపట్నం 6.30 గంటలకు, విశాఖపట్నంనగరం, 7 గంటలకు 21 వ తేదీ తూర్పుగోదావరి ఉదయం 11 గంటలకు పశ్చిమగోదావరి 12 గంటలకు, కృష్ణా సాయంత్రం 4 గంటలకు, విజయవాడనగరం 5 గంటలకు, గుంటూరు 6 గంటలకు.

22వ తేదీ: ప్రకాశం—సాయంత్రం 4 గం. లకు, నెల్లూరు 5 గం. లకు, చిత్తూరు 6 గం. లకు, 23 వ తేదీ కడప-సాయంత్రం 4 గం. లకు, అనంతపురం, 5 గం. లకు, కర్నూలు 6 గం. లకు.

24 వ తేదీ: హైదరాబాద్ నగరం సాయంత్రం 4 గం. లకు, రంగారెడ్డి 5 గం. లకు, మహబూబ్ నగర్ 6 గం. లకు.

27 వ తేదీ: మెదక్ 11 గంటలకు, ఆదిలాబాద్ 12 గం. లకు, నిజామాబాద్ సాయంత్రం 4 గం. లకు, కరీంనగర్ 5 గం. లకు, వరంగల్ 6 గం. లకు.

28 వ తేదీ: నల్గొండ-సాయంత్రం 4 గం. లకు, ఖమ్మం 5 గం. లకు.

ఈ చర్చలకు ఎం. పి. లు, ఎం. ఎల్. ఎ. ఎం. ఎల్. సి. లు జిల్లా పరిషత్తుల అధికారులు తప్పక హాజరు కావాలని, పి. సి. సి. (ఐ) ప్రధాన కార్యదర్శి శ్రీ డి. వెంకటేశం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

పన్నులు రాబట్టే విధం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 19:

పూర్వం అందం, రూపం చెడకుండా, రంగుమారకుండా, పుర్రుకు తెలియకుండానే తెలివిగా పుర్రు నుంచి పాకరందం సేకరించి, జనానికి పంచినట్లుగా ప్రజలకు తెలియ తెలియకుండా, వారికి బాధ కలుగకుండా వారి నుంచి ప్రభుత్వం పన్నులు రాబట్టాలని లోక్‌దళ్ సభ్యుడు శ్రీ సంకర సుబ్బనారాయణ సూచించారు.

శాసన మండలిలో బుధవారం రాష్ట్ర మున్సిపాలిటీ సవరణ బిల్లుపైన మాట్లాడుతూ, శ్రీ సుబ్బనారాయణ పైవిధంగా చెప్పారు.

పనికి బదులుగా ఇం. కాం. సభ్యుడు శ్రీ హోయం తీర్మాన కూడా ప్రక్కనబెట్టాలని సవరణలు ప్రతిపాదించారు. ఎప్పుడు ఎవరు తీర్మానానికి చేరుకనుకోసం పిల్లి పిప్పి చేయవలసి వుంటుందని అన్నారు.

ప్రభుత్వం అనుసరిస్తున్న పన్నుల వసూలు పద్ధతిని శ్రీ సుబ్బనారాయణ ఎత్తిచూపారు. శ్రీ సుబ్బనారాయణ ఎత్తిచూపారని శ్రీ సుబ్బనారాయణ ఆరోపించారు.

త్రిపాఠీకి కాబినెట్ మంత్రి స్థాయి హోదా

న్యూఢిల్లీ, మార్చి 19:

అమ్మకం పన్ను స్థానే ఎక్సైజ్ సుంకం విధింపు వ్యవహారంపై పరిశీలన జరిపే నిపుణుల సంఘానికి అధ్యక్షుడిగా నియమితులైన మాజీ రైల్వే మంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠీకి కేంద్రంలో కేబినెట్ మంత్రి పదవీ హోదా యిచ్చారు.

కేంద్ర ప్రభుత్వం ఈ మేరకు ఒక నోటిఫికేషన్ జారీ చేసింది.

కాజీపేట్ల రైల్వే కోచ్ కర్మాగారం స్థాపనకై నిరాహార దీక్షలు

వరంగల్, మార్చి 19

కాజీపేటలో రైల్వేకోచ్ కర్మాగారం, వరంగల్‌లో భారీ పరిశ్రమలనే స్థాపించాలని కోరుతూ వరంగల్ పట్టణ కమ్యూనిస్టు సమితి నిరాహార దీక్షలు ప్రారంభించింది.

మార్చి 14 నుండి నిరాహార దీక్షలు పార్టీ కార్యకర్తలు జరుపుతున్నారు. నిరాహార దీక్షలు పోతన వంశీకుల జయంతి ఉత్సవాలు జరుగుతున్న స్థలాలకు సమీపంలో చేస్తున్నారు. వరంగల్‌కు మానేరు పేరు వున్న దృష్ట్యా ఇక్కడ పరిశ్రమలు స్థాపించాలని వారు కోరుతున్నారు.

గత నాలుగు సంవత్సరాల నుండి ఈ రెండు కోర్కెల కోసం వీరు పోరాడ

ఆంధ్రపత్రిక

సంవత్సరాది సంచిక

శ్రీ చల్లా రాధాకృష్ణశర్మ
శ్రీ డా. ఘంటా జవహర్‌లాల్
శ్రీ సోమసుందర్
శ్రీ తిరుమల రామచంద్ర
శ్రీ సాంధ్యశ్రీ
శ్రీ వి. రామచంద్ర

మొదలైన రచయితల వ్యాసాలు, కవితలు, కథలతో

దుందుభినామ సంవత్సర పంచాంగముతోసహా

త్వరలో వెలువడనున్నది.

విడి ప్రతి వెల రు. 5-00

Andhra Pradesh State Electricity Board

పై—టెన్షన్ వర్కులు లో—టెన్షన్ పవర్ ట్రాన్స్‌మిషన్‌లైన (33 కె. వి., 11 కె. వి. అండ్ ఎల్. టి.) బిగింపులోసం గ్రామీణ విద్యుద్దీకరణపనులకై పరవరా చేయుటకై ఏ. పి. ఎస్. ఇ. బోర్డువారుచేయదలచిన లంపూ డివిజన్లలోగల ఎన్నిక చేసిన కేంద్రాలవద్ద ప్రిస్క్రైబ్డ్ సిమెంట్ కాంక్రీటు స్థంభములు అమరూరు చేయుట.

టెండరు నోటీసు

స్పెసిఫికేషన్ నం. C 684/PS(C11/82
ప్రొసీడింగ్స్ నం.CCK/312/F.PP1 /82 తేది: 4—3—1982.

33 కె. వి., 11 కె. వి., మరియు ఎల్. టి. పవర్ ట్రాన్స్‌మిషన్ లైన్లకు కరకు ప్రిస్క్రైబ్డ్ సిమెంట్ కాంక్రీట్ స్థంభములు తయారుచేసి బిగించుటకై అనుభవం, మరియు నైపుణ్యంగల్గి, అనుభవమున్నగల పేరుగల కాంట్రాక్టర్లనుండి సీలువేసిన టెండర్లు చీఫ్ ఇంజనీర్, (బోర్డు మెటీరియల్స్) విద్యుత్‌సౌధ హైదరాబాద్ — 500049 వారికి 21—4—1982 నాడు మ. 12 గం.ల వరకు చేరునట్లు కోరబడుచున్నవి.

పదరు టెండర్లు సటువారిటెండింగ్ ఇంజనీరు (సి అండ్ డి) విద్యుత్‌సౌధ వారిచే అదే రోజున మ. 4 గం.లకు హాజరైన టెండరుదారులు లేదా వారి ప్రతినిధుల సమక్షంలో తెరువబడును. ఒకవేళ రేపు ఒక అసాధారణ సెలవుదినమైన పక్షంలో టెండర్లు అటు తరువాతి పని రోజున పై వేళల్లో అందుకోబడి తెరువబడునవి.

ఆసక్తిగల టెండరుదారులు అవసరమైన టెండరు స్పెసిఫికేషన్లను చీఫ్ ఇంజనీరు ఎలక్ట్రిసిటి (ఆపరేషన్) ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీబోర్డు విద్యుత్‌సౌధ హైదరాబాద్ — 500049 వారినుండి 27—3—1982 నుండి 12.4.82 (5 గం. వరకు) ఆఫీసు పనివేళలో పొందవచ్చును. ప్రతి టెండరు స్పెసిఫికేషన్ ఖరీదు క్రింద టెండరుసెట్టు ఒక్కింటికీరూ.500.00(లక్షరూపాయలు అయిదువందలరూపాయలు మాత్రం)అమ్మకం పన్ను చెల్లించి)లను పై ఆఫీసర్ విద్యుత్‌సౌధ, హైదరాబాద్ వారి పేర్లు కొన్న డ్రాఫుచేసిన డిమాండు డ్రాఫ్టులు ద్వారా చెల్లింపవలెను. ఒకవేళ టెండరు సెట్టు పోస్టుద్వారా పంపవలసివున్నప్పుడు ప్రతి సెట్టునకు అదనంగా రు. 15 లను చెల్లింపవలెను. పోస్టుద్వారా పంపబడిన టెండరు షెడ్యూళ్లు అందుకొనుటలో ఆలస్యానికి, లేదా అందుకోబడిన అంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీబోర్డు బాధ్యత వహించదు.

ఒకసారి చెల్లించబడిన టెండరు షెడ్యూళ్ళ ఖరీదు తిరిగి యివ్వబడదు.

ఏమైనా మంతర సమాచారం కావలసినచో యీ క్రింది సంతకందారునికి కార్యాలయం నుండి ఏ పని రోజునైనా పొందవచ్చును.

చీఫ్ ఇంజనీరు/ఎలక్ట్రిసిటీ (ఆపరేషన్)
పి. పి. ఎస్. ఇ. బోర్డు, విద్యుత్‌సౌధ, హైదరాబాద్-49

టెలిఫోన్ నం. 30506, ఎక్స్‌టెన్షన్: 207.
Telegram : "ELECTRON"
153/C 3/Adv II/

Andhra Pradesh State Electricity Board

విజయవాడ థర్మల్ పవర్ స్టేషన్

టెండరు నోటీసు

ప్రొసీడింగ్ నం: CCL/431/F2.10/82—1. తేది: 23.2.1982.

విజయవాడ థర్మల్ పవర్ స్టేషన్ విస్తరణకరకు పైల్స్(Piles)కు రంధ్రాలు, వెంకోలాలు, పైల్‌కాప్స్ (FileCaps)ను నిర్మించుటకు, స్టీల్ స్ట్రక్చరల్, మరియు పాండేషన్ పనికొరకు సీలువేసిన టెండర్లు పేరుపేరిన సంస్థ. మా.గం.1వరకగల కాంట్రాక్టర్ నుండి అసిస్టెంట్ సెక్రెటరీ, (బోర్డు మెటీరియల్స్) రూం నెం.154, 1వఫ్లోర్, విద్యుత్‌సౌధ, హైదరాబాద్—500049 వారికి తేది . 21.5.1982 నాడు మధ్యాహ్నము 12 గంటల వరకు కోరబడుచున్నవి.

టెండర్ల తేది .21—5—1982 నాడు మధ్యాహ్నము 2.00 గంటలకు, టెండరు దారులు లేదా వారు కాగల వారి అధికార ప్రతినిధుల సమక్షములో తెరువబడును. ఆసక్తిగల టెండరుదారులు పై తరహా పనులు నిర్వహించినట్లు అనుభవము గల అనుభవమును తెలియ పరుచుచూ, తమకు కావలసిన టెండరు స్పెసిఫికేషన్లను, చీఫ్ ఇంజనీర్, (సివిల్) ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటి బోర్డు, విద్యుత్‌సౌధ, హైదరాబాద్ వారికి వ్రాతపూర్వకముగా చేసి పొందవచ్చును. తమకు గల పూర్వానుభవమును తెలుపు సమాచారమును తెలియ పర్చని యెడల టెండరు స్పెసిఫికేషన్లు జారీ చేయ బడవు.

టెండరు స్పెసిఫికేషను ఖరీదు అమ్మకపు పన్నుతో చేర్చి రు. 313—50 (రూపాయలు మూడువందల పదమూడు మరియు పైసలు యాభయి మాత్రమే) పదరు సమ్మకం చేలఫీజర్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటిబోర్డు, విద్యుత్‌సౌధ, హైదరాబాదువారిపేర్ల డిమాండు డ్రాఫ్టు రూపంలో పొంది, ఎగరు డ్రాఫ్టును చెల్లింపవలయును. టెండరు స్పెసిఫికేషన్ తేది : 15.4.1982 నుండి 15.5.1982 వరకు అమ్మకమునకు లభించును. టెండరుసెట్టు పోస్టుద్వారా పొందగోరినచో అదనముగా సెట్టు ఒక్కింటికి రూ. 15—లు చొప్పున చెల్లించ వలయును. పోస్టుద్వారా పంపబడిన టెండరు డాక్యుమెంటు ఆలస్యమగుట వగైరా, పోయినా, ఈ బోర్డు ఎట్టి బాధ్యత వహించదు. ఒకసారి చెల్లించిన టెండరు షెడ్యూలు ఖరీదును ఎట్టి పరిస్థితులలో తిరిగి ఇవ్వబడదు.

కావలసిన ఇంక సమాచారమునకు చీఫ్ ఇంజనీర్—సివిల్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ విద్యుత్‌సౌధ, విద్యుత్‌సౌధ, హైదరాబాద్—500049 వారినుండి ఆఫీసు పని వేళలు వేళలో పొందవచ్చును.

టెలిగ్రామ్స్ : Hydralics
ఫోన్ : 30506.
టెలిఫోన్ : 290 మరియు 202.
టెలెక్స్: APSEB 318 HD
IPR No. 136/C3/Advt-II/82

కె. మంగరెడ్డి
చీఫ్ ఇంజనీర్, (సివిల్)

అనంతపురం రాయలసీమ వైశ్యకాలేజి విద్యార్థుల శివ వార్షికోత్సవ క్రీడాపోటీలలో చాంపియన్‌షిప్ సాధించిన శ్రీ ఫణీంద్రనాథ్‌కు శ్రీకృష్ణదేవరాయ యూనివర్శిటీ వి. సి. డాక్టరు ఎం. అబెల్ షీల్డు బహూకరిస్తున్న దృశ్యం. ఇందులో శ్రీయుతులు మధుసూధన, ఖలీల్, రుక్మాంగదలు ఉన్నారు.

రాయలసీమ వైశ్య హాస్టల్ వార్షికోత్సవం

అనంతపురం, మార్చి 19 : రాయలసీమ వైశ్య హాస్టల్ 35వ వార్షికోత్సవం కొత్తగా నిర్మించిన హాస్టల్ భవనంలో ఇటీవల జరిగింది. హాస్టల్ అధ్యక్షుడు శ్రీ కె. రాధాకృష్ణయ్య సభకు అధ్యక్షత వహించారు. శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ ఎం. ఎబెల్ సమాజ్ఞలతిగా వచ్చారు. ప్రొఫెసర్ సీతారామస్వామి హాస్టల్ వలన విద్యార్థులకు కలిగే లాభాలను గురించి మాట్లాడారు. కార్యదర్శి శ్రీ కట్టా సాగరమాణం శ్రీమతి మాట్లాడుతూ ఈ హాస్టల్‌లో చదువుకున్న వారు పెద్ద ఉద్యోగాలలో వున్నారని, ఈ తరికి వచ్చినప్పుడు హాస్టల్‌కు తరిక సహాయం అందజేస్తున్నారన్నారు. ఈ హాస్టల్‌లో దాదాపు 150 మంది విద్యార్థులకు ఉచిత భోజన వసతి సౌకర్యాలు కల్పించబడినాయన్నారు. వార్డెన్ శ్రీ ఇ. లక్ష్మీనారాయణస్వామి హాస్టల్ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారన్నారు.

తొలుత శ్రీ ఎన్. మనోహర్ స్వాగతం చెప్పారు. శ్రీ ఈశ్వరయ్యసెట్టి పరిచయ వాక్యాలు పలికారు. శ్రీ డి. రామలింగయ్య వార్షిక నివేదిక చదివారు. ప్రిన్సిపల్ కవుచీలరీ శ్రీ ఎస్. రామారావు కూడా మాట్లాడారు.

ప్రొఫెసర్ ఎబెల్ బహుమతి ప్రదానం చేశారు. హాస్టల్ కార్యదర్శి శ్రీ ఎస్. బాలాజీరమేశ్ వందన సమర్పణ చేశారు. సర్వశ్రీ ఆదినారాయణ, సి. అనంతయ్య, కె. ఎస్. లక్ష్మీరంగయ్య, విద్యార్థులకు ఉచితంగా బట్టలు అందజేశారు.

అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. (కం)

జిల్లా స్థాయి ఫుట్‌బాల్ పోటీలు

అనంతపురం, మార్చి 19: ఈనెల 14, 18, 19 తేదీలలో ఇక్కడి సంజీవరెడ్డి స్టేడియంలో జిల్లా స్థాయి ఫుట్‌బాల్ పోటీలు నిర్వహించబడ్డాయి. అనంతపురం, గుత్తి, గుంతకల్, రాయదుర్గం, హిందూపురంనుండి జట్లు ఈ పోటీలలో పాల్గొన్నాయని విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలలో పాల్గొనే రాష్ట్ర జట్టును ఈ పోటీలలో ఎంపికచేస్తారని జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ పి. శేషాంజనేయులు తెలిపారు. (కం)

కళ్యాణదుర్గం ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవం

కళ్యాణదుర్గం, మార్చి 19: అనంతపురం జిల్లా కళ్యాణదుర్గంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవం ఇటీవల వైభవోపేతంగా జరిగింది.

దేవాదాయ ధర్మదాయ శాఖామంత్రి శ్రీ పి. వి. వాజిరి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ కళ్యాణదుర్గం కళాశాల కమిటి వారు ప్రజల సహకారంతో అతిత్వరగా నిధులు సేకరించి డిపాజిటు చేసినట్లయితే 1982—83 సం.లోనే కళ్యాణదుర్గం జూనియర్ కళాశాల డిగ్రీ కళాశాలగా మార్చేందుకు అవకాశం కలదన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభకు డి. ఇ. వో. శ్రీ ఎం. వెంకటసుబ్బయ్య అధ్యక్షత వహించారు ప్రిన్సిపాల్ శ్రీ బి. నారాయణస్వామి అతిథులకు స్వాగతం పలికారు.

సమితి అధ్యక్షుడు శ్రీ కె. వెంకటరమణప్ప పోటీలలో గెలుపొందిన బాలబాలికలకు బహుమతులు పంచిపెట్టారు.

అనంతరం కళాశాల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

కళ్యాణదుర్గం సమితి మాజీ అధ్యక్షుడు శ్రీ రామేశ్వరరెడ్డి (కంబదూరు సమితి మాజీ అధ్యక్షుడు) శ్రీ పుల్లన్నగారు ధర్మపురంలోను, చెన్నే కొత్తపల్లి పంచాయితీ సమితికి చెందిన రైతులకుసేరారు గ్రామంలో వ్యవసాయ విషయాలపై శిక్షణా శిబిరాలు ఇటీవల నిర్వహించబడినాయి. వ్యవసాయశాఖ ఉప సంచాలకులు, బి.డి.ఓ. శ్రీమతి జాన్‌కీదేవి, శ్రీ బి. సి. సుబ్రహ్మణ్యం, పి. హెచ్. అబ్దుల్ గఫూర్ ఈ శిక్షణా తరగతులు నిర్వహించారు. చిన్న, సన్నకారు రైతులకు అధిక దిగుబడి రకాలను గురించి, పెరటి తోటలను గురించి, మట్టి, నీటి పరీక్షను గురించి, నాణ్యమైన విత్తనాలు గురించి, భూసారక్షణ, ఎరువుల నిల్వలను గురించి ఇంకా పలు శిక్షణలు నిచ్చారు. (కం)

పోతనపంచశతిజయంతి

అనంతపురం, మార్చి 19: ప్రభుత్వ కళాశాల ఆంధ్ర సారస్వత సంఘం ఆధ్వర్యాన పోతన పంచశతిజయంతి జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ పి. ఎస్. రామచంద్రరావు సభకు అధ్యక్షత వహించారు. సారస్వత సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ టి. భాస్కరరెడ్డి అతిథులకు స్వాగతం చెప్పారు. కార్యదర్శి శ్రీ జి. చంద్రశేఖర గౌడ్ అతిథులను సభికులకు పరిచయం చేశారు.

శ్రీ కృష్ణదేవరాయ విశ్వ విద్యాలయ రీడరు డా. ఎస్. రఘునాథ శర్మ పోతన భాగవతం ప్రాశస్త్యాన్ని గురించి ప్రసంగించారు. శ్రీ శర్మకు శాలువ కప్పి సత్కరించారు, సంయుక్త కార్యదర్శి శ్రీ ఎం. రంగన్న వందన సమర్పణ చేశారు.

తోలు బొమ్మలాటలతో ప్రభుత్వ కార్యక్రమాల ప్రచారం

ప్రభుత్వ కార్యక్రమాల ప్రచారంలో భాగంగా అనంతపురం జిల్లా సమాచార, పౌర సంబంధశాఖ విభాగంవారు ఉరవకొండ తాలూకాలోని ఉరవకొండ, చిన్న హుమ్మనూరు గ్రామాలలో ఇటీవల తోలు బొమ్మలాట ప్రదర్శనలు ఏర్పాటు చేశారు.

సాంస్కృతిక ప్రదర్శనలు, వలన చిత్ర ప్రదర్శనలవంటి ప్రచార సాధనాల ద్వారా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు, పథకాలు మారుమూల గ్రామాల ప్రజలకు కూడా తెలియజేయడానికి వీలుపడుతుందని ప్రభుత్వాధికారులు, ప్రజలలో సమన్వయ సమాచారమందించడం ప్రభుత్వం చేపడుతున్న పథకాలు దోహదపడుతాయని, డి.పి.ఆర్.వో. శ్రీ పి. ఎస్. ఎస్. మూర్తి, టి. పి. ఆర్. వో. శ్రీ జే.ఎస్.గోపాలకృష్ణ అన్నారు. చిన్న హుమ్మనూరు గ్రామసర్పంచ్ శ్రీ ఎం. రామన్న ఈ కార్యక్రమం ఏర్పాటుకు సహకరించారు. ఈ సందర్భంగా పొట్టు ఉద్యమం మొదలగు వాటిపై తలపటి ప్రదర్శనలు ఏర్పాటుచేశారు. (కం.)

ప్రభుత్వానికి హిందీ ప్రచారక మండలి విజ్ఞప్తి

అనంతపురం, మార్చి 19: ప్రస్తుతం రాష్ట్ర విద్యా ప్రమాణికలలో అనులలకి పుస్తకాలు తక్కువగా కనుక సిఫారసులు హిందీ భాషాబోధనకు ప్రచారానికి గొడ్డలిపెట్టుగా వున్నాయని, దీనిని సవరించేందుకు ఈ విధానాన్ని ఉపసంహరించాలని, అంతకు పూర్వం వున్న విధానాన్ని అమలు పరచాలని రాష్ట్ర ప్రభుత్వాన్నికోరుతూ జిల్లా హిందీ ప్రచార మండలి కార్యవర్గం ఒక తీర్మానంచేసింది. ఈ సమావేశానికి శ్రీ పి. వోబయ్య అధ్యక్షత వహించారు. కార్యదర్శి శ్రీ ఎ. బి. ఉమాశంకర్ హిందీ ప్రచారక మండలి రాష్ట్రస్థాయి సమావేశంలో జరిగిన చర్చలను వివరించారు. శ్రీయుతులు వాసుదేవమూర్తి, జి. బాల పుల్లయ్య, కె. నారాయణ రెడ్డి, బాజాఖాన్, సూర్యనారాయణ రెడ్డి తదితరులు ప్రసంగించారు.

శాంతినికేతన్ స్కూలు వార్షికోత్సవం

అనంతపురం, మార్చి 19: పట్టణంలోని శాంతినికేతన్ ఆర్టరీ స్కూలు వార్షికోత్సవం కరస్పాండెంట్ భార్య శ్రీమతి పి. పి. బయిరెడ్డి అధ్యక్షతన ఇటీవల జరిగింది. తల్లి దండ్రుల తరపున కుమారి డి. భారతి దేవి మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఇందిరాగాంధి తమ అధికారం నిలబెట్టుకోవడానికి చేసిన ముఖ్యమైన మార్పులు వాగ్దానాల నెరవేర్చలేదని విమర్శించారు. భారతదేశంలో అవినీతి పెరుగుతోందని, పేదరికంపోగొడతానని, నిరుద్యోగం నిర్మూలిస్తానని శ్రీమతి గాంధి వాగ్దానం చేశారు. ఏ మేరకు చేశారని ఆమె ప్రశ్నించారు. దేశంలో మైనారిటీలపై అత్యాచారాలు పెరిగిపోతున్నాయని, దోపిడీలు, బంకులూటీలు పెచ్చుపెరిగి పోతున్నాయని, శాంతిభద్రతల పరిస్థితి రోజురోజుకు దిగజారిపోతున్నదని అదే విమర్శించారు. శిక్షకోటి కష్టంకంటే అరెస్టోటి ఉపాయాలన్నట్లు పెరుగుతున్నాయని, ప్రజలు జీవనోపాధి కోల్పోతున్నారన్నారు. శ్రీ ఐ. సదాశివన్ ప్రసంగిస్తూ ధరలు తగ్గాలంటే టోకు వ్యాపారస్థులకు బదులుగా ప్రభుత్వమే సరుకులు సేకరించి చేయాలని కోరారు. అన్ని పరీక్షలను ప్రభుత్వ పరం చేసుకోవాలని విజ్ఞప్తిచేశారు. (కం)

అనంతపురంజిల్లా

వాక్యాలు పలికారు. శ్రీ డి. రామలింగయ్య వార్షిక నివేదిక చదివారు. ప్రిన్సిపల్ కవుచీలరీ శ్రీ ఎస్. రామారావు కూడా మాట్లాడారు.

ప్రొఫెసర్ ఎబెల్ బహుమతి ప్రదానం చేశారు. హాస్టల్ కార్యదర్శి శ్రీ ఎస్. బాలాజీరమేశ్ వందన సమర్పణ చేశారు, సర్వశ్రీ ఆదినారాయణ, సి. అనంతయ్య, కె. ఎస్. లక్ష్మీరంగయ్య, విద్యార్థులకు ఉచితంగా బట్టలు అందజేశారు.

అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. (కం)

జిల్లా స్థాయి ఫుట్‌బాల్ పోటీలు

అనంతపురం, మార్చి 19: ఈనెల 14, 18, 19 తేదీలలో ఇక్కడి సంజీవరెడ్డి స్టేడియంలో జిల్లా స్థాయి ఫుట్‌బాల్ పోటీలు నిర్వహించబడ్డాయి. అనంతపురం, గుత్తి, గుంతకల్, రాయదుర్గం, హిందూపురంనుండి జట్లు ఈ పోటీలలో పాల్గొన్నాయని విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలలో పాల్గొనే రాష్ట్ర జట్టును ఈ పోటీలలో ఎంపికచేస్తారని జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ పి. శేషాంజనేయులు తెలిపారు. (కం)

కళ్యాణదుర్గం ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవం

కళ్యాణదుర్గం, మార్చి 19: అనంతపురం జిల్లా కళ్యాణదుర్గంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవం ఇటీవల వైభవోపేతంగా జరిగింది.

దేవాదాయ ధర్మదాయ శాఖామంత్రి శ్రీ పి. వి. వాజిరి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ కళ్యాణదుర్గం కళాశాల కమిటి వారు ప్రజల సహకారంతో అతిత్వరగా నిధులు సేకరించి డిపాజిటు చేసినట్లయితే 1982—83 సం.లోనే కళ్యాణదుర్గం జూనియర్ కళాశాల డిగ్రీ కళాశాలగా మార్చేందుకు అవకాశం కలదన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభకు డి. ఇ. వో. శ్రీ ఎం. వెంకటసుబ్బయ్య అధ్యక్షత వహించారు ప్రిన్సిపాల్ శ్రీ బి. నారాయణస్వామి అతిథులకు స్వాగతం పలికారు.

సమితి అధ్యక్షుడు శ్రీ కె. వెంకటరమణప్ప పోటీలలో గెలుపొందిన బాలబాలికలకు బహుమతులు పంచిపెట్టారు.

అనంతరం కళాశాల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహించారు.

కళ్యాణదుర్గం సమితి మాజీ అధ్యక్షుడు శ్రీ రామేశ్వరరెడ్డి (కంబదూరు సమితి మాజీ అధ్యక్షుడు) శ్రీ పుల్లన్నగారు ధర్మపురంలోను, చెన్నే కొత్తపల్లి పంచాయితీ సమితికి చెందిన 30 మంది రైతులకు

విద్యారణ్య ఓరియంటల్ హైస్కూల్ వార్షికోత్సవం

అనంతపురం, మార్చి 19: పట్టణంలోని శ్రీ విద్యారణ్య ఓరియంటల్ హైస్కూలు, కిండ్లను మీడియం స్కూలు వార్షికోత్సవం, సాంఘిక దినోత్సవం ఇటీవల జరిగింది. శ్రీ టి. వి. శంకర నారాయణ అధ్యక్షతలో క్రీడోత్సవాలు జరిగాయి.

వార్షికోత్సవ సభకు శ్రీ డి. సూర్యప్రకాశరెడ్డి (ఎం. ఎల్. సి.) ముఖ్య అతిథిగా వచ్చారు. శ్రీ మార్కండేయశాస్త్రి అధ్యక్షత వహించారు. తొలుత కరస్పాండెంట్ శ్రీ శివరాం రావుపంతులు స్వాగతం పలికారు.

సమితి అధ్యక్షుడు శ్రీ కె. వెంకటరమణప్ప పోటీలలో గెలుపొందిన బాలబాలికలకు బహుమతులు పంచిపెట్టారు.

అనంతరం కళాశాల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

కళ్యాణదుర్గం సమితి మాజీ అధ్యక్షుడు శ్రీ రామేశ్వరరెడ్డి (కంబదూరు సమితి మాజీ అధ్యక్షుడు) శ్రీ పుల్లన్నగారు ధర్మపురంలోను, చెన్నే కొత్తపల్లి పంచాయితీ సమితికి చెందిన రైతులకుసేరారు గ్రామంలో వ్యవసాయ విషయాలపై శిక్షణా శిబిరాలు ఇటీవల నిర్వహించబడినాయి. వ్యవసాయశాఖ ఉప సంచాలకులు, బి.డి.ఓ. శ్రీమతి జాన్‌కీదేవి, శ్రీ బి. సి. సుబ్రహ్మణ్యం, పి. హెచ్. అబ్దుల్ గఫూర్ ఈ శిక్షణా తరగతులు నిర్వహించారు. చిన్న, సన్నకారు రైతులకు అధిక దిగుబడి రకాలను గురించి, పెరటి తోటలను గురించి, మట్టి, నీటి పరీక్షను గురించి, నాణ్యమైన విత్తనాలు గురించి, భూసారక్షణ, ఎరువుల నిల్వలను గురించి ఇంకా పలు శిక్షణలు నిచ్చారు. (కం)

రైతు శిక్షణా శిబిరాలు

అనంతపురం, మార్చి 19: అనంతపురం రైతు శిక్షణ కేంద్రం ఆధ్వర్యాన సమీప గ్రామీణాభివృద్ధి ప్రాజెక్టు వారి సహకారంతో ధర్మవరం పంచాయితీ సమితికి చెందిన 30 మంది రైతులకు కృషిలో ఈ పాటశాల ఉన్నతి పాటశాలగా ఏర్పాటు చేయబడగలదన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. తొలుత పాటశాల కరస్పాండెంట్ శ్రీమతి విమల కృష్ణమూర్తి అతిథులకు స్వాగతం చెప్పారు. సభాదారుడు శ్రీ యు. కృష్ణమూర్తి సరి ఎదు వాక్యాలు పలికారు. శ్రీమతి విమలాదేవి శ్రీమతి పి. విజయలక్ష్మి పుస్తకాలువలో సత్కరించారు. వాణిజ్య పన్నుల అధికారి శ్రీ ఎం. ప్రభాకరరావు కంబైన్డ్ ఆటో సర్వీసు యజమాని శ్రీ టి. సుబ్బారావులను సన్మానించారు. అందరు జరిగిన సన్మానాలకు శ్రీ సుబ్బారావు కృతజ్ఞతలు తెలుపుతూ ఈ పాటశాలకు రు. 216 విరాళమిచ్చారు.

పెద్ద షోలో విజేతలకు, పాటశాల క్రీడోత్సవాలలో గెలుపొందిన వారికి శ్రీమతి కె. కళావతి బహుమతి ప్రదానం చేశారు. అనూరాధ వందన సమర్పణ చేశారు.

అనంతపురం బాలబాలికలచే సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి.

పండకశిర తాలూకా ఎన్. టి. ఆర్. అభిమాన సంఘం

అనంతపురం, మార్చి 19: అనంతపురం జిల్లా పండకశిర తాలూకా ఎన్. టి. ఆర్. అభిమాన సంఘం సమావేశం ఇటీవల జరిగింది. శ్రీ దేవసారి ఈ సమావేశాన్ని ప్రారంభించారు. ఈ సమావేశానికిముఖ్యఅతిథిగా రాదాదాసు చౌదరి వచ్చారు.

ఈ క్రిందివారు కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

అధ్యక్షుడు శ్రీ ఎస్. అశోక్‌కుమార్, ఉపాధ్యక్షుడు శ్రీ ఎం. హనుమంతు, కార్యదర్శి శ్రీ కె. వెంకటాచలపతి, సహాయ కార్యదర్శి శ్రీ కె. నంజాండప్ప, కోశాధికారి శ్రీ ఎ. గుండురావు, సభ్యులు శ్రీయుతులు శివకుమార్, ఎన్. కె. మూర్తి, ఎం. బాసి సాబ్, సి. ఎ. ఆదినారాయణ, ఎస్. సత్యనారాయణ, బి. రాజేంద్రప్రసాద్, ఎం. వీరాంజనేయులు, కె. హనుమంతరాయుడు, ఎం. సత్యనారాయణరెడ్డి, పి. కుళాయప్ప, బి. వి. సుదర్శనం.

ఐ. టి. ఐ. విద్యార్థుల సమ్మె

అనంతపురం, మార్చి 19 రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఐ. టి. ఐ. విద్యార్థుల నిరవధిక సమ్మెలో భాగంగా అనంతపురంలోని ఐ. టి. ఐ. విద్యార్థులు ఆందోళనలు బహిష్కరించారు. దాదాపు 400 మంది విద్యార్థులు పూర్తిగింపుగా వెళ్ళి కలెక్టరుకు ఒక వినతి పత్రం సమర్పించారు.

ప్రస్తుతం ఇస్తున్న నెలసరి భృతిని రు. 45 నుండి రు. 120 కి పెంచాలని, స్టైపెండ్ వాల్యుయేషన్ రద్దుచేయాలని, శిక్షణ పూర్తి చేసిన వెంటనేఉద్యోగం తీసుకోవాలని, రాయలసీమలో భారీ పరిశ్రమలను నెలకొల్పాలని ప్రభుత్వం ఐ. టి. ఐ. సంస్థలను ప్రభుత్వం చేపట్టాలనేవి వారి కోర్కెలు.

అనంతపురం జిల్లా సహకార బాంకు ఎన్నికలు

అనంతపురం, మార్చి 19: అనంతపురం జిల్లా కేంద్ర సహకార బాంకుకు అధ్యక్షుడుగా శ్రీ ఐ. నరసింహారెడ్డి, ఉపాధ్యక్షుడుగా శ్రీ పి. వి. రావు నాయుడు చౌదరి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

అంతకుముందు డైరక్టర్ల స్థానాలకు జరిగిన ఎన్నికలలో శ్రీయుతులు పెద్దకుళాయప్ప, బి. హనుమప్ప, నవాబప్ప, మేగ్యా నాయక్ (నిడానూలు), కె. సుబ్బరాయుడు, కప్పలరెడ్డి, డి. వి. గోపాలకృష్ణారెడ్డి, ఐ. నరసింహారెడ్డి, ఎస్. నంద పరెడ్డి, జి. నారాయణ రెడ్డి, పి. వి. రామనాయుడు చౌదరి, ఆర్. వి. సాయిప్రసాద్, జి. శేషిరెడ్డి, ఎం. శేషిచలపతి, టి. సోలపయ్య, వాలే నాయక్, జి. కిట్టప్ప, పి. గోవిందు., డి. అక్కిప్పా, కె. ఆస్టిన్ సభ్యులుగా శ్రీ వి. పి. వోలిరెడ్డి ఎన్నికయ్యారు.

మొబైల్ కార్డియాక్ యూనిట్: విరాళాల సేకరణకు సంఘం

కడప, మార్చి 19 అత్యవసరమైనప్పుడు ఇంటి వద్దనే హృద్రోగులకు చికిత్స చేసేందుకుగాను మొబైల్ కార్డియాక్ యూనిట్ కనుగొలుకై రు. 1.20 లక్షలు సేకరించేందుకు వివిధ రాజకీయ పక్షాల నాయకులు, సంఘ సేవా కార్యకర్తలతో ఒక పౌర సంఘం త్వరలోనే ఏర్పాటు చేయాలని కడప జిల్లా బారతీయ యువజన సమితి మోర్చా నిర్ణయించింది. ఈ విషయాన్ని యువజన సమితి అధ్యక్షులు శ్రీ వి. వెంకటేశ్వరరావులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ యూనిట్టును కరికరులకు అందజేస్తామని, దానిని ఆయన ప్రభుత్వ ప్రధాన కేంద్రం ఆస్పత్రి అధికారులకు అప్పగిస్తారన్నారు.

కడప జిల్లాలో హృద్రోగ కేసులు పెరిగిపోయాయని, ఇందుకుగా ఒకమొబైల్ కార్డియాక్ యూనిట్ వాహనం కావాల్సిన అవసరం ఎంతైనా వున్నదన్నారు.

ప్రభుత్వ ప్రధాన కేంద్రం ఆస్పత్రిని మెరుగు పరచేందుకు సహకరించి తీరవలసిన రాష్ట్ర ప్రభుత్వానికి, వాణిజ్యమంత్రి శ్రీ భవనం వెంకట్రామ్‌కు ఆయనవిజ్ఞప్తి చేశారు.

ఏజంట్లు కావలెను

ఈ క్రింది ఊళ్ళలో ఆంధ్రపత్రిక, ఆంధ్ర సచిత్ర వారపత్రిక, భారతులను వారి స్వంత బాధ్యతపై విక్రయించుకొనుటకు న్యూస్ వెండర్లు కావలెను.

ఊరు	జిల్లా
కడప	కడప

బిజినెస్ మేనేజరు.
ఆంధ్రపత్రిక

నోటీసు

నాళ్ళయింటు వెంగ రమేష్ చౌదరి సంజాయిషీపొంది దీనికి సంబంధించిన యావన్మందికి తెలియ చేయునది ఏమనగా నా క్లయింటు విజయవాడ, గాంధినగర్‌లోగల "శ్రీనివాసచిత్ర" డిస్ట్రిబ్యూషన్‌లో పార్టనరు అయుఉన్నాడనియు, నాళ్ళయింటు పార్టనరుగా రద్దుఅయి విడిపోయిన సందర్భముగా కుదిరిన ఎగ్రిమెంటు ప్రకారం నాక్లయింటుకు శ్రీనివాసచిత్రడిస్ట్రిబ్యూషన్‌నుండి రావలసినడబ్బును, 'కాలియా' అమితాబ్‌బచ్చన్, పర్వీన్‌బాబి, ప్రాన్ మొదలగువారు నటించిన హిందీచిత్రమును సీడెడ్ అనగా కడప, కర్నూలు, అనంతపురం, చిత్తూరుజిల్లాలలో రిలీజుచేయకముందే అమ్మి ఏర్పాటుచేసుకోటమయినది. తేనియెడల 'కాలియా' సీడెడ్‌లో రిలీజు నిలుపుదలచేయులాగున ఎగ్రిమెంటులయి ఉన్నది. కావున నాళ్ళయింటు అనుమతిలేకుండా కాలియా హిందీచిత్రమును పై జిల్లాలలో

అరెస్టు చేసిన డి.ఎస్.వో విద్యార్థులను కోర్టులో హాజరుపరచాలని వినతి

హైదరాబాద్, మార్చి 19:

పట్టణంలో ఇటీవల పోలీసులు అంటే నక్సలైట్ (ప్రజాస్వామ్య విద్యార్థి యువజన లీగ్ (డి.ఎస్.వో.) కు చెందిన ఇద్దరు విద్యార్థులను పోలీసులు అరెస్టు చేశారు. వారిని పోలీసుస్టేషన్‌కు తరలించారు.

వారిద్దరిని పోలీసులు కొట్టారని, వారు ఉండే గది చూడకుండా బలవంతం చేశారని తెలిసింది.

మీ.ఐ. (డ్రైవర్ జ్యూరీ) లోని పెద్ద సంఖ్యలో పోలీసులు బలవంతంలోని వారు స్థంభాన్ని గుద్దారు. దాని చేశారు. గదిలో విద్యార్థులు వారి మిత్రులని. కూడా పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టుచేసినవారిలో ప్రజాస్వామ్య యువజన పరిరక్షణ సమితి (ఎ.పి.డి.ఎస్.) రాష్ట్ర శాఖ కార్యదర్శి సభ్యులు కూడా ఉన్నారు.

అరెస్టు చేసిన వారిని ఇబ్బందులకు కోర్టులో హాజరుపరచమని, వారిని పోలీసులు ఇంకా పిలిచినట్లు డి.ఎస్.వో. పరిరక్షణ శాఖ కన్వీనర్ శ్రీ ఎం. తుగ్గ జనిమియా తెలిపారు. ఒక ప్రత్యేక ప్రకటనలో తెలిపారు. వారిని వెంటనే కోర్టులో హాజరు పరచాలని అయన ప్రభుత్వాన్ని కోరారు.

ప్రభుత్వ లాంటివే విద్యార్థి ప్రజలు ఖండించాలని అయన విజ్ఞప్తి చేశారు. క(ం)

అశోక్‌నగర్‌లో రామలింగ సేవాసమితి సంస్థానదన్‌కు ప్రధాన న్యాయమూర్తి శ్రీ అల్లాడి కుప్పుస్వామి ప్రారంభోత్సవం చేసిన దృశ్యంలో వారి ఎడమప్రక్క గురుజీ రామలింగ సిద్ధాంతి, కుడి ప్రక్క అఖిల భారత స్టేట్ బాంకు ఆఫీసర్ల సంఘాల అధ్యక్షులు శ్రీ పి. కోటయ్య ఉన్నారు.

జంట నగరాలలో సినిమాలు

తెలుగు:

ధర్మవర్తి — సుదర్శన్ 35.
ప్రేమాభిషేకం — శ్రీకృష్ణ,శ్రీదేవి.
నాయుడుబావమ్మలు — సాగర్.
రజనీకాంత్ — బాలాజీ, చిత్రాలయ.
అనురాగ దేవత — సప్తగిరి.
నీలమాలక్ష్మి — చిత్రాలయ.
రాగదీపం — అమర్‌టాకీస్.
ఆకలిగల — పారడైజ్.
చట్టానికి కళ్లులేవు — రీగల్.
బెబ్బులి — అలంకార్
కొండవీటి సింహం — విజయ్.
కిరాయి రౌడీలు — నటరాజ్.
మాయమాలక్ష్మి, సర్ — విజయలక్ష్మి.
దాదాపీరభారకర్ణ — తారకరామా
చిలిపికృష్ణుడు — శ్రీరమణ 70
చిలిపికృష్ణుడు — శారద
కుమారరాజా — సంగం, మారా.
బలభారతము — సుదర్శన్ 70
కక — శ్రీలక్ష్మి టాకీస్
పీతాంకపలక — కోనార్క్ 70
సత్యం 70.
డాక్టర్ మాలతి — శేషమహల్.
మంగళ మలుపు — సంధ్య 35
కలియుగరాముడు — సుభాష్, రాజేశ్వర్,
ఇద్దరుకొడుకులు — సంధ్య 70, అజంతా
గృహప్రవేశం — దేవి 70, అంజలి,
వంశగౌరవం — వెంకటేశ 70,
బంగారు భూమి — బసంత్

హిందీ:

గోపీచంద్ జాసూసీ — సుజ 35, ప్రభాత్ 35,ఆశా, గోకుల్, ప్రశాంత్.
చర్మ్ కనామ్ బిందాస్ — వెంకటరమణ70 సుధా, లీలక్ష్మి, శోభన.
అప్నాబనాలో — రామకృష్ణ 70,శామ్, సుధ 35, నటరాజ.
బాదిదాస్ — అశోక
దస్తాన — ప్రభాత్70,అంబ70.
ఖాన్‌ప్రసీనా — అల్కా.
పత్తర్ కె సనమ్ — ప్రశాంతి
సుహాగ్ — దిల్‌షాది
పత్తర్ అపుర్ పాయర్ — స్కైలైట్
యారానా — వినోదాలక్ష్మి
జంజీర్ — మనోహర్
దాదాబ్ టిజా — కల్పన
షాన్ — జగత్
ఎండ్‌వా అంగన్ — లైట్ హౌస్.
మెరా-అపుర్ మెరా హోరీ— ప్రకాష్, కమల్.
అంధా విలన్ కేబిలా— జియా
అమర్ అక్బర్ అంతోనీ — శామ్ 70
జెనిసిల్ —మహేశ్వరి 70, హరిజ మూరజ
కర్మపి రా — సన్‌రంగ్, ధ్యానతి
రాస్తేప్యార్‌కి — రాయల్,
జమానేకో దిఖానాహై— వర్‌హిన్ 70.
శ్రద్ధాంజలి — లక్ష్మీకృష్ణ35
సత్యమేవ జయతే — జవ్రబుల్
దోస్తీ — క్రిందాండ్
జీనేకే తరూజ — సత్య
నసీబ్ — రాజా డీలక్స్,
ఏక్‌దుజేకేలియా — శ్రీదేవి.

ఇంగ్లీషు:

ఎర్రకోట — అమరావతి 70
దిడిప్ — ఆనంది
ది లెజెండ్ ఆఫ్ విగ్గర్ జాక్సన్— ఎపిస్
ది టోవరింగ్ ఇన్ హెవ్వే — రామకృష్ణ 70
టార్జాన్ ది ఎడ్‌వర్డ్— కోహిర్
ది 36త్ చాంబర్ ఆఫ్ షావోలిన్ — సంతోష్ 70
ది బ్యాలాగూన్ — వరమేశ్వరి
'10' — టివోలి
హెర్క్యులస్ అగ్‌చేంజ్ — లిబర్టీ
ఫస్ట్ అప్ వూరి — సంగీత్ 70
డర్టీ ట్రిక్స్ — శ్రీనివాస 35
పస్కెస్ ఫ్రేమ్ జిహెయిన్ — ప్లాజా
ది బెట్సీ — వైట్‌లింగ్

ఉదయం సినిమాలు

తెలుగు

చిలిపి వయసు— శ్రీనివాస35,మనోహర్, అంబ 70.
పొట్టేలుపున్నమ్మ — అం.
మంచుపువ్వుల కంగం — సప్తగిరి70
అనార్కలి — చిత్రాలయ.
అవా దిదారి — బాలాజీ.
చెప్పండిచేస్తా — అలంకార్
తహసిల్దారుగారి అమ్మాయి — టివోలి
గాజుల కిష్టయ్య — శాంతి.
చిల్లరకొట్టు చిట్టెమ్మ — శ్రీదేవి
సి.బి.ఐ. రాజ — శారద
సింహస్వప్నం — సాగర్.
పిలుంటాయ్ శ్రీమతిగారు—కోనార్క్70
మాంగల్యపీఠం — సంగం
ఏకాంతపు నది — చిత్రాలయ
బంగ్రాలు బార్య — శ్రీలక్ష్మి టాకీస్
నవ్వుపరి — పద్మావతి
ఊరంగ మనిషి — మారా
డాక్టర్ మాలతి — అంజలి
సర్వస్వాలు — వెంకటేశ 70
ఏది ధర్మం ఏది న్యాయం— పారడైజ్
పిచ్చిపంతులు — దేవి70
గృహప్రవేశం — అమరావతి70
పాటగాడు — సుజాత్ 70
నలుగురు దొంగ — అసంత.
స్వర్గసీమ — సంధ్య70
చలంతో చెలగాటం — సంధ్య 35
చిలిపివయసు కళ్లులేవు — సుధా లీలక్ష్మి
అప్పుచేసి పప్పుకూడు — సుజాత్
ఆకాశవీధి చంద్రుడు — రాజా డీలక్స్
పత్రరాజాలు — రాజేశ్వర్

హిందీ.

తుమ్ కాపాస్ హోతే — మంగ
కర్మ — మనోహర్
ఆరోజ 40 లోర్ — అనంత్
పిజాకి కియా — పరమేశ్వరి
బిచ్ తో ఐసా జియా— రాయల్
పాయల్ కి జంజార్ — దిల్‌షాద్
గిబ్బింగ్ బ్రుయిస్ —సంతోష్ 70
కాష్ — సన్‌రంగ్
ప్రేమగీత్ —మహేశ్వరి 70
శంకర్ శంభు — అశోక్
కాలాపత్థర్ — లిబర్టీ
మాన్ పసంద్ — వర్‌హిన్ 70
పడోస్ — సంగీత 70
జవాబ — జవ్వాది.
కోయిదేకి — ప్రభాత్.

ఇంగ్లీషు:

ది రోస్ మేకర్ — సంగీత్ (1—45)

తమిళం:

వ్యాపారి — టివోలి
అంగమాన్ కనవి— స్కైలైట్,మారా.
విశ్వరూపం కోటి — శ్రీదేవి.

సవిత ఇందిరను కలుసుకోలేదు : డా॥ సుబ్రమణ్యస్వామి

న్యూఢిల్లీ, మార్చి 19:

మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బాబా సాహెబ్ భోన్సే కోడలు శ్రీమతి సవితా భోన్సే ఇటీవల ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీని కలుసుకోనేలేదని జనతాపార్టీ నాయకుడు డా॥ సుబ్రమణ్యస్వామి అన్నాడు.

శ్రీమతి గాంధీని అయన సోమవారం నాడు కలుసుకున్నారు. ఆ తరువాతే అయన ఈ మాట అన్నాడు. శ్రీమతి సవితా భోన్సే ప్రధానిని నూరు రెండు సంవత్సరాల క్రితం కలుసుకున్నారని అయన చెప్పాడు. సోమవారం నాడు అహమ్మద్‌నగర్ వెళ్ళి శ్రీమతి సవితను కలుసుకోవాలనుకుంటున్నా మన్నారు.

లండన్‌కు ఎం.ఎస్. ప్రయాణం

న్యూఢిల్లీ, మార్చి 19:

లండన్‌లో జరిగే భారత ఉత్సవాలలో పాల్గొనడానికి శ్రీమతి ఎం.ఎస్. సుబ్బులక్ష్మి 20 వ తేదీన బొంబాయి నుండి లండన్ వెళ్తారు.

మార్చి 22 న ఆమె రాయల్ ఫెస్టివల్ హాల్లో ప్రారంభ కచ్చేరి జరుపుతారు. భారత ప్రధాని శ్రీమతి గాంధీ, బ్రిటన్ ప్రధాని శ్రీమతి మార్గరెట్ థాచర్, పేర్స్ రాకుమారుడు ఈ కచ్చేరికి హాజరౌతారు.

శ్రీమతి సుబ్బులక్ష్మి వెంట ఆమె భర్త శ్రీ టి. సదాశివం, కుమార్తె శ్రీమతి రాధా విశ్వనాథన్ వెళ్తున్నారు. శ్రీమతి రాధ శ్రీమతి సుబ్బులక్ష్మితో కలిసి పాడతారు. వక్కవాద్యాలను శ్రీ కె.ఎస్, అళగిరిస్వామి (వైలిన్) శ్రీ గురువాయూర్ దొరై (మృదంగం), శ్రీ టి. హెచ్. వినాయకరాం (ఘటం) శ్రీ హరిశంకర్ (కంజీరా) వాయిస్తారు.

కామారెడ్డిలో నేత్రచికిత్సాశిబిరం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 19:

నరోజినీదేవి కంటి ఆసుపత్రిలోని సంచార కంటి వైద్య యూనిట్ డాక్టర్ పి శివారెడ్డి నాయకత్వంలో కామారెడ్డిలోని ప్రభుత్వ కళాశాల ప్రాంగణంలో కంటి చికిత్స శిబిరాన్ని నిర్వహిస్తుంది.

ఈ శిబిరంలో మార్చి 20 వ తేదీన రోగులకు చికిత్సచేసి పంపుతారు. 21 వ తేదీన కంటి శస్త్రచికిత్సలు నిర్వహిస్తారు. నిజామాబాదు, నిజామాబాదు జిల్లా ప్రజలే గాక ఆదిలాబాదు, కరీంనగర్, మెదక్ జిల్లాలలోని ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చు.

శస్త్ర చికిత్స పొందేవారికి కామారెడ్డిలోని ఉచిత నేత్ర శిబిర సంఘం ఉచితంగా భోజనం, వసతి, కళ్ళజోళ్ళు అందజేస్తారు.

విజయవంతమైన 8 వ సంయుక్త వారం

సుభాష్ — రాజేశ్వర్
ఏ/సి—హైదరాబాద్ — సికింద్రాబాద్
రోజు 3 ఆటలు — 2.30 6.00 9.00

సుందర్ — గిరిజ — నటరాజ్ — నటరాజ్ డీలక్స్
ఏ/సి—విజయం — ఏ/సి—వరంగల్ — నిజామాబాద్ — మిర్యాలగూడ

అడ్వాన్సు బుకింగ్: సుభాష్‌లో రోజూ ఉ. 11 నుండి 1 & సా. 4 నుండి 5 గంటల వరకు కలదు. నిలుగా థియేటర్లలో ప్రతిఆటకు 1 గంట ముందుగా అమ్మబడును. —శ్రీ సేవల్ ఆర్ట్ పిక్చర్స్ రిలీజ్



Printed and published for Nageswara Rao Estates Private Ltd. by S. Nageswara Rao at the Andhra Patrika Press Racheer Bagh, Hyderabad-29, Editor: S. Ra... Phones: 35[illegible], 35867.